RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

ఎడిటర్ : బూర్ల వెంకన్న  కరీంనగర్  సంపుటి :17  సంచిక :295  శుక్రవారం, ఫిబ్రవరి 20, 2026, పేజీలు -20  వెల :5/-

తెలంగాణలో మహిళలకు రూ.2,500, పెన్షన్లు 4 వేలు పెంపు

## ముహూర్తం ఫిక్స్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** సీఎం రేవంత్ మరో ఎన్నికల హామీ అమలు దిశగా కసరత్తు చేస్తున్నారు. కాంగ్రెస్ ఏర్పాటు అయిన తరువాత వరుసగా పథకాలను అందిస్తున్నారు. ఇప్పుడు, పెండింగ్‌లో ఉన్న రెండు పథకాలను అమలుకు సిద్దమవుతున్నారు. మహిళలకు రూ 2,500, పెన్షన్లు 4 వేలకు పెంపు పైన ప్రకటనకు తుది కసరత్తు చేస్తున్నారు.

## ప్రజల తెలంగాణ లక్ష్యాన్ని సాధించే
# దిశగా కార్యాచరణ

- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం పై సిఎం, మంత్రులకు అభినందన
- తెలంగాణ కాంగ్రెస్ నేతల సమావేశం పై ఎక్స్ వేదికగా ఖర్గే వెల్లడి
- కాంగ్రెస్ అగ్రనేతలతో రెండుగంటలపాటు సిఎం, మంత్రుల భేటీ
- మేడారం జాతర నిర్విఘ్నంచినందుకు మంత్రి సీతక్కకు ప్రత్యేక అభినందనలు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** సమానత్వంతో కూడిన తెలంగాణ నిర్మాణం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, 'ప్రజల తెలంగాణ' లక్ష్యాన్ని సాధించే దిశగా కార్యాచరణను రూపొందించినట్లు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, ప్రతి పౌరుడికి న్యాయం అందించడం తమ ప్రధాన సంకల్పమని ఆయన వెల్లడించారు. ఢిల్లీలోని మల్లికార్జున ఖర్గే నివాసంలో తెలంగాణ కాంగ్రెస్‌కు సంబంధించిన కీలక సమీక్ష సమావేశం జరిగింది.

- మిగతా2లో

## మన ఆలోచనలకు
# అందనంతగా ఎఐ

### ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు లో ప్రధాని మోడీ



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సామర్థ్యం మన ఆలోచనలకు అందనంత దూరంలో ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఏఐ వినియోగం చట్టబద్ధంగా, పునఃసమీక్షించేలా ఉండాలని చెప్పారు. దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు' లో గురువారం ప్రధాని ప్రసంగించారు. మానవ అభివృద్ధిలో ఏఐ కీలక భూమిక పోషిస్తోందని ప్రధాని తెలిపారు. మేకిన్ ఇండియా, భారత ఆవిష్కరణ

- మిగతా2లో

## 26 నుంచి తెలంగాణ బడ్జెట్
# సమావేశాలు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** తెలంగాణ అసెంబ్లీ బ్జడెట్ సమావేశాల తేదీ ఖరారైంది. ఈనెల 26 నుంచి శాసనసభ సమావేశాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మొదటి రోజు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగించనున్నారు. మరుసటి రోజు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగనుంది. ఫిబ్రవరి 28న అసెంబ్లీలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి

- మిగతా2లో



## అధికవడ్డీ రుణాల పై
# వడ్డీ తగ్గింపు

### ఎఐ సదస్సులో గూగుల్ సిఇవో సుందర్ పిచాయ్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** డిజిటల్ రంగంలో భారత్ విప్లవాత్మక మార్పులు సాధిస్తోందని,ఏఐ కేంద్రంగా మారుతోందని పలుదేశాల

- మిగతా2లో



## వచ్చే మేలో పార్టీని
# ప్రకటిస్తా







## జాతిపిత గాంధీతో
# కెసిఆర్‌కు పోలికా


### కెసిఆర్ జాతిపిత ప్రకటన పై మండిపడ్డ కడియం శ్రీహరి

## ఉచిత పథకాల పై మరోమారు
# సుప్రీం సీరియస్

### చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం వ్యాఖ్యలు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** దేశంలో రాజకీయ పార్టీలు అందిస్తున్న ఉచిత పథకాలపై సుప్రీంకోర్టు మరోసారి తీవ్ర స్థాయి లో స్పందించింది. తమిళనాడు విద్యుత్ పంపిణీ సంస్థకు సంబంధించిన కేసు విచారణ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశ

- మిగతా2లో



## ఆరు గ్యారెంటీలు సహా హామీల
# పై స్పష్టత ఇవ్వాలి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఆరు గ్యారెంటీల పేర్లు చెప్పి అధికారంలోకి వచ్చి వాటి అమలను పక్కన పెట్టారని, ఇప్పటి వరకు ప్రవేశపెట్టిన రెండు బడ్జెట్‌లో కేటాయింపులు చేయలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు.

- మిగతా2లో





## తెలంగాణలో అమెరికా టెక్ దిగ్గజాలతో
# కలిసి పీపీపీని ప్రోత్సహిస్తున్నాం


### ఏఐ ఇంపాక్ట్ సదస్సులో పాల్గొన్న శ్రీధర్ బాబు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** అమెరికా టెక్ దిగ్గజాలతో కలిసి తెలంగాణలో పీపీపీని ప్రోత్సహిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. దేశ రాజధాని ఢిల్లీలోని భారత మండపంలో

- మిగతా12లో

## ప్రజాతీర్పును కాలరాస్తున్న
# కాంగ్రెస్

### మీడియాతో హరీష్ రావు వ్యాఖ్యలు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ప్రజలిచ్చిన తీర్పును గౌరవించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకాలకు పాల్పడుతుందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే,మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపించారు. కాంగ్రెస్ అడుగులకు మడుగులు ఒత్తుతున్న పోలీసుల

- మిగతా2లో

## కడియం శ్రీహరీ..నోరు
# అదుపులో పెట్టుకో

### కుత్బుల్లాపూర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకనంద

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని కుత్బుల్లాపూర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకనంద అన్నారు. కేసీఆర్ జాతిపిత ఎలా అవుతాడని కడియం చేసిన వ్యాఖ్యల పై ఆయన స్పందించారు. కడియం శ్రీహరి తన హోదాకు మించి మాట్లాడుతున్నాడు.

- మిగతా12లో



తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



## మన ఆలోచనలకు అందనంతగా ఏఐ

-మొదటిపేజీ తరువాయి

మేకిన్ ఇండియా, భారత ఆవిష్కరణ సామర్థ్యాన్ని ఈ సదస్సు చాటుతోందని పేర్కొన్నారు. ప్రపంచంలో ఆరోవంతు జనాభా భారత్‌లోనే ఉందని, కొత్త సాంకేతికతను అందిపుచ్చుకుంటోందని చెప్పారు.కృత్రిమ మేథను ఉపయోగించుకోవడంలో దేశ యువత ఆసక్తి కనబరుస్తోందని తెలిపారు. భారత్‌లో ఏఐ పురోభివృద్ధి ఒక చరిత్రగా నిలుస్తుందన్నారు. కృత్రిమ మేథకు పరివర్తన శక్తి ఉందని ప్రధాని చెప్పారు. దాన్ని దుర్వినియోగం చేస్తే విధ్వంసానికి దారి తీస్తుందని, అదే సద్వినియోగం చేసుకుంటే పరిష్కారాలు చూపుతుందని అన్నారు. మనుషులు, సాంకేతికత కలిసి అభివృద్ధి పయనం సాగించే శకంలో మనం ఉన్నామని తెలిపారు. భవిష్యత్తులో ఏఐ ఏం చేయగలదో కాదు.. ప్రస్తుతం కృత్రిమ మేథను ఉపయోగించి మనం ఏం చేయగలమనేదే అసలు ప్రశ్న అని అన్నారు. ప్రజా సంక్షేమం, శ్రేయస్సే ఏఐకి మన బెంచ్‌మార్క్‌లు అని, మానవ కేంద్రీకృత ఏఐ నిర్మాణం మన లక్ష్యం అవ్వాలని ప్రధాని అన్నారు. కృత్రిమ మేథ మనలను శాసించకూడదని, మనమే ఏఐని శాసించాలని మోదీ చెప్పారు. కృత్రిమ మేథ వినియోగంలో 'మానవ్ విజన్' ఉండాలని ప్రధాని మోదీ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ విజన్ అర్థం, ఫ్రేమ్‌వర్క్ అని ఆయన వివరించారు.

## 26 నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు

-మొదటిపేజీ తరువాయి

ఫిబ్రవరి 28న అసెంబ్లీలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను బడ్జెట్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. సారి సభను 10 నుంచి 15 రోజులపాటు నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. బడ్జెట్ రూపకల్పనపై సర్కార్ కసరత్తు ముమ్మరం చేసింది. ఇప్పటికే ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో శాఖల వారీగా ప్రీ బ్జడెట్ సమావేశాలను పూర్తి చేశారు. అన్ని శాఖల మంత్రులు, అధికారులతో మంత్రి భట్టి విక్రమార్క సమీక్షలు నిర్వహించారు. ఈసారి బ్జడెట్‌లో సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేయనున్నట్లు తెలుస్తోంది. రైతు సంక్షేమం, మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి వంటి ఆరు గ్యారంటీల అమలుకు భారీగా నిధులు కేటాయించే అవకాశం ఉంది. కొత్త సంక్షేమ పథకాలు, నీటిపారుదల, మౌలిక సదుపాయాలు, పట్టణాభివృద్ధి వంటి అంశాల పైనా ప్రభుత్వం దృష్టి సారించ నుంది. ఈసారి అసెంబ్లీ సమావేశాల్లో పెన్షన్ల విషయంలో కీలక నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం ఉందని సమాచారం. ఇక, ఈనెల 23న సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరుగనుంది. ఈ కేబినెట్‌లో బ్జడెట్ సమావేశాలపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

## వచ్చే మేలో పార్టీని ప్రకటిస్తా

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన కొత్త రాజకీయ పార్టీ ప్రకటనకు ముహూర్తం ఖరారు చేశారు. మే నెల మొదటి వారంలో మంచి రోజు చూసుకుని పార్టీని అధికారికంగా ప్రకటిస్తామని ఆమె వెల్లడించారు. పార్టీ పేరులో 'తెలంగాణ' అనే పదం తప్పనిసరిగా ఉంటుందని కవిత స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఎక్కడి నుంచైనా పోటీ చేయవచ్చని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తన మొదటి ఛాయిస్ సిద్దిపేట అని, రెండో ఛాయిస్ బోధన్ అని పేర్కొన్నారు. భవిష్యత్తులో తెలంగాణలో బీజేపీ ఉండదని, ప్రధాన ప్రతిపక్షంగా తామే అవుతామని కవిత ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి తామే వస్తామని, ప్రజల సమస్యలపై పోరాటం చేస్తామని చెప్పారు. ఎంపీటీసీ, జడ్పీటీసీలతో పాటు జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కూడా పోటీ చేస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ దారిలోనే వెళ్తోందని, కొత్త తరహా రాజకీయం చేయడం లేదని విమర్శించారు. తన పార్టీ వ్యక్తుల మీద కాకుండా వ్యవస్థల మీద నడవాలన్నారు. ప్రాంతీయ పార్టీలు లీడర్ సెంట్రిక్‌గా ఉంటాయని.. కానీ వ్యవస్థ నిర్మాణం జరగాలని,సైద్ధాంతిక పునాది ఉండాలని అన్నారు. మహిళలను అవమానించవద్దన్నారు కవిత. వైఎస్ షర్మిలా రెడ్డి నేడు ఏపీలో ఒక జాతీయ పార్టీకి అధ్యక్షురాలిగా ఉన్నారని.. కానీ, షర్మిల తెలంగాణలో పార్టీ పెట్టడం ప్రజలకు నచ్చలేదని తెలిపారు. చిరంజీవి పార్టీ పెట్టి మూసివేయలేదా అని ప్రశ్నించారు. 'నా లైన్‌లో నేను వెళ్తున్నా.. నా ప్రయత్నం నాది' అని అన్నారు. తెలంగాణ వాదమే తమ పార్టీ మొదటి లైన్ అని తేల్చిచెప్పారు. ఎన్టీఆర్ పార్టీ పెట్టినప్పుడు కింది స్థాయి నుంచి వచ్చినవారు కేంద్ర మంత్రులు అయ్యారని చెప్పుకొచ్చారు. కొత్త తరానికి తాను పెట్టబోయే పార్టీలో అవకాశాలు ఉంటాయని కవిత పేర్కొన్నారు.

## ఉచిత పథకాల పై మరోమారు సుప్రీం సీరియస్

-మొదటిపేజీ తరువాయి

ఉచిత పథకాల వల్ల దేశ ఆర్థికాభివృద్ధి కుంటుపడుతుందని కోర్టు హెచ్చరించింది. తమిళనాడులో ఉచిత విద్యుత్ సరఫరా, ఆర్థిక స్థితిగతులపై విచారణ చేపట్టిన కోర్టు, విద్యుత్ పంపిణీ సంస్థకు నిధులు ఎక్కడి నుండి వస్తున్నాయో వివరించాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. దీనిపై పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని కోరింది. పేదలకు విద్య, కనీస అవసరాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని కోర్టు అంగీకరించింది. అయితే, పెద్ద పెద్ద భూస్వాములకు కూడా ఉచిత విద్యుత్ అందించడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. 'సౌకర్యం కావాలనుకున్నప్పుడు డబ్బులు చెల్లించాలి కదా! పెద్ద భూస్వాములు ఉచితం అని అనవసరంగా లైట్లు, మెషీన్లు వాడుతున్నారు' అని జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు. ఎన్నికలకు ముందే ఉచిత పథకాలను ప్రకటించే సంస్కృతిపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. రాజకీయ పార్టీలు, సామాజికవేత్తలు తమ సిద్ధాంతాలను పునరాలోచించుకోవాల్సిన అవసరం ఉందని హితవు పలికింది. ప్రభుత్వం ఇచ్చే ఉచితాల వెనుక ఉన్నది ప్రజల కష్టార్జితమైన పన్నుల సొమ్ము అని కోర్టు గుర్తు చేసింది. రాష్ట్రాలు అప్పుల్లో ఉన్నప్పటికీ ఉచిత పథకాలు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించింది.రాష్ట్రాలు వసూలు చేసే ఆదాయంలో కనీసం 25 శాతాన్ని రాష్ట్ర అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు ఎందుకు ఉపయోగించకూడదని ధర్మాసనం సూటిగా ప్రశ్నించింది. అంతేకాదు, 'ఉచితాలు ఎన్నాళ్లు కొనసాగుతాయి?' అన్న సుప్రీంకోర్టు ప్రశ్న ఇప్పుడు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు సవాలుగా మారింది.

# ప్రజల తెలంగాణ లక్ష్యాన్ని సాధించే దిశగా కార్యాచరణ

-మొదటిపేజీ తరువాయి

పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ కూడా పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు పలువురు మంత్రులు శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట రెడ్డి, దామోదర రాజనర్సింహా, అడ్లూరి లక్ష్మణ్, అజహరుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, సీతక్క, కొండా సురేఖ, ఉత్తమ్ కుమార్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వ రెండేళ్ల పాలనపై ప్రోగ్రెస్ రిపోర్ట్, పార్టీ ప్రస్తుత పరిస్థితులు, ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలు, భవిష్యత్ కార్యాచరణ వంటి అంశాలపై సమగ్రంగా చర్చ జరిగింది.సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అభినందించారు. ముఖ్యంగా తెలంగాణ మున్సిపల్ ,స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సాధించిన ఘనవిజయం నేపథ్యంలో ఈ సమీక్ష సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. సమావేశంలో పార్టీ భవిష్యత్ కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకున్నామని, ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ కచ్చితంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశానికి సంబంధించిన వివరాలను మల్లికార్జున ఖర్గే తన అధికారిక ఎక్స్ ఖాతాలో వెల్లడించారు. తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయం సాధించిందని, రాష్ట్ర నాయకులు, మంత్రులతో కలిసి సమగ్ర సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా తదుపరి కార్యాచరణపై చర్చించామని, సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, అందరికీ న్యాయం అనే లక్ష్యాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ప్రతి పౌరుడి ఆకాంక్షలను సాకారం చేస్తూ సమగ్ర తెలంగాణ నిర్మాణానికి కట్టుబడి ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. సుమారు 2 గంటలపాటు భేటీ కొనసాగింది. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. సీఎం, మంత్రులు, నాయకులతో సమగ్ర సమీక్ష నిర్వహించాం. సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, అందరికీ న్యాయం చేయడంతో పాటు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కట్టుబడి ఉన్నాం. ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం అని ఖర్గే పేర్కొన్నారు. ఈ సమావేశంలో మేడారం జాతరను ఘనంగా నిర్వహిం చినందుకు మంత్రి సీతక్కను కాంగ్రెస్ అగ్రనేతలు అభినందించారు. ఆదివాసీల అతిపెద్ద జాతరగా ప్రసిద్ధి చెందిన మేడారం జాతరపై సుమారు పది నిమిషాల పాటు చర్చ జరిగింది. సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ.. మేడారం జాతర చరిత్ర, ప్రాశస్త్యం గురించి మంత్రి సీతక్కను వివరాలు అడిగి తెలుసు కున్నారు. సమ్మక్క-సారలమ్మల పోరాట గాథను ఖర్గే, రాహుల్ ఆసక్తిగా విన్నారు. సమ్మక్క? సారలమ్మల చరిత్రను దేశవ్యాప్తంగా చాటేందుకు సినిమా తీయాలని రాహుల్ గాంధీ సూచించారు. పార్టీ సమావేశంలో మంత్రి సీతక్క, రాహుల్ గాంధీ మధ్య సరదా సంభాషణ జరిగింది. మేడారం జాతరకు ఆహ్వానిస్తే తాము తప్పకుండా హాజరయ్యే వారమని రాహుల్ గాంధీ అన్నారు. 'ఆహ్వానిస్తే తాను కూడా తల్లుల దర్శనానికి వచ్చే వాడిని' అని మల్లికార్జున్ ఖర్గే తెలిపారు. అయితే సమయాభావం వల్ల వ్యక్తిగతంగా ఆహ్వానించలేకపోయినట్లు మంత్రి సీతక్క వివరించారు. వచ్చే జాతరకు తప్పకుండా అధికారిక ఆహ్వానం అందిస్తామని సీతక్క అన్నారు. 'ఆహ్వానం అందితే తప్పకుండా వస్తాము' అని రాహుల్ గాంధీ, ఖర్గే హామీ ఇచ్చారు.

# అధికవడ్డీ రుణాల పై వడ్డీ తగ్గింపు

-మొదటిపేజీ తరువాయి

ప్రపంచంలోనే అతిపెద్ద కృత్రిమ మేధ సదస్సుకు భారత్ వేదికైంది. దిల్లీలోని భారత మండపంలో జరుగుతోన్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమిట్'లో 118 దేశాలు పాల్గొన్నాయి. గురువారం జరిగిన సదస్సు అధికారిక ప్రారంభ కార్యక్రమంలో పలువురు దేశాధినేతలు, టెక్ దిగ్గజాలు పాల్గొని కీలక ప్రసంగం చేశారు. కొత్త ఆవిష్కరణలు ఆర్థిక వ్యవస్థను వృద్ధి పథంలో నడిపిస్తాయి. ఏఐ నిర్మాణం అందరికీ చాలా ఉపయోగంగా ఉంటుంది. భారత్‌ను సందర్శించిన ప్రతిసారీ మార్పుల వేగం చూసి ఆశ్చర్యపోతున్నా. విద్యార్థిగా ఉన్నప్పుడు ఐఐటీ ఖరగ్‌పూర్‌కు విశాఖ మీదుగా వెళ్లేవాడిని. అదే విశాఖ తీరంలో ఇప్పుడు గూగుల్ ఫుల్ స్టాక్ ఏఐ హబ్ ఏర్పాటవుతోంది' అని గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ తెలిపారు. డిజిటల్ రంగంలో భారత్ విప్లవాత్మక మార్పులు సాధిస్తోంది. గతంలో భారత్‌లో బ్యాంకు ఖాతా తెరవాలంటే సమస్యగా ఉండేది. ప్రస్తుతం ఎలాంటి పత్రాలు లేకుండానే బ్యాంకు ఖాతా తెరవగలుగుతున్నారు. ఫోన్‌లోనే బ్యాంకు ఖాతా తెరిచే సౌలభ్యం వచ్చింది. 140 కోట్ల మంది ప్రజలకు భారత్ డిజిటల్ ఐడెంటిటీ తీసుకొచ్చింది. ఆవిష్కరణల పథంలో అందరూ కలిసి ముందుకు సాగాలి. ప్రతినెలా 20 బిలియన్ల డిజిటల్ లావాదేవీలు జరుగుతున్నాయి. 500 మిలియన్ల మందికి డిజిటల్ హెల్త్ ఐడీలు ఇచ్చారని ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ ప్రశంసించారు. ఏఐ కృత్రిమమైనది కాదు.. వాస్తవమైనదని టాటా గ్రూప్ ఛైర్మన్ చంద్రశేఖరన్ వ్యాఖ్యానించారు. ఏఐ సదస్సులో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నట్లు వెల్లడించారు. డిజిటల్ ఇన్‌ఫ్రాస్టక్చర్ కార్యక్రమాలకు భారత్ సాక్షిగా నిలుస్తోంది. 140 కోట్ల మంది ప్రజలతో అతిపెద్ద డిజిటల్ ఐడెంటిటీ వ్యవస్థ కలిగిఉంది. ప్రపంచంలో జరిగే వాటిలో భారత్ నుంచే సగం డిజిటల్ లావాదేవీలు ఉన్నాయి. భారత్‌ను ఏఐ కేంద్రంగా ప్రధాని తీర్చిదిద్దుతున్నారు. సెమీకాన్ ఇండియా, ఇండియా ఏఐ మిషన్‌లో భాగంగా సాంకేతికత అభివృద్ధి జరుగుతోంది. ఏఐ నైపుణ్య శిక్షణలో భారత్ పురోభివృద్ధి సాధిస్తోందన్నారు. గత దశాబ్దకాలంగా ఏఐ వేగంగా ముందుకెళ్తోంది. అతి త్వరలోనే మనుషులు చేసే అత్యంత క్లిష్టమైన పనులను ఏఐ మోడళ్లు సులువుగా పూర్తి చేసే రోజులు రానున్నాయి. ఏఐతో అవకాశాలతో పాటు సవాళ్లూ ఉన్నాయి. ఆ సవాళ్లను పరిష్కరించడంలో భారత్ కీలక పాత్ర పోషించనుందని ఆంత్రోపిక్ సీఈఓ డారియో అమోడెయ్ పేర్కొన్నారు.

# జాతిపిత గాంధీతో కెసిఆర్‌కు పోలికా

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణ రాజకీయాల్లో 'జాతిపిత' అనే పదం ఇప్పుడు పెను దుమారం రేపుతోంది. బీఆర్ఎస్ అధినేత కెసిఆర్‌ను ఆయన పార్టీ నేతలు 'తెలంగాణ జాతిపిత'గా అభివర్ణించడాన్ని కాంగ్రెస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తీవ్రంగా తప్పుబట్టారు. భారతదేశానికి జాతిపిత ఒక్కరేనని, ఆయన మహాత్మా గాంధీ అని.. అలాంటి మహనీయుడితో కెసిఆర్‌ను పోల్చడం గాంధీజీని అవమానించడమేనని ఆయన మండిపడ్డారు. అసలు కెసిఆర్ కు జాతిపిత అని చెప్పుకోవడానికి సిగ్గుండాలని ఆయన అత్యంత ఘాటుగా విమర్శించారు.నిజంగానే కెసిఆర్ జాతిపిత అయితే, ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆయన ఎందుకు స్పందించడం లేదని కడియం శ్రీహరి ప్రశ్నించారు. ప్రజల కోసం పోరాడాల్సిన ప్రతిపక్ష నేత, అసెంబ్లీ సమావేశాలకు రాకుండా ఎక్కడ ఉన్నారని ఆయన నిలదీశారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని అసెంబ్లీలో ఎందుకు నిలదీయడం లేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేవలం సెంటిమెంట్‌ను వాడుకుని రాజకీయాలు చేయడం తప్ప, క్షేత్రస్థాయిలో ప్రజల మధ్యకు వచ్చి వారి కష్టాలను తీర్చే ఉద్దేశం కెసిఆర్‌కు లేదని ఎద్దేవా చేశారు.గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కల్వకుంట్ల కుటుంబం చేసిన అవినీతి, అక్రమాలతో ప్రజలు విసిగిపోయారని కడియం ఆరోపించారు. అందుకే ప్రజలు ఆ పార్టీని తిరస్కరించి, ఓటు వేయడానికి ఇష్టపడలేదని స్పష్టం చేశారు. కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులను కూలిపోయేలా నిర్మించడమే కాకుండా, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి దివాళా తీయించారు. ఎన్నో స్కామ్‌లలో ఇరుక్కున్న నేతను జాతిపిత అని ఎలా పిలుస్తారని ఆయన నిప్పులు చెరిగారు. అధికారం కోల్పోయినప్పటికీ బీఆర్ఎస్ నాయకుల ప్రవర్తనలో ఏమాత్రం మార్పు రాలేదని కడియం దుయ్యబట్టారు. వారి అహంకారం, అహంభావం వల్లే ప్రజలు వారికి దూరమయ్యారని, ఇప్పటికైనా చౌకబారు రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. తెలంగాణ ఉద్యమంలో ప్రతి ఒక్కరూ పాల్గొన్నారని, ఇది ఎవరి సొత్తు కాదని గుర్తు చేశారు. ఇప్పటికైనా వాస్తవాలను గ్రహించి ప్రవర్తించకపోతే భవిష్యత్తులో ప్రజలు మరింత గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు.

## ఆరు గ్యారెంటీలు సహా హామీల పై స్పష్టత ఇవ్వాలి

-మొదటిపేజీ తరువాయి

ఆరు గ్యారెంటీలో హామీ ఇచ్చిన మహిళలు, వృద్ధులు, విద్యార్థి, యువత, రైతన్నల కోసం భారీగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. డిక్లరేషన్ల పేరుతో హామీలు ఇచ్చిన మేరకు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ఈ బడ్జెట్లో నిధులు కేటాయించాలని కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగలేఖ రాశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి దాదాపు సగం కాలం పూర్తవుతున్నా ,ఇప్పటికీ హామీల్లో 95 శాతం పెండింగ్‌లోనే ఉన్నాయని ఆరోపించారు.ఈ సారైన బ్జడెట్‌లో కేటాయింపులు చేయాలని లేనిపక్షంలో తెలంగాణ సమాజం ఇంకా ఓపికపట్టే ప్రసక్తే లేదని గుర్తుచేశారు. ఆయా వర్గాలకు రెండు సంవత్సరాలుగా ఎగ్గొట్టిన హామీలను, కాంగ్రెస్ ఇస్తామని చెప్పిన నిధుల బకాయిలకు ఈ బడ్జెట్లో కేటాయింపులు చేయాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత తీసుకువస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం దాని నిలబెట్టు కోవాలన్నారు. ఈసారి కూడా హామీల అమలకు నిధులు కేటాయించకుంటే ప్రజల తరపున ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకొస్తామని, మోసకారి కాంగ్రెస్‌ను ప్రజల పక్షాన నిలదీస్తామని హెచ్చరించారు. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెడుతున్న ఈ తరుణంలో 2023అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మీరిచ్చిన హామీల గురించి తెలంగాణ ప్రజల పక్షాన గుర్తుచేసేందుకే ఈ లేఖ రాస్తున్నానని వెల్లడించారు. తెలంగాణ ప్రజలకు ఆరు గ్యారెంటీలు, 420 హామీల పేరిట మభ్యపెట్టి రెండేళ్లు గడిచినా ఇప్పటికీ అమలుకు నోచుకోని నేపథ్యంలో, కనీసం ఈ సారి బ్జడెట్ లోనైనా అవసరమైన నిధులు కేటాయించాలని కోరుతూ నాలుగు కోట్ల ప్రజల పక్షాన మిమ్మల్ని కోరుతున్నానని అన్నారు. వృద్ధులు, వితంతువులకు అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్‌ను నాలుగు వేలకు పెంచడానికి ఎన్ని నిధులు కావాలో లెక్కగట్టి ప్రతి పైసాను ఈ సారి బడ్జెట్‌లో కేటాయించాల్సిన బాధ్యత మీపై ఉంది. అలాగే రాష్ట్ర జనాభాలో సగభాగంగా ఉన్న ప్రతి ఒక్క మహిళకు మహాలక్ష్మి కింద నెలకు రూ. 2500లు అందజేస్తామని హామీ ఇచ్చి 25 నెలలు గడిచినా ఇప్పటికీ ఒక్క లబ్దిదారుకు ఒక్క పైసా దక్కలేదు. అందుకే ఈసారి బ్జడెట్ కేటాయింపుల్లో ఈ గ్యారెంటీ అమలుకు అడుగులు పడకపోతే ఆడబిడ్డలు ఊరుకునే ప్రసక్తే లేదనే విషయాన్ని గుర్తుచేస్తున్నాను. అలాగే కేసీఆర్ గారి హయాంలో తెలంగాణను పంజాబ్ నే తలదన్నేలా, దేశానికే ధాన్యాగారంగా తీర్చిదిద్దిన రైతులకు అందిన రైతుబంధును 15 వేలకు పెంచుతామని మాటిచ్చి మోసం చేసినందుకు ముందు క్షమాపణలు చెప్పి, ఆ మొత్తాన్ని బ్జడెట్ లో కేటాయించాలని అన్నదాతల పక్షాన కోరుతున్నాను.

## ప్రజాతీర్పును కాలరాస్తున్న కాంగ్రెస్

-మొదటిపేజీ తరువాయి

ఆదిలాబాద్ జైలులో ఉన్న మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్ ను గురువారం పరామర్శించారు. అనంతరం జైలు బయట హరీష్‌రావు మీడియాతో మాట్లాడారు. క్యాతనపల్లి మున్సిపల్‌లో 22 స్థానాలకు గాను 14 స్థానాలను బీఆర్ఎస్ గెలిస్తే, ప్రజలు ఇచ్చిన తీర్పును అంగీకరించకుండా, చైర్మన్ ఎన్నిక రోజు కావాలనే పోలీసు బందోబస్తు లేకుండా చేసి, చైర్మన్ ఎన్నిక జరగకుండా వాయిదా పడేలా చేశారని ఆరోపించారు. అధికారులు, పోలీసుల సమక్షంలో, మంత్రి వివేక్ చూస్తుండగానే దళిత, గిరిజన, మహిళా కౌన్సిలర్లపై దౌర్జన్యంగా, అసభ్యంగా ప్రవర్తించారని విమర్శించారు. బాల్క సుమన్, కోవ లక్ష్మిలను లోపలికి పంపించకుండా కేవలం కాంగ్రెస్ మంత్రిని ఎలా పంపిస్తారని ప్రశ్నించినందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ నాయకులపై దాడి చేశారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులే దాడులు చేశారంటూ పోలీసులు అక్రమ కేసులు నమోదు చేసి బాల్క సుమన్‌ను అరెస్టు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. క్యాతన్‌పల్లి, జనగామ, ఇబ్రహీంపట్నం, ఆమనగల్ లో బీఆర్ఎస్ నాయకులను, కౌన్సిలర్లను పోలీసు బలగాలతో భయభ్రాంతులకు గురిచేశారని ఆరోపించారు. జనగామలో ఓటింగ్ కోసం బీఆర్ఎస్ కౌన్సిలర్ చేతి పైకెత్తితే, వెనుక నుంచి కాంగ్రెస్ కౌన్సిలర్లు చేతులు పట్టి లాగి బెదిరించే ప్రయత్నం చేశారని, అందులో దళిత మహిళ చేయి పట్టుకొని అసభ్యంగా ప్రవర్తించడం దుర్మార్గమని పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నంలో తమ పార్టీకి స్పష్టమైన మెజార్టీ ఉన్నా ఎన్నికను అడ్డుకునే ప్రయత్నం చేశారని, అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మెజారిటీ ఉన్నా గాని తాము అరాచకానికి పాల్పడలేదని వెల్లడించారు. బాల్క సుమన్‌ను వెంటనే విడుదల చేయాలని హరీష్‌రావు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ నేతలే పథకం ప్రకారం దాడి చేసి బీఆర్ఎస్ నేతలపై అక్రమ కేసులు పెట్టించారని ఆరోపించారు. బలం లేని చోట కాంగ్రెస్ ఎలా గెలుస్తుందో సీఎం రేవంత్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు.మంత్రి వివేక్ వెంకటస్వామి తీరు జుగుప్సాకరంగా ఉందని హరీశ్ విమర్శించారు. పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోస్టింగ్‌ల కోసం బీఆర్ఎస్ నేతలను వేధిస్తే ఊరుకునేది లేదని.. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక తగిన మూల్యం చెల్లించుకుంటారని పోలీసులను మాజీ మంత్రి హెచ్చరించారు. కాంగ్రెస్ పాలనపై ప్రజల తిరుగుబాటు మొదలైందన్నారు. 'రాహుల్ గాంధీ.. మీ రాజ్యాంగం ఏమైందో చెప్పాలి' అని డిమాండ్ చేశారు.

# మున్సిపల్ చైర్మన్‌ను సన్మానించిన ఆర్తి దారుల సంఘం

**- మున్సిపాలిటీని రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేస్తాం.**

**- చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్.**

**హుజురాబాద్ ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక)**

జమ్మికుంట మున్సిపల్ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ని ఆర్తి దారుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్‌కు సంఘ సభ్యులు పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. తమ పై ప్రేమాభిమానాలు చూపి సన్మానించిన ఆర్తి దారుల సంఘం సభ్యులకు చైర్మన్ ప్రశాంత్ కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తనకు 2014 నుండి 12వ వార్డుతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. గతంలో 12వ వార్డును ఏ విధంగా అభివృద్ధి చేశామో, అదే స్ఫూర్తితో 23వ వార్డును కూడా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. మున్సిపాలిటీకి అవసరమైన ఫండ్స్ ఏ విధంగా తీసుకురావాలో, అభివృద్ధి పనులు ఎలా చేయాలో తనకు పూర్తి అవగాహన ఉందని ఆయన స్పష్టం చేశారు.రాజకీయాలకు అతీతంగా జమ్మికుంట



మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని చైర్మన్ ప్రశాంత్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్తి దారుల సంఘం అధ్యక్షులు ఎర్రవెల్లి రాజేశ్వర్ రావు, ఉపాధ్యక్షులు గుత్తి కుమార్, సంఘ సభ్యులు కందల తిరుపతి, ప్రముఖ వ్యాపారులు బచ్చు భాస్కర్,నారాయణ, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల పై దాడులను ఖండించండి

**- బార్ అసోసియేషన్ ఉయ్యాల నర్సయ్య**

**కోదాడ: ఫిబ్రవరి 19(తెలంగాణ పత్రిక)**

న్యాయవాదుల పై దాడులను ఖండించాలని బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య కోరారు. నల్గొండలో న్యాయవాది నరేష్ కుటుంబం పై దాడి చేసిన దుండగులపై కేసు నమోదు చేసి, వెంటనే ఆరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ కోదాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం కోర్టు విధులు బహిష్కరించి, నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య మాట్లాడుతూ. రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులపై దాడులు,దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయన్నారు. న్యాయాన్ని రక్షించే క్రమంలో కక్షిదారులు కోసం పనిచేసే న్యాయవాదులకు ఎలాంటి పక్షపాతం ఉండదని,దానికి అసాంఘిక శక్తులు, రౌడీ మూకలు వైరిపక్ష న్యాయవాదులపై దాడులకు పాల్పడం దారుణమైన విషయమన్నారు.ఇలాంటి సంఘటనలను తీవ్రంగా ఖండించాలని,ప్రభుత్వం వెంటనే న్యాయవాదులకు రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు యడ్లపల్లి వెంకటేశ్వరరావు, కోదూరు వెంకటేశ్వరరావు,ఎస్ నవీన్, కె.మురళి, సీనియర్ న్యాయవాదులు తమ్మినేని హనుమంతరావు, విరంగారావు,




ఈదుల కృష్ణయ్య, గట్ల నర్సింహారావు,యశ్వంత్ రామారావు, బెల్లంకొండ గోవర్ధన్, పాషా,బాలయ్య, కొండ భీమయ్య, హేమలత, శిల్ప,మంద వెంకటేశ్వర్లు, పెద్దఅబ్బాయ్, నాగరాజు,శరత్ కుమార్, రియాజ్,ప్రసాద్, సంతోష్, అవినాష్ ,మురళి,ఉపేందర్, చిన్నాబ్బయ్,రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాల ఛేదనలో పోలీస్ జాగిలాల సేవలు కీలకం

**- మెదక్ జిల్లా ఎస్పీ. డి.వి. శ్రీనివాస రావు ఐపిఎస్**

**మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 19 ఫిబ్రవరి**

శిక్షణ పూర్తి చేసుకున్న మెదక్ జిల్లాకు చెందిన పోలీస్ జాగిలాలు ఈ నెల 17వ తేదీన మొయినాబాద్‌లోని ఐఐటీఏలో శిక్షణను పూర్తి చేసుకొని నిర్వహించిన పాసింగ్ అవుట్ పరేడ్‌లో ఈ జాగిలాలు పాల్గొన్నాయి. రెండు విభాగాల్లో శిక్షణ పొందిన ఈ జాగిలాల్లో బీరప్పకు చెందిన 'భైరవ్' స్నేఫర్ విభాగంలో శిక్షణను పూర్తిచేయగా, రమేష్, గణేష్‌లకు చెందిన 'బ్రునో' ట్రాకర్ విభాగంలో 8 నెలల పాటు ప్రత్యేక శిక్షణను విజయవంతంగా పూర్తి చేసింది.ఈ సందర్భంగా గురువారం మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ జాగిలాలను పరిశీలించేందుకు హాజరై, జాగిలాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. శిక్షణ పూర్తి చేసుకున్న సిబ్బందికి సర్టిఫికెట్లు అందించి అభినందించారు. ఈ సందర్భం గా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ జాగిలాలు నేరాల ఛేదనలో అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. పేలుడు పదార్థాల గుర్తింపు, మాదకద్రవ్యాల స్వాధీనం, నిందితుల గాలింపు, తప్పిపోయిన వ్యక్తుల ఆచూకీ తెలుసుకోవడంలో జాగిలాల సేవలు అమూల్యమని అన్నారు. ఆధునిక కాలంలో నేరస్తులు కొత్త పద్ధతులు అవలంబిస్తున్నారని, అలాంటి సందర్భాల్లో శిక్షణ పొందిన జాగిలాలు పోలీస్ విభాగానికి బలంగా నిలుస్తాయని పేర్కొన్నారు. కఠినమైన శిక్షణతో మానసికంగా, శారీరకంగా దృఢంగా తయారైన భైరవ్, బ్రునో జాగిలాలు మెదక్



జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు మరింత సమర్థంగా సేవలందిస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు. జాగిలాలను నిర్వహించే సిబ్బంది మరింత అంకిత భావంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్, ఆర్ఐ శైలేందర్, ఆర్ఎస్ఐ భవాని కుమార్‌తో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందుర్ హైస్కూల్లో పాఠశాల వార్షికోత్సవ సంబరాలు- 2026

**తెలంగాణ పత్రిక. బోధన్ ఫిబ్రవరి 19. మండలం.. ప్రెస్ రిపోర్టర్ మోహన్.**

నిజాంబాద్ జిల్లా బోధన్ మండలంలోని ఇందూర్ హైస్కూల్లో పాఠశాల వార్షికోత్సవం సంబరాలు చాలా ఘనంగా జరుపుకున్నారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్పు తీసుకురావాలని ఇందూరు పాఠశాల పేరు ప్రతిష్టలు ఉన్నటువంటి పాఠశాల కాబట్టి విద్యార్థులు బాగా చదివి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని గతంలో ఇదే పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు వివిధ రకాల డాన్స్ ప్రోగ్రామ్స్ చేసి వేదికపై ఉన్న పెద్దలందరు డాన్స్ ప్రోగ్రాం చూసి చాలా ఆనందం వ్యక్తం చేశారు ఇందురు పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు మంచి ఉద్యోగస్తులుగా స్థిరపడడం జరిగింది గత సంవత్సరం చదువుకున్న విద్యార్థులు 500 కు పైగా మార్పులు తీసుకొచ్చిన వారి యొక్క తల్లిదండ్రులకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల కరస్పాండెంట్ కొడాలి కిషోర్ కుమార్.జిల్లా విద్యాశాఖ అశోక్ బోధన్ మండల విద్యాశాఖ అధికారి నాగయ్య ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు అలాగే ప్రైవేట్




విద్యాసంస్థల యాజమాన్యం విద్యా వికాస్ ప్రిన్సిపాల్ ఎర్రగడ్డ శ్రీనివాస్ విజయ సాయి ప్రిన్సిపల్ కృష్ణమోహన్. చక్రవర్తి సాయి ప్రసన్న ప్రిన్సిపల్. జేపీ.చిరంజీవి మరియు వివేకనంద ప్రిన్సిపల్ హరీష్ లయోలా హైస్కూల్ ప్రిన్సిపల్ సురేష్ బాబు మరియు తమ పాఠశాల సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**ఇల్లంతకుంట, ఫిబ్రవరి 19 తెలంగాణ పత్రిక**



ఇల్లంతకుంట మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో గురువారం చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జరిగింది,ఈ కార్యక్రమానికి సర్పంచ్ మామిడి రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శివాజీ ధైర్యసాహసాలు, దేశభక్తి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. మండల అధ్యక్షుడు ఎగుర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, శివాజీ ధర్మ పరిరక్షణకు కట్టుబడి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మూగు నాగరాజు శర్మ, వార్డు సభ్యులు, యువజన సంఘాల ప్రతినిధులు, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి

**- వేడుకలు నిర్వహించిన శివాజీ ఉత్సవ సమితి కమిటీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్**



**ఆత్మకూరు, ఫిబ్రవరి 19: (తెలంగాణ పత్రిక):**

హైందవ సామ్రాజ్య స్థాపకుడు, మహావీరుడు మహారాజ్ చత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఆత్మకూరులో చత్రపతి శివాజీ ఉత్సవ సమితి కమిటీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. పట్టణంలోని ప్రధాన చౌరస్తాలో ఏర్పాటు చేసిన శివాజీ మహారాజ్ విగ్రహానికి ప్రజాప్రతినిధులు, యువజన సంఘాలు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన శోభాయాత్రలో యువత, మహిళలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .వక్తలు మాట్లాడుతూ శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలు, దేశభక్తి, పరిపాలనా దక్షత యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. స్వరాజ్య స్థాపనలో ఆయన చూపిన సంకల్పం, న్యాయపరిపాలన, ప్రజల పట్ల చూపిన మమకారం నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు. సామాజిక సమగ్రత, సాహసస్ఫూర్తి, ధర్మరక్షణ వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు, ప్రముఖ న్యాయవాది టింగిల్ కార్ సత్యనారాయణ, నాగ బండి శివప్రసాద్, ఉప్పునూతుల శంకర్ జి, బుర కిషోర్, శివాజీ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఊర్కొండపేటలో ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

**- వేడుకల్లో పాల్గొన్న గ్రామ సర్పంచ్ అబ్దుల్ రషీద్ ఉప-సర్పంచ్ రేపని శ్రీనివాస్.**



**ఊర్కొండ ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక)**

నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలం ఊరుకొండపేటలో ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు జరుపుకున్నారు.ఈ వేడుకలకు ఊరుకొండపేట సర్పంచ్ అబ్దుల్ రషీద్ ఉప-సర్పంచ్ రేపని శ్రీనివాస్ పాల్గొన్నారు. ధర్మ పరిరక్షణ కోసం పాటుపడిన వీర యోధుడి విగ్రహానికి వారు పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చత్రపతి శివాజీ యావత్ భారత జాతి గర్వంగా చెప్పుకొనే ధీరుడని, వీరత్వానికి ప్రతీకగా కొలుచుకునే వీరుడని, పుట్టుకతోనే వీరత్వాన్ని పుణికిపుచ్చుకున్న శివాజీ గొప్ప యోధుడన్నారు. మరాఠా రాజ్యాన్ని స్థాపించి మొఘల్ చక్రవర్తులను ఎదిరించి వారి సామ్రాజ్యాన్ని తన హస్తగతం చేసుకున్నారని తెలిపారు. మొఘలులను గడగడలాడించి ఆనాడే సమానత్వ సాధనకు ఛత్రపతి శివాజీ ఎంతో కృషి చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనిత నాగోజి యూత్ అధ్యక్షులు రామాంజనేయులు, రాజేందర్, ఆంజనేయులు,ప్రవీణ్ రెడ్డి, హనుమంతు, శివ, బాలస్వామి, శివ,పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, శివాజీ యూత్ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌ని కలిసిన నూతన బిఆర్ఎస్ మున్సిపల్ కౌన్సిలర్లు

**జహీరాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి 19(తెలంగాణ పత్రిక)**



రంజాన్ పండగ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్ రావు ఆదేశాల మేరకు ప్రజల సౌకర్యార్థం పట్టణంలో తగు ఏర్పాట్లు చేయాలని ముఖ్యంగా ప్రార్థన మందిరాల వద్ద పరిశుభ్రత స్ట్రీట్ లైట్ లు రోడ్లు యొక్క మరమత్తులు ప్రతి రోజు త్రాగు నీరు సరఫరా పండగరోజు ఈద్గావద్ద భద్రత ఏర్పాట్లకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఈరోజు నూతన బిఆర్ఎస్ మున్సిపల్ కౌన్సిలర్ లు మున్సిపల్ కమిషనర్ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ కార్య క్రమంలో కౌన్సిలర్లు 4వ వార్డ్ కౌన్సిలర్ స్వప్న - ప్రవీణ్ కుమార్, 5వ వార్డ్ కౌన్సిలర్ ప్రేమలత శంకర్ రెడ్డి, 9వ వార్డ్ కౌన్సిలర్ పాండు ముదిరాజ్, 11వ వార్డ్ కౌన్సిలర్ గౌస్ఉద్దీన్ గోరి, 12 వ వార్డ్ కౌన్సిలర్ తంజీమ్, 20వ వార్డ్ కౌన్సిలర్ విజయ రాజు, 24వ వార్డ్ కౌన్సిలర్ పర్వీన్ జహాన్ యాకూబ్, 31వ వార్డ్ కౌన్సిలర్ జహీద్, 32వ వార్డ్ కౌన్సిలర్ సుజిత విశ్వేశ్వర్, 35వ వార్డ్ కౌన్సిలర్ పర్వీన్ బేగం అబ్దుల్లా, మైనారిటీ నాయకులు హంజా తదితరులు పాల్గొన్నారు.

## పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు

- కడ్తాల్ మాజీ జడ్పీటీసీ దశరథ్ నాయక్

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) ఫిబ్రవరి 19



రంజాన్ మాసం నేటి నుంచి ప్రారంభమయింది.నేటి నుండి దేశ వ్యాప్తంగా ముస్లింలు ఉపవాస దీక్షలు చేపట్టనున్న నేపద్యంలో ముస్లిం సోదర, సోదరుల కు కడ్తాల్ మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు దశరథ నాయక్ రంజాన్ నెల ప్రారంభోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మాట్లాడుతూ రంజాన్ పండుగ ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు తేవాలని ఆకాంక్షించారు. రాష్ట్రానికి ప్రత్యేకమైన 'గంగ జమునా తెహజీబ్' మరింతగా పరిఢవిల్లాలన్నారు. దైవ ప్రార్థనలతో సామరస్యం, శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. నేటి నుంచి నెల రోజుల పాటు ముస్లిం సోదరులు భక్తిశ్రద్దలతో కఠోర దీక్షతో ఉపవాసాలు ఉంటారని, తెల్లవారుజామున నుండి సాయంత్రం వరకు ఉపవాసం ఉండి ఇఫ్తార్‌తో ఉపవాస దీక్ష ముగుస్తుందన్నారు.పరమ పవిత్ర ఖురాన్ గ్రంథం అవతరించిన ఈ మాసంలో ప్రపంచంలోనిముస్లింలందరూ ఉపవాస దీక్షలో ఉంటారని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు దశరథ్ నాయక్ గారు పేర్కొన్నారు.ఈ మాసంలో భక్తిప్రపత్తులు,ఏకాగ్రత, ఆత్మను క్రమపద్ధతిలో ఉంచుకుని క్రమశిక్షణలతో ఉపవాసదీక్షలు కొనసాగిస్తారని వివరించారు. తెలంగాణ రాష్ట్రం మత సామరస్యానికి పెట్టింది పేరని తెలిపారు.నాటి బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అన్ని ధర్మాలను సమదృష్టితో చూశారన్నారు. ఈ సందర్భంగా కర్తాల్ మాజీ జడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు దశరథ్ నాయక్ ముస్లిం సోదర, సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియ జేశారు.

## ఉప్పల్ మీడియా క్లబ్ నూతన కమిటీకి ఘన సన్మానం

- బండారు శ్రీవాణి వెంకటరావు అభినందనలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 19 తెలంగాణ పత్రిక

ఉప్పల్ మీడియా క్లబ్( ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా) నూతన కమిటీ కార్యవర్గ సభ్యులు రామంతపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె నూతన కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా బండారు శ్రీవాణి వెంకటరావు మాట్లాడుతూ "సమాజంలో ప్రజలకు నిజమైన సమాచారం చేరవేయడంలో మీడియా పాత్ర అత్యంత కీలకం" ప్రజా సమస్యలను నిష్పక్షపాతంగా వెలుగులోకి తీసుకువచ్చి, ప్రజల గొంతుకగా నిలబడాల్సిన బాధ్యత మీడియాపై ఉంది. ఉప్పల్ మీడియా క్లబ్( ప్రింట్ & ఎలక్ట్రానిక్ ) నూతన కమిటీ సభ్యులు సామాజిక బాధ్యతతో ప్రజా ప్రయోజనాల కోసం పనిచేయాలని ఆకాంక్షిస్తున్నాను.ప్రజల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించడంలో మీడియా సహకారం చాలా అవసరం. ఉప్పల్ ప్రాంత అభివృద్ధికి సంబంధించి మీడియా ప్రతినిధులు ఎల్లప్పుడూ నిర్మాణాత్మకంగా సహకరించాలని కోరుకుంటున్నాను. ఉప్పల్ ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ చేసే మంచి కార్యక్రమాలకు నా పూర్తి మద్దతు ఎప్పుడూ ఉంటుంది" అని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉప్పల్ ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్ట్ వడ్డేపల్లి కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

## చండూరులో ఘనంగా చత్రపతి శివాజీ జయంతి



చండూరు, ఫిబ్రవరి 19: (తెలంగాణ పత్రిక):

హైందవ సామ్రాజ్య స్థాపకుడు, మహావీరుడు మహారాజ్ చత్రపతి శివాజీ జయంతి వేడుకలు చండూరు మండలం గొల్లగూడెం గ్రామంలో చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాల వేసిన చండూర్ మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు, ఉత్సవ సమితి కమిటీ ఘనంగా నిర్వహించబడ్డాయి. పట్టణంలోని ప్రధాన చౌరస్తాలో ఏర్పాటు చేసిన శివాజీ మహారాజ్ విగ్రహానికి చిత్రపటానికి ప్రజాప్రతినిధులు, యువజన సంఘాలు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన శోభాయాత్రలో యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .వక్తలు మాట్లాడుతూ శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలు, దేశభక్తి, పరిపాలనా దక్షత యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. స్వరాజ్య స్థాపనలో ఆయన చూపిన సంకల్పం, న్యాయపరిపాలన, ప్రజల పట్ల చూపిన మమకారం నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు. సామాజిక సమగ్రత, సాహసస్ఫూర్తి, ధర్మరక్షణ వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోడిగిరి బాబు, కోడి వెంకన్న, రాములు, స్థానిక శివాజీ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి పరీక్ష పంటల అభివృద్ధికి తొలి అడుగు






- రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరామిరెడ్డి

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) ఫిబ్రవరి 19

వ్యవసాయ రంగంలో రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచడం ద్వారా అధిక దిగుబడులు సాధించడంతో పాటు రైతులకు మెరుగైన లాభాలు అందుతాయని,ఈ లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండరామిరెడ్డి అన్నారు.గురువారం రైతు కమిషన్ బృందం నాగర్ కర్నూల్ జిల్లా లోని అచ్చంపేట నియోజకవర్గం పరిధిలోని వంగూర్ మండలంలోని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వగ్రామమైన కొండారెడ్డిపల్లి గ్రామంలో రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరామిరెడ్డి నేతృత్వంలో కలెక్టర్ బాదావత్ సంతోష్, అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ పాల్గొని గ్రామంలోని రైతు వేదిక వద్ద రైతులకు భూసార పరీక్షల ప్రాముఖ్యత, నేల నాణ్యత ఆధారంగా ఎరువుల వినియోగ విధానం, సేంద్రియ వ్యవసాయం ప్రయోజనాల పై వివరణాత్మకంగా అవగాహన కల్పించారు. అనంతరం మినీ కిట్ల పంపిణీ, భూసార పరీక్షలకు సంబంధించిన పరికరాలను రైతులకు పంపిణీ చేశారు. రైతుల నిర్దేశించి రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరామిరెడ్డి మాట్లాడుతూ పంటల అభివృద్ధి మరియు అధిక దిగుబడుల సాధనలో మట్టి పరీక్ష అత్యంత కీలకమని రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరామిరెడ్డి పేర్కొన్నారు. రైతులు పంటలు విత్తే ముందు తప్పనిసరిగా తమ భూముల మట్టి పరీక్ష చేయించుకోవాలని ఆయన సూచించారు.మట్టి పరీక్ష ద్వారా భూమిలో ఉన్న పోషక పదార్థాల స్థాయి, పిహెచ్ విలువ, సేంద్రియ పదార్థాల శాతం వంటి కీలక వివరాలు తెలుసుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ సమాచారం ఆధారంగా సరైన ఎరువుల వినియోగం, నీటి నిర్వహణ మరియు తగిన పంటల ఎంపిక చేయడం సులభమవుతుందని అవసరానికి మించి ఎరువులు వేయడం వల్ల రైతులకు ఆర్థిక నష్టం కలగడంతో పాటు భూమి సారంపై కూడా ప్రతికూల ప్రభావం ఉంటుందని ఆయన హెచ్చరించారు. మట్టి పరీక్ష ద్వారా అవసరమైన ఎరువులనే వినియోగించడం సాధ్యమవుతుందని, దీనివల్ల ఖర్చులు తగ్గి దిగుబడి పెరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో రైతుల ఆదాయాన్ని పెంచేందుకు శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను అనుసరించడం అవసరమని, అందులో మట్టి పరీక్ష కీలక పాత్ర పోషిస్తుందని, రైతులు ప్రభుత్వ వ్యవసాయ విభాగం ద్వారా అందుబాటులో ఉన్న మట్టి పరీక్ష సేవలను వినియోగించుకోవాలని, రైతులు నేల ఆరోగ్యాన్ని కాపాడుతూ ఖర్చులను తగ్గించి, స్థిరమైన వ్యవసాయ విధానాలను అనుసరించాలని చైర్మన్ కోదండ రామి రెడ్డి పిలుపునిచ్చారు. అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ, దేశ వ్యవసాయ రంగ అభివృద్ధిలో తొలి భారత ప్రధాని జవహర్లాల్ నెహ్రూ కీలక పాత్ర పోషించారని , దూరదృష్టితోనే హరిత విప్లవానికి బలమైన పునాదులు పడినట్లు తెలిపారు. నేడు దేశంలో రెండు సంవత్సరాలకు సరిపడే ఆహార ధాన్యాల నిల్వలు ఉండటం ఆయన చేపట్టిన విధానాల ఫలితమేనని అన్నారు. నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతులను ఆర్థికంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతో రైతు భరోసా, రైతు రుణమాఫీ, రైతు బీమా వంటి పథకాలతో పాటు, గత పది సంవత్సరాలుగా రైతులకు అందని వ్యవసాయ పనిముట్లను మళ్లీ అందించే కార్యక్రమాన్ని ప్రారంభించారని, రైతులకు అవసరమైన యూరియా ఎరువుల పంపిణీ సమర్థవంతంగా చేపడుతూ రైతులకు వ్యవసాయం లవ సాటిగా జరిగేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే తెలిపారు. నల్లమల్ల ప్రాంతమైన అచ్చంపేట నియోజకవర్గ ప్రాంతంలో ముఖ్యమంత్రి స్వగ్రామంలో రైతు కమిషన్ ఆధ్వర్యంలో చేపట్టిన భూసార పరీక్ష కార్యక్రమాలను చేపట్టడం ఆయన ప్రత్యేకంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ రసాయన ఎరువులను అధికంగా వాడడం వల్ల, కేవలం పంట దిగుబడి తగ్గిపోతుందని మాత్రమే కాదు, పెట్టుబడులు ఎక్కువగా ఖర్చవుతాయని, అలాగే మానవ ఆరోగ్యానికి తీవ్రమైన ప్రమాదం కలగవచ్చని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. పంటలకు సరిపడే వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాల మేరకు ఎరువులను పంటలకు వినియోగించు కోవాలని, రైతులకు అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమ కమిషన్ ఆధ్వర్యంలో చేపట్టిన భూసార పరీక్షలతో వ్యవసాయ రంగంలో మార్పులు వస్తాయని, రైతులకు లాభంతో పాటు నేల సాంద్రతను పెంచుకొని ఆరోగ్యకరమైన పంటల సాగు జరుగుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.ఉమ్మడి జిల్లాలో కేవలం జడ్చర్ల పట్టణంలో మాత్రమే భూసార పరీక్షలు నిర్వహించే కేంద్రం ఉందని, భూసార పరీక్షలకు సమయం పడుతుందని ప్రభుత్వం గ్రహించి రైతుల వద్దకే పరీక్షలు నిర్వహించేలా నేడు రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమ కమిషన్ రైతు కేంద్రాల వద్దకి భూసార పరీక్షలను తీసుకొచ్చిందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లేపల్లి వెంకటేష్, రైతు సంక్షేమ కమిషన్ మెంబర్ సెక్రటరీ గోపాల్, వ్యవసాయ శాఖ అదనపు సంచాలకులు సుచిత్ర, రాష్ట్ర వ్యవసాయ శాఖ అడిషనల్ డైరెక్టర్ సంధ్యారాణి, వ్యవసాయ ప్రధాన సైంటిస్ట్ డాక్టర్ బ్రజేంద్ర, డాక్టర్ రాంప్రకాష్, జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు, వ్యవసాయ అధికారులు రేవతి, చంద్రశేఖర్, కల్వకుర్తి ఆర్డీవో జనార్దన్ రెడ్డి ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఏడుపాయల వన దుర్గ మాత జాతర

- పార్కింగ్, ట్రాఫిక్ ఏర్పాట్లపై ప్రజల ప్రశంసలు
- బండ్ల ఊరేగింపు, రథోత్సవం ప్రశాంతంగా నిర్వహణ
- ఏడుపాయల వన దుర్గ మాత జాతర విజయవంతం
- సంతోషం వ్యక్తము చేసిన జిల్లా ఎస్పి

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 19




ఏడుపాయలలో మూడు రోజుల పాటు నిర్వహించిన వన దుర్గ మాత జాతరను అధికారులు, సిబ్బంది సమిష్టి కృషితో విజయవంతంగా నిర్వహించామని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతు భక్తుల సౌకర్యమే ప్రధాన లక్ష్యంగా ముందస్తు ప్రణాళికతో పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు చేపట్టినట్లు పేర్కొన్నారు. జాతర సందర్భంగా లక్షల సంఖ్యలో భక్తులు తరలివచ్చిన నేపథ్యంలో ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ వ్యవస్థను పకడ్బందీగా అమలు చేసినట్లు తెలిపారు. ఆలయ పరిసరాలు, ప్రధాన రహదారులు, పార్కింగ్ ప్రాంతాల్లో ప్రత్యేక పోలీస్ బృందాలను నియమించి నిరంతర పర్యవేక్షణ చేపట్టినట్లు వెల్లడించారు. భారీ వాహనాల రద్దీ ఉన్నప్పటికీ ఎక్కడా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా సమర్థవంతంగా నిర్వహించామని చెప్పారు. జాతర కాలంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వహించారని తెలిపారు. సీసీ కెమెరాల ద్వారా భద్రతను మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం వల్ల తప్పిపోయిన పలువురు చిన్నారులను వారి తల్లిదండ్రుల చెంతకు సురక్షితంగా చేర్చగలిగామని అన్నారు. ఇది అభినందనీయమైన అంశమని పేర్కొన్నారు. బండ్ల ఊరేగింపు, రథోత్సవం వంటి కీలక కార్యక్రమాల సమయంలో కూడా ఎలాంటి గొడవలు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పగడ్బందీ బందోబస్తు ఏర్పాటు చేసి జాతరను విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. భక్తులు పోలీసుల సూచనలు పాటిస్తూ సహకరించడంతో జాతర ప్రశాంతంగా ముగిసిందని ఎస్పీ పేర్కొన్నారు.జాతరకు వచ్చిన ప్రజలు పార్కింగ్ ఏర్పాట్లు, ట్రాఫిక్ నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేస్తూ పోలీస్ శాఖను అభినందించినట్లు ఎస్పీ గారు తెలిపారు.

# కాకతీయ కెనాల్లో అనుష మృతదేహం లభ్యం

కరీంనగర్‌టౌన్,ఫిబ్రవరి19(తెలంగాణ పత్రిక)



మండలం లలితాపూర్ గ్రామంలో ఒక విషాదకర సంఘటన చోటు చేసుకుంది. పోలవేణి అనుష కాకతీయ కెనాల్లో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. స్థానికులు,సీఐ తెలిపిన వివరాల ప్రకారం దేవంపల్లి గ్రామానికి చెందిన అనుషకు, లలితాపూర్ గ్రామానికి చెందిన పోలవేణి రాజుతో జూలై 2025 వివాహం జరిగగా వారు కలిసి నివసిస్తున్నారు. బుధవారం మధ్యాహ్నం సమయంలో అనూష తన పుట్టినిల్లు దేవంపల్లికి వచ్చింది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో బయటకు వెళ్ళిపోయింది. తన మొబైల్ కూడా ఇంట్లోనే వదిలి వెళ్ళింది. ఎంతకీ తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతకగా, సమీపంలోని కెనాల్ వద్ద ఆమె పాదరక్షలు కనిపించాయి. గాలింపు చర్యల అనంతరం, గురువారం రోజు రంగపేట శివారులోని కాకతీయ కెనాల్లో అనుష మృతదేహం లభ్యమైంది. సీఐ సంజీవ్ తెలిపిన వివరాల ప్రకారం, ఈ ఘటన పై ఇంకా పూరిసాయి పిర్యాదు అందాల్సి ఉంది అని అన్నారు.

# వ్యవసాయ రంగ బలోపేతానికి డీలర్లకు డిప్లమో శిక్షణ ప్రారంభం

సంగారెడ్డి ఫిబ్రవరి 19(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి......

వ్యవసాయ రంగంలో డీలర్ల సామర్థ్యవృద్ధి లక్ష్యంగా నిర్వహిస్తున్న “డిప్లమో ఇన్ అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ సర్వీస్ ఫర్ ఇన్‌పుట్ డీలర్స్” కార్యక్రమం గురువారం పాత డిఆర్డిఏ కార్యాలయంలో ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం అనేక పథకాలు, కార్యక్రమాలు అమలు చేస్తున్నదని తెలిపారు. వ్యవసాయ శాఖలో ఏఈవోలు, ఏవోలు వంటి సిబ్బంది ఉన్నప్పటికీ ప్రతి రైతు వరకు సమగ్ర అవగాహన చేరడానికి పారా ఎక్స్టెన్షన్ పర్సనల్ పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఇన్‌పుట్ డీలర్లు వ్యవసాయ రంగంలో కీలక సలహాదారులుగా వ్యవహరించగలరని, ఈ డిప్లమో కార్యక్రమం ద్వారా వారి పరిజ్ఞానం మరింత అభివృద్ధిచెందుతుందని అన్నారు. కార్యక్రమానికి స్వచ్ఛందంగా నమోదు చేసుకుని ముందుకు వచ్చిన డీలర్లను అభినందిస్తూ, 48 సెక్షన్లలో ట్రైనర్లు ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. అన్ని సెషన్లను క్రమంగా హాజరై, వినడంతో పాటు పరస్పర చర్చల ద్వారా మరింత జ్ఞానం సంపాదించుకోవాలని సూచించారు. రైతులకు నానో యూరియా వినియోగాన్ని ప్రోత్సహించడం, నానో వ్యవసాయ సాంకేతికతలను విస్తరించడం, కొత్త వంగడాలు, కొత్త పంట రకాలు, ఆయిల్ పామ్ వంటి ఉద్యాన పంటలపై సరైన అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. రైతులు తమ సందేహాల నివృత్తి కోసం




ముందుగా డీలర్లను సంప్రదిస్తారని, అందువల్ల ముందస్తు పరిజ్ఞానం కలిగి ఉండటం ద్వారా రైతులకు సముచిత సలహాలు, సూచనలు ఇవ్వగలరని అన్నారు. తద్వారా లాభదాయక పంటల సాగు వైపు రైతులను దారితీసే అవకాశం ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, డీలర్లు, ట్రైనర్లు మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి చందానగర్‌లో చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

- శివాజీ మహారాజ్ ధైర్యం, పరాక్రమం, స్వాభిమానానికి ప్రతీక. ఎంబీసీ చైర్మన్ జీరిపేటి జైపాల్
- వి జగదీశ్వర్ గౌడ్, పాల్గొనడంతో యువతలో దేశభక్తి జ్వాలలు రగిలించిన భారీ బైక్ ర్యాలీ
- సమాజంలో ఐక్యత, ధైర్యం, స్వాభిమానాన్ని పెంపొందించడమే ఇలాంటి జయంతి వేడుకల ప్రధాన ఉద్దేశం. కట్ల చంద్రశేఖర్ రెడ్డి

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఫిబ్రవరి 19, (తెలంగాణ పత్రిక)

శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని చందానగర్ డివిజన్ లో మహా వీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి కేంద్రంగా నిలిచిన పీజేఆర్ స్టేడియం ప్రాంగణం దేశభక్తి నినాదాలతో మార్మోగింది. ఈ వేడుకలను ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కట్ల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్, ఎంబీసీ చైర్మన్ జీరిపేటి జైపాల్ హాజరై వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఘన నివాళులు శివాజీ స్ఫూర్తి సందేశాలు కార్యక్రమ ప్రారంభంలో శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎంబీసీ చైర్మన్ జీరిపేటి జైపాల్, మాట్లాడుతూ శివాజీ మహారాజ్ ధైర్యం, పరాక్రమం, స్వాభిమానానికి ప్రతీకగా నిలిచారని, దేశ రక్షణ కోసం చేసిన త్యాగాలు తరతరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. యువతలో దేశభక్తి, ధర్మ పరిరక్షణ, న్యాయం కోసం పోరాట స్ఫూర్తి పెంపొందించడంలో శివాజీ మహారాజ్ జీవితం ఆదర్శమని జైపాల్, పేర్కొన్నారు.

భారీ బైక్ ర్యాలీతో నగరం మార్మోగింది

జయంతి వేడుకల్లో భాగంగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ముఖ్య అతిథి వి జగదీశ్వర్ గౌడ్,పాల్గొనడంతో. జై భవాని జై శివాజీ శివాజీ మహారాజ్ కి జై నినాదాలతో యువత ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. కాషాయ జెండాలతో, శివాజీ చిత్రాలతో అలంకరించిన వాహనాలు నగర వీధుల్లో ఆకర్షణీయంగా కనిపించాయి. ర్యాలీ మార్గమంతా ప్రజలు స్వాగతం పలుకుతూ హర్షధ్వానాలు చేశారు. స్థానిక ప్రజలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని దేశభక్తి భావనను చాటుకున్నారు. యువతకు స్ఫూర్తి సమాజానికి ఐక్యత ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కట్ల చంద్రశేఖర్ రెడ్డి, మాట్లాడుతూ సమాజంలో ఐక్యత, ధైర్యం, స్వాభిమానాన్ని పెంపొందించడమే




ఇలాంటి జయంతి వేడుకల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. శివాజీ మహారాజ్ చూపిన మార్గంలో నడిస్తే దేశం మరింత బలపడుతుందని, యువత సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు.

విస్తృతంగా పాల్గొన్న ప్రజలు

కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ఫ్లోర్ లీడర్ రఘుపతి రెడ్డీ, మాజీ కౌన్సిలర్ సునీత రెడ్డీ, సీనియర్ లీడర్లు ప్రభాకర్ రెడ్డి, అనిత రెడ్డీ, మహిపాల్, శ్రీదేవి,శాంత,జయ, మహిపాల్ యాదవ్, శ్రీహరి, సౌందర్య రాజన్, శివ, నర్సింగ్, మధు కుమార్,చంద్ర, రాజమౌళి, ఉదయ్ కిరణ్, విలమంచిలి, రవి,కిషోర్,కవిరాజ్, కే ఎస్ ఆర్ యువసేన సభ్యులు గుర్రపు శ్రీకాంత్, సాధి శ్రీకాంత్ రెడ్డి, మిరియాల కిషోర్, శివ, కొండ, ఆనంద్, లక్ష్మణ్, సుధాకర్, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన సంఘాలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శేరిలింగంపల్లి ప్రాంతంలో దేశభక్తి వాతావరణాన్ని నెలకొల్పిన ఈ వేడుకలు ప్రజల్లో విశేష స్పందన పొందాయి. శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రాంతంలో ఐక్యత, ఉత్సాహం,దేశభక్తి భావాలను మరింతగా పెంపొందించిందని పాల్గొన్నవారు తెలిపారు..

# జిల్లా కేంద్ర గ్రంథాలయానికి రేణుక చౌదరి రూ.10 లక్షల విరాళం

తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 19 కొత్తగూడెం ప్రతినిధి

కొత్తగూడెం జిల్లా కేంద్ర గ్రంథాలయ ప్రహరీ గోడ నిర్మాణం నిమిత్తం రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి రూ.10 లక్షలను విరాళాన్ని అందజేశారు చేశారు. గ్రంథాలయ అభివృద్ధి కోసం సహాయం కోరగా, ఆమె వెంటనే స్పందించి ఈ మొత్తాన్ని అందజేయడం పట్ల గ్రంథాలయ వర్గాలు కృతజ్ఞతలు తెలియజేశాయి. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు మాట్లాడుతూ విద్యాభివృద్ధి పట్ల ఉన్న ఆసక్తి, నిరుద్యోగ యువత మరియు విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తన వంతు బాధ్యతగా ఈ సహకారం అందించారని తెలిపారు. ప్రహరీ గోడ నిర్మాణం తో గ్రంథాలయానికి భద్రత పెరిగి, పాఠకులకు అనుకూల వాతావరణం ఏర్పడు తుందని పేర్కొన్నారు. అనంతరం కార్యదర్శి కే. కరుణ కుమారి హర్షం వ్యక్తం చేస్తూ రేణుకా చౌదరి ఉదారతకు కొత్తగూడెం ప్రజలు, పాఠకులు రుణపడి ఉంటారని చెప్పారు. ఈ కార్యక్రమం లో ఆఫీస్ ఇంచార్జ్ ఎం. నవీన్ కుమార్,



గ్రంథ పాలకురాలు జీ.మణి మృదుల,విద్యార్థినీ విద్యార్థులు కూడా ఈ సహాయంపై ఆనందం వ్యక్తం చేశారు.

# గీతంలో శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 19 తెలంగాణ పత్రిక



హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో గురువారం ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి సందర్భంగా, ప్రాంగణంలో నెలకొని ఉన్న ఆయన విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు. శివాజీ శాశ్వత వారసత్వాన్ని ప్రతిబింబించేలా సాగిన ఈ వేడుకలలో, ఆయనను భారతదేశపు గొప్ప యోధ రాజులు, దార్శనిక పాలకులలో ఒకరిగా గుర్తుచేసుకున్నారు. సైనిక నాయకత్వం మాత్రమే కాకుండా, ఆదర్శప్రాయమైన పరిపాలన, న్యాయం పట్ల నిబద్ధత, అన్ని వర్గాల పట్ల గౌరవానికి కూడా ఆయన ప్రసిద్ధి చెందారని కొనియాడారు. గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డి.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మతో కలిసి మరాఠా నాయకుడికి పుష్పగుచ్ఛాలు అర్పించారు. వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది కూడా ఈ సంస్మరణ కార్యక్రమంలో పాల్గొని, శివాజీ మహారాజ్ ధైర్యం, సుపరిపాలన, సామాజిక సామరస్యం యొక్క ఆదర్శాలను పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా, ఒక అధ్యాపకుడు, ఒక భద్రతాధికారి, ఒక విద్యార్థి ప్రతినిధి శివాజీ యొక్క అద్భుత విజయాలు, చారిత్రక సంఘటనలను వివరించారు. ముఖ్యంగా, శివాజీ మహారాజ్ వంశంతో ముడిపడి ఉందని నమ్ముతున్న మరాఠీ కుటుంబానికి చెందిన విద్యార్థి వక్త, ఆయన స్ఫూర్తిదాయకమైన జీవితం, విలువలపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. సమకాలీన సమాజంలో శివాజీ మహారాజ్ విలువల ఔచిత్యాన్ని విద్యార్థి లైఫ్ మేనేజర్, ఈ కార్యక్రమ సమన్వయకర్త ఫిజా అహ్మద్ వివరించారు. భారతదేశం అంతటా, అంతకు మించి తరాలకు స్ఫూర్తినిస్తూనే ఉన్న శివాజీ మహారాజ్ రూపొందించిన నాయకత్వం, సమగ్రత, ఐక్యత యొక్క ఆదర్శాలను నిలబెట్టడానికి పునరుద్ధరించిన ప్రతిజ్ఞతో వేడుక ముగిసింది.

## ముచర్లపల్లి గ్రామంలో ఘనంగా శివాజీ జయంతి వేడుకలు



ఊర్కొండ ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక)

నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలం ముచర్లపల్లి గ్రామంలో శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ వినితా ధర్మేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఛత్రపతి శివాజీ మహారాజు వీరత్వం, ధైర్యం, స్వరాజ్య స్థాపన దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందని అన్నారు. ఆయన చూపిన నాయకత్వ గుణాలు, ప్రజల పట్ల ఉన్న బాధ్యత మనందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. అలాగే ఉప సర్పంచ్ సాయి కిరణ్ రెడ్డి కూడా శివాజీ మహారాజు ఆశయాలను అనుసరించి గ్రామాభివృద్ధి కోసం ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ మహోత్సవంలో వార్డు సభ్యులు దాసరథ్, నితీష్, నాయకులు రాఘవేందర్ గౌడ్, శివారెడ్డి, లక్ష్మణ్, ఆంజనేయులు గౌడ్, శివేందర్ రెడ్డి, గణేష్, పురుషోత్తం, వినయ్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.శివాజీ మహారాజు ధైర్యసాహసాలు, దేశభక్తి, పరిపాలనా నైపుణ్యం మనందరికీ ఆదర్శప్రాయమని.గ్రామ ప్రజల ందరూ శివాజీ మహారాజు చిత్రపటానికి పూలమాలలు అర్పించి నివాళు లర్పించారు. యువత పెద్దఎత్తున పాల్గొని ఈ వేడుకలను మరింత భవ్యంగా నిర్వహించారు.

## నవ మహిళా సాధికార కేంద్రంలో మహిళలకు చెక్కుల పంపిణీ



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 19

నవ లిమిటెడ్ , పాల్వంచ సామాజిక కార్యక్రమాలలో భాగంగా ఏర్పాటు చేసిన నవ మహిళా సాధికార కేంద్రంలో తాటి ఆకుల కళాకృతులు విక్రయించడం ద్వారా రూ.87,641/-వచ్చిన నగదు చెక్కును వైస్ ప్రెసిడెంట్ & కంపెనీ సెక్రటరీ వి. ఎస్. ఎన్. రాజు చీఫ్ ఫైనాన్సియల్ ఆఫీసర్ బి. శ్రీనివాసరావు నవ గ్రూప్, మహిళలకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబం, సమాజం అభివృద్ధి చెందుతుంది. మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని ఆ కుటుంబం ఎప్పుడూ ఆనందమయంగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆముద విద్యార్థులు పాల్గొన్నారు.

## యువకులకు ఉపాధి అవకాశం 21న ఎంపీడీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలు

పత్రిక ప్రకటన

Date: 21-02-2026

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని నిరుద్యోగ **యువకులకు** తెలియచేయునది ప్రైవేటు రంగంలో PAYTM కంపెనీ నందు (40) ఉద్యోగాలను ఉపాధి కల్పనా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల **21/02/2026** అనగా **శనివారం** నాడు జాబ్ మేళ, **MPDO OFFICE** రామాలయం ఎదురుగ టాటుక్యాంపు నందు నిర్వహించబడుతుంది. కావున సదావకాశాన్ని 20 నుండి 40 సంవత్సరముల గల నిరుద్యోగ **యువకులు** సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధికల్పనశాఖాధికారి శ్రీ కొండపల్లి శ్రీరామ్ తెలియచేయుచున్నారు.

| S.No | Company Name | JOB ROLE | Qualification | Salary | Age | Eligibility Criteria & Work Location |
|---|---|---|---|---|---|---|
| 1 | PAYTM KOTHAGUDEM | Field Sales Executive | SSC, INTER, DEGREE | 18000 to 22000/- | 20-40 | Kothagudem, Palwancha, Yellandu, Bhadrachalam. |

కావున అభ్యర్థులు ఉదయం 10.00 గంటల నుంచే ఇంటర్వ్యూ కొరకు సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో వచ్చి తమ పేరు నమోదు చేసుకోగలరు . సంప్రదించవలసిన నెంబర్ HR Cell No:7660021945.

19/02/26
జిల్లా ఉపాధిఅధికారి
భద్రాద్రి కొత్తగూడెం

కొత్తగూడెం ఆర్సీ ఫిబ్రవరి 19( తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని నిరుద్యోగ యువకులకు ఉపాధి కల్పించేందుకు ఈ నెల 21న ప్రత్యేక నియామక ప్రక్రియ నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కార్యాలయం వెల్లడించింది. ప్రముఖ డిజిటల్ చెల్లింపుల సంస్థ పే టీ ఎం సంస్థ ఆధ్వర్యంలో మొత్తం 40 ఫీల్డ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు. ఈ నియామక కార్యక్రమం 21-02-2026 శనివారం ఉదయం 10.00 గంటల నుంచి కొత్తగూడెం ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో జరుగుతుంది. 20 నుంచి 40 సంవత్సరాల మధ్య వయస్సు గల అభ్యర్థులు హాజరు కావచ్చని అధికారులు తెలిపారు. అర్హతలు: SSC, ఇంటర్ లేదా డిగ్రీ పూర్తి చేసిన వారు దరఖాస్తు చేసుకోవచ్చు. జీతం: నెలకు రూ.18,000 నుండి రూ.22,000 వరకు. పని ప్రదేశాలు: కొత్తగూడెం, పాల్వంచ, యెల్లందు, భద్రాచలం ప్రాంతాలు. అభ్యర్థులు తమ బయోడేటా, విద్యార్హతల సర్టిఫికెట్లు మరియు ఆధార్ కార్డు ప్రతులతో ఇంటర్వ్యూకు హాజరు కావాలని సూచించారు. మరిన్ని వివరాలకు సెల్ నంబర్: 7660021945 ను సంప్రదించవచ్చు. జిల్లా ఉపాధి అధికారి అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

తెలంగాణ పత్రిక



## పలు పాఠశాలలో ఆరోగ్యం పరిశుభ్రత ప్రథమ చికిత్స పై అవగాహన సదస్సు




గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 19

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లోని నర్మాల రెసిడెన్షియల్ స్కూల్ దమ్మపేట మోడల్ స్కూల్ లలో ఎన్ఎస్ఎస్ క్యాంపు సందర్భంగా ప్రముఖ మానసిక వ్యాధి నిపుణులు డాక్టర్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో బాల బాలికలకు ఆరోగ్యం పరిశుభ్రత ప్రాథమిక చికిత్స కొరకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్సై సంతోష్ కుమార్ మాట్లాడుతూ మత్తు పదార్థాలు డ్రగ్స్ గంజాయి తీసుకొని విద్యార్థులు బానిసలు కాకూడదని అలాంటివారికి దూరంగా ఉండాలని అందరికీ సూచించారు ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ రమేష్ వైద్య సిబ్బంది వివిధ కళాశాలల ప్రిన్సిపాల్ లెక్చరర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవితం ఆదర్శప్రాయం

– ఎంఎల్ఏ గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 19 తెలంగాణ పత్రిక

మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శివాజీ మహారాజ్ 396వ జయంతిని పురస్కరించుకొని.. పటాన్చెరు మండలం భానూరు గ్రామంలో, ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని ఐనోలు గ్రామాలలో శివాజీ మహారాజ్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివాజీ తన పరిపాలనలో లౌకికవాదానికి పెద్దపీట వేశారని గుర్తు చేశారు. శివాజీ అనుసరించిన పరిపాలన విధానాలు, వ్యక్తిత్వం నేటి తరానికి ఆదర్శప్రాయమని అన్నారు. భవిష్యత్ తరాలకు శివాజీ ఆదర్శాలను అందించాలన్న లక్ష్యంతో నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ గ్రామాలు, పట్టణాల పరిధిలో సొంత నిధులతో విగ్రహాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, శంకర్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, రాజి రెడ్డి, శివాజీ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పరీక్షల దృష్ట్యా చదువుపై పూర్తి ఏకాగ్రత పెట్టాలి : జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

సంగారెడ్డి ఫిబ్రవరి 19(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....



పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు చదువుపై పూర్తి దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సూచించారు. గురువారం కలెక్టర్ పుల్కల్ మండలం గొంగ్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు సింగూర్ మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. గొంగ్లూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో తరగతి గదులు, వాష్ రూములు, పాఠశాల ఆవరణ, తదితరాలను పరిశీలించారు. విద్యార్థులతో మమేకమై మధ్యాహ్న భోజనం పై ఆరా తీశారు. భోజనం నాణ్యత, మెనూ వివరాలను తెలుసుకున్నారు. పదవ తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడిన కలెక్టర్, రోజువారీ స్పెషల్ క్లాసులు నిర్వహిస్తున్నారా, స్నాక్స్ అందిస్తున్నారా అని ప్రశ్నించగా, విద్యార్థులు తరగతులు సక్రమంగా జరుగుతున్నాయని, స్నాక్స్ ఇస్తున్నారని తెలిపారు. పరీక్షలు సమీపిస్తున్నం దున సమయాన్ని సద్వినియోగం చేసుకొని క్రమశిక్షణతో చదివి మంచి ఫలితాలు సాధించాలని హితవు పలికారు. పాఠశాలలోని మరుగుదొడ్లను పరిశీలించిన కలెక్టర్, శుభ్రత లోపంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతిరోజు మరుగుదొడ్లు శుభ్రం చేయాలని, నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సింగూర్ గ్రామంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులను పలకరించి పాఠ్యాంశాల పురోగతిపై ప్రశ్నించారు. సిలబస్ పూర్తిచేసి, పునరావృతం ద్వారా మెరుగైన ప్రతిభ కనబర్చాలని సూచించారు. ఉన్నత లక్ష్యాలు పెట్టుకొని చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని ప్రోత్సహించారు. అనంతరం బస్వాపూర్ గ్రామ శివారులో నిర్మాణంలో ఉన్న "యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల" పనుల పురోగతిని పరిశీలించారు. పనులను వేగవంతం చేయడంతో పాటు నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలనిసంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట తహసీల్దార్, పంచాయతీ సెక్రటరీ, పోలీస్ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ నగర అభివృద్ధికి బిఆర్ఎస్ పార్టీయే శ్రీరామ రక్షా

– మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్



కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక)

కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులతో కలిసి మీడియా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ కేంద్రమంత్రి బండి సంజయ్ తన ఎంపీ పదవికి రాజీనామా చేసి ప్రజాక్షేత్రంలో ఎన్నికలకు రావాలని ఎవరి బలం ఏంటో తేల్చుకుందాం అని సవాల్ విసిరారు. బిజెపి పార్టీ ప్రజలకు మాయ మాటలు చెప్పి మేయర్ పీఠం దక్కించుకుందని మాయ మాటలు చెప్పి గద్దెనెక్కడం కాదు నగరాన్ని అభివృద్ధి చేయాలని, నగరాన్ని శాంతియుతంగా ఉండేలా కృషి చేయాలని అబద్దాలను మాని నగరాన్ని అభివృద్ధి చేస్తుందనే ఆశిస్తున్నామన్నారు.గత మా బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నగరాన్ని అభివృద్ధి చేసిన విషయాన్ని ఘంటాపతంగా చెప్పగలమన్నారు. మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో కరీంనగర్ నగరం అభివృద్ధి చెందిందని, ఈ విషయమై ఎవరితోనైనా చర్చకు సిద్ధమైన అన్నారు. పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడిన పొలిటికల్ రిటైర్మెంట్ అయిన వ్యక్తి గుగ్గిలపు రమేష్ నగరపాలక సంస్థలో మేయర్ డిప్యూటీ మేయర్ పదవి తనకు రాలేదని అసహనానికి గురై ఎవరిని ఏమనాలో తెలియక గంగుల కమలాకర్ పై విమర్శలు చేశారని, ఆయన తాగి పడుకుని లేచిసరికి నగరపాలక సంస్థ ఎన్నికలు పూర్తయ్యాయని మధ్యమత్తులో ఉండి ఏం మాట్లాడుతున్నారో ఎవరిని విమర్శిస్తున్నారో తనకే తెలియడం లేదన్నారు. గుగ్గిళ్ళపు రమేష్ అనే వ్యక్తి ప్రజలకు తెలిశాడంటే అది గంగుల కమలాకర్ పెట్టిన బిక్ష అన్నారు. గుగ్గిళ్ళ రమేష్ నివసిస్తున్న ఇల్లు కూడా గంగుల కమలాకర్ కట్టిచ్చిందేనని ప్రజలకు తెలుసు అన్నారు. ఒక కార్పొరేటర్ గా గెలుస్తున్నావంటే దానికి కారణం గంగుల కమలాకర్ అన్న విషయం ప్రజలందరికీ తెలుసునని పేర్కొన్నారు. గంగుల కమలాకర్ వెంట ఉండి గంగుల కమలాకర్ పై అసత్యపు ఆరోపణలు చేస్తేనే నిన్ను పార్టీ నుండి వెళ్లగొట్టిన విషయం ప్రజలకు తెలుసు అన్నారు. నువ్వే ఒక పెద్ద గుట్కా మాఫియా వ్యక్తి అని అందుకే నీకు మేయర్ కానీ డిప్యూటీ మేయర్ కానీ పదవి బిజెపి పార్టీ కట్టబెట్టలేదనే విషయాన్ని నువ్వు గుర్తెరగాలన్నారు. గంగుల కమలాకర్ ద్వారానే నగర అభివృద్ధి జరిగిందని జరుగుతుందని పేర్కొన్నారు. రానున్న ఎన్నికలతో పాటు, మరోమారు కూడా గంగుల కమలాకర్ విజయం సాధిస్తారని తెలిపారు. రాష్ట్రాన్ని సాధించడంలో కీలకపాత్ర పోషించిన విద్యార్థి నాయకులుగా మాకు ప్రశ్నించే హక్కుతో మాట్లాడుతున్నామన్నారు కేంద్రమంత్రి బండి సంజయ్ తన ఎంపీకి రాజీనామా చేసి ఎన్నికలకు రావాలని మేము మా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ను రాజీనామా చేసి ఎన్నికల క్షేత్రంలో నిలబెడతామని ప్రజాక్షేత్రంలో ఎవరు గెలుస్తారో తేల్చుకుందాం అని సవాల్ విసిరారు. బిజెపి పార్టీ పాలకవర్గం ఏర్పడి రెండు రోజులైనా కాలేదని.. అప్పుడే విధ్వంసకర మాటలు బిజెపి నాయకులు మాట్లాడుతున్నారని.. ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే విధంగా రెచ్చగొట్టే విధంగా వాక్యాలు చేయడమేంటని ప్రశ్నించారు. విధ్వంసకర పాలనను సాగనీయమని ఎప్పటికప్పుడు అడ్డుకుంటామని హెచ్చరించారు. గత బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో నగరం అభివృద్ధి చెందలేదని పలికే వ్యక్తులు అప్పుడు మా పార్టీలో ఉన్నటువంటి మేయర్ సునీల్ రావు తమ పార్టీలో చేర్చుకొని డిప్యూటీ మేయర్ పదవి కట్టబెట్టారని మరి అప్పుడు జరగని అభివృద్ధి ఇప్పుడేం జరుగుతుందని బిజెపి పార్టీ నాయకులను ప్రశ్నించారు. గంగుల కమలాకర్ తయారుచేసిన నాయకులే గంగుల దగ్గర ఉన్నప్పుడు అన్ని రకాల అభివృద్ధి చెంది తనను వదిలేసి వెళ్లి వేరే పార్టీల నాయకుల కాళ్లు మొక్కుతున్నారని విమర్శించారు. కరీంనగర్లో గంగులను అడ్డుకునే దమ్ముందా అని అన్ని పార్టీలకు సవాల్ విసిరారు. కరీంనగర్ నగర అభివృద్ధిపై ఎప్పటికప్పుడు ప్రశ్నించే గొంతుగా గంగుల కమలాకర్ ప్రజల మధ్యలో ఉంటారని పేర్కొన్నారు. కరీంనగర్ నగర అభివృద్ధికి బిఆర్ఎస్ పార్టీయే శ్రీరామ రక్షా అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధినాయకత్వం కేసీఆర్ ను కాని కెటీఆర్ ను గంగుల కమలాకర్ ను గాని, వినోద్ కుమార్ ను వ్యక్తిగతంగా విమర్శిస్తే ఊరుకునేది లేదని.. విమర్శించిన వారి ఇళ్లపై దాడులు చేస్తామని హెచ్చరించారు. మాఫియా తో లింకులు ఉన్న గుగ్గిల రమేష్ ను బిజెపి పార్టీలో చేర్చుకోవడంతో కేంద్ర మంత్రి బండి సంజయ్ ఇమేజ్ దెబ్బతింటుందని విషయాన్ని గుర్తెరగాలన్నారు. కరీంనగర్ లో కాంగ్రెస్ కతం అయిపోయిందని బిజెపి అబద్దపు హామీలతో గద్దెనెక్కిందని విమర్శించారు. కరీంనగర్ నగర అభివృద్ధి కుంటు పడితే ఊరుకునేది లేదని టిఆర్ఎస్ పార్టీ సైనికులుగా పోరాడుతామని హెచ్చరించారు. ఇంకొకసారి గంగులను విమర్శిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పొన్నం అనిల్ కుమార్ గౌడ్ తో పాటు..మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు , శాతవాహన యూనివర్సిటీ బిఆర్ఎస్వి అధ్యక్షులు చుక్క శ్రీనివాస్ , ఆరే రవి గౌడ్ , వివిధ అనుబంధ సంఘాల నగర అధ్యక్షులు మీర్ షౌకత్ అలీ , దీకొండ కులదీప్ వర్మ, బొంకూరి మోహన్ , గంగాధర చందు , బొనకుర్తి సాయి , వడ్లకొండ పర్శరాం, గుర్రం మహేందర్ , సొన్నాయిల దినేష్ ,అన్వేష్ , విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫెర్టిలైజర్ యాప్ సేవలు రైతులు వినియోగించుకోవాలి

– జిల్లాలో ఎరువులకు కొరత లేదు
– ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
– తంగళ్ళపల్లిలోని ఫెర్టిలైజర్ షాపులో తనిఖీ



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 19, తెలంగాణ పత్రిక

రైతులు ఎరువుల కోసం పడే ఇబ్బందులు దూరం చేసేందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన ఫెర్టిలైజర్ యాప్ సేవలు వినియోగించుకోవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. తంగళ్ళపల్లిలోని గ్రోమోర్ ఎరువుల షాప్ లో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఫెర్టిలైజర్ యాప్ ద్వారా ఎందరు రైతులు ఎరువులు బుకింగ్ చేసుకున్నారు? ఎందరు తీసుకువెళ్లారో ఆరా తీసి.. రిజిస్టర్లు పరిశీలించారు. యాప్ ద్వారా ఎరువులు కొనుగోలు చేసిన రైతుల వివరాలను రిజిస్టర్లలో తనిఖీ చేశారు. షాప్ లో నిన్న రాత్రి స్టాక్ వివరాలు, ఈ రోజు ఉదయం స్టాక్ వివరాలు పరిశీలించారు. అలాగే గోడౌన్ లో ప్రస్తుతం ఉన్న ఎరువుల నిలువలను అక్కడ ఉన్న సిబ్బందితో లెక్కింపజేసి సరి చూసారు. అనంతరం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లా డుతూ.. రాష్ట్ర వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రూపొందించిన ఫెర్టిలైజర్ యాప్ రైతులు డౌన్ లోడ్ చేసుకోవాలని, దాని ద్వారానే ఎరువులు బుకింగ్ చేసుకోవాలని స్పష్టం చేశారు. అన్ని ఫెర్టిలైజర్ షాప్ లు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల వద్ద వద్ద రైతులకు సహాయం అందించేందుకు హెల్ప్ డెస్క్, ఒక సహాయకుడు ఉంటారని పేర్కొన్నారు. జిల్లాలోని రైతులందరూ యాప్‌లో యూరియా బుక్ చేసుకుని తీసుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు నిత్యం తమ పరిధిలోని అన్ని ఎరువుల షాపుల్లో తనిఖీ చేయాలని సూచించారు. యాప్ డౌన్ లోడ్, బుకింగ్ విషయంలో రైతులకు అందుబాటులో ఉండి.. సేవలు అందించాలని ఆదేశించారు. జిల్లాలో ఈ నెల 1 వ తేదీ నుంచి ఈరోజు వరకు 92 వేల 735 సంచుల యూరియా వచ్చిందని, యాప్ ద్వారా జిల్లాలోని 84 వేల 68 మంది రైతులు ఎరువుల కోసం బుకింగ్ చేసుకున్నారని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు. 79 వేల 948 మంది కొనుగోలు చేయగా, ఇంకా 11వేల 694 నిలువ ఉందని, 740 మంది రైతులు యూరియా కోసం బుకింగ్ చేసుకుని ఇంకా తీసుకువెళ్ల లేదని వివరించారు. జిల్లాలో ఎరువులకు కొరత లేదని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్పష్టం చేశారు. పరిశీలనలో ఏడీఏ ప్రదీప్, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు తదితరులు ఉన్నారు.

# గీతంలో ప్రయోగాల రూపకల్పన పై కార్యశాల



పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 19 తెలంగాణ పత్రిక

'జేఎంపీ సాఫ్ట్ వేర్ ను ఉపయోగించి ప్రయోగాల రూపకల్పన (డీవోఈ), గణాంక ఆప్టిమైజేషన్' అనే అంశంపై గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో గురువారం ఒకరోజు కార్యశాలను నిర్వహించారు. 'డిజైన్ ద్వారా నాణ్యత (క్యూబీడీ): ఫార్మాస్యూటికల్ పరిశోధనలో ప్రయోగాల రూపకల్పనను సమగ్రపరచడం' అనే అంశంపై రెండు రోజుల పాటు (ఫిబ్రవరి 20–21) నిర్వహించిన సదస్సుకు సన్నాహకంగా దీనిని ఏర్పాటు చేశారు. జేఎంపీ సాంకేతికతను ఉపయోగించి ఫార్మాస్యూటికల్ పరిశోధనలో డీవోఈ, గణాంక ఆప్టిమైజేషన్ టెక్నిక్ లను వర్తింపజేయడంపై ఆచరణాత్మక విధానాలపై కార్యశాల దృష్టి సారించింది. ప్రత్యక్ష ప్రదర్శనలు, కేస్ స్టడీల ద్వారా ప్రయోగాత్మక రూపకల్పన, డేటా విశ్లేషణ, సాక్ష్యం ఆధారిత నిర్ణయం తీసుకోవడంలో పాల్గొన్నవారులోతైన అవగాహనను ఏర్పరచుకున్నారు. జేఎంపీ అకడమిక్ -ఇండియా అధిపతి మురళీధరన్ ఆనందమూర్తి ఈ కార్యశాలలో ప్రధాన వక్తగా పాల్గొన్నారు. బలమైన ఔషధ పరిశోధన కోసం సమర్థవంతమైన, క్రమబద్ధమైన ప్రయోగాలను నొక్కి చెప్పే స్క్రీనింగ్, ఆప్టిమైజేషన్ డిజైన్లు, ఫార్ములేషన్, మిక్స్ చర్ డిజైన్లు, కస్టమ్ డిజైన్ స్ట్రాటజీలు, క్యూబీడీ సూత్రాలు వంటి కీలక భావనలను ఆయన పరిచయం చేశారు. స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ ప్రారంభోపన్యాసం చేయగా, డాక్టర్ పవన్ కుమార్ చింతమనేని తన స్వాగత ప్రసంగంలో వర్క్ షాపు లక్ష్యాలను వివరించారు. డాక్టర్ పూజా మిట్టల్ వందన సమర్పణ చేయగా, ఇందులో పాల్గొన్న వారందరికీ ప్రశంసా పత్రాలను అందజేయడంతో ఈ కార్యశాల విజయవంతంగా ముగిసింది.

# ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

కొడిమ్యాల, ఫిబ్రవరి 19(తెలంగాణ పత్రిక.ప్రతినిధి).

కొడిమ్యాల మండల కేంద్రంలో గురువారం రోజున ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలను స్థానిక శివాజీ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి స్వీట్ల పంపిణి చేశారు. ఇట్టి కార్యక్రమానికి కొడిమ్యాల మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి హాజరై శివాజీ పతాక ఆవిష్కరణ చేసి హిందు సమాజ శ్రేయస్సుకోసం శివాజీ మహారాజ్ చేసిన సేవలను కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ గుర్రం నర్సయ్య, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు కొండూరి రాజేష్, శివాజీ యూత్ గౌరవ అధ్యక్షులు ఏనుగు నర్సింహారెడ్డి, వార్డు సభ్యులు నర్సింగరావు, చిలువేరి శ్రీనివాస్, నార్ల సాయి, శివాజీ యూత్ నాయకులు నిజాం నవీన్, రాజిరెడ్డి, అభిషేక్ రెడ్డి, రాజు లలిత్, నాయకులు చిలువేరి నారాయణ,



జమల్పూరి రాజేందర్, గుర్రం ప్రవీణ్, మంద శ్రీను, రంజిత్, నగేష్, నిఖిల్, సన్నీ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల కో-ఎడ్యుకేషన్ గద్వాల ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన విద్యార్థులకు అభినందనలు వెల్లువ

- ఉద్యోగాలు పొందిన పూర్వ విద్యార్థులను స్ఫూర్తిగా తీసుకోవాలి
- ఇంటర్మీడియట్ విద్యాధికారి శ్రీ.యం.హృదయ రాజు

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)19/02/26

ప్రభుత్వ జూనియర్ కళాశాల కో- ఎడ్యుకేషన్ గద్వాల మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులు.నా.రాజేష్ 2009-2011 కె. ప్రసాద్ 2010-2012, కే గోపాల్ 2011-2013 డి. మల్లికార్జున్ 2011-2013 కె.మురళి 2015-2017 కే జ్యోతి 2017-2019 ఎం వైష్ణవి 2010-2020 కే నరేష్ 2018-2020లు ప్రభుత్వ ఉద్యోగాలు ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ప్రభుత్వ జనరల్ హాస్పిటల్లో ల్యాబ్ టెక్నీషియన్స్ గా ఉద్యోగాలు పొందిన సందర్భంగా ఈరోజు ప్రభుత్వ జూనియర్ కళాశాల గద్వాలలో ఇంటర్మీడియట్ విద్యాధికారి శ్రీ యం హృదయ రాజ్ సార్ కళాశాల ప్రధానాచార్యులు శ్రీ వీరన్న సార్ విద్యార్థులను ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యాధికారి శ్రీ ఎం . హృదయ రాజు సార్ మాట్లాడుతూ విద్యార్థులు ఒకేషనల్ కోర్స్ పారామెడికల్ పూర్తి చేసి ప్రభుత్వ ఉద్యోగాలు పొందడం చాలా గర్వంగా ఉంది మరియు సంతోషంగా ఉందని పారామెడికల్ అధ్యాపకులు శ్రీమతి శిరీష మేడం శ్రీ వీరేశం సార్ గారిని ప్రిన్సిపల్ గారిని అభినందించి వీరిని




స్ఫూర్తిని పొంది విద్యార్థులు అందరూ చక్కగా ఉద్యోగాలు పొంది స్థిరపడాలని కోరినారు. ఈ సందర్భంగా ఉద్యోగం పొందిన విద్యార్థులు అధ్యాపకులకు మరియు శ్రీయం హృదయ రాజు సార్ గారికి, ప్రిన్సిపాల్ గారికి మిఠాయిలు పంచడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీమతి శిరీష మేడంని శ్రీ వీరేశం సార్ గారిని ఘనంగా విద్యార్థులు సత్కరించారు ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు గండి చెరువు శేఖర్ బోరవెల్లి పవన్ కుమార్ ఆంగ్ల అధ్యాపకులు చిదిరి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# ఎస్బిఐ సర్కిల్లో ఘనంగా సాగిన ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలు





- బైక్ ర్యాలీతో కాషాయవనంగా మారిన వీణవంక

వీణవంక ప్రతినిధి, ఫిబ్రవరి19( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల కేంద్రంలో ఎస్బిఐ సర్కిల్లో ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. గురువారం ఎస్బిఐ సర్కిల్లో ఛత్రపతి శివాజీ చిత్రపటం ఏర్పాటు చేసి తిలకం దిద్ది, పూల మాలలతో అలంకరించి , ఛత్రపతి శివాజీ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాషాయ జెండాను ఆవిష్కరించారు. వీణవంక గ్రామ నాయకులు, వివిధ పార్టీ నాయకులు, యువకులు ఉత్సవాలలో పాల్గొని టెంకాయ కొట్టి, ఛత్రపతి శివాజీ ని జయంతి ఉత్సవాలను టపాసులు పేలుస్తూ,ఘనంగా జరుపుకున్నారు. ఉత్సవాల్లో భాగంగా ఎస్బిఐ సర్కిల్ నుండి బస్టాండ్, టెంపుల్ వరకు డీజే పాటలతో బైక్ ర్యాలీగా వెళ్తూ గ్రామంలో కాషాయవనంగా మారింది. ఉత్సవాల్లో 150 మంది యువకులు బైకులతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ఉత్సవాలలో గ్రామ సర్పంచ్ దాసారపు సరోజన-రాజేంద్రప్రసాద్, మాజీ సర్పంచ్ చిన్నాల ఐలయ్య యాదవ్, మాజీ ఉపసర్పంచ్ భానుచందర్, వార్డు మెంబర్లు శ్రీకాంత్, బిక్షపతి, బిజెపి మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్, వైశ్య సంఘం నాయకులు రామిడి శ్రీధర్, అల్లెంకి రవి, అల్లెంకి సాంబమూర్తి, మాజీ ప్రజాప్రతినిధులు,యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విప్ ధిక్కరణ.. కౌన్సిలర్ అభ్యర్థిత్వం రద్దు చేయాలని ఫిర్యాదు

పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 19 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మండలం ఇస్నాపూర్ మున్సిపాలిటీలో రాజకీయ పరిణామాలు మరింత వేడెక్కాయి. మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలకు ముందే పార్టీ జారీ చేసిన విప్‌ను ధిక్కరించిన 8వ వార్డు కౌన్సిలర్ పట్లోళ్ల మాధవిరెడ్డి అభ్యర్థిత్వాన్ని రద్దు చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి జిల్లా ఎన్నికల అధికారికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. చైర్మన్ ఎన్నిక సందర్భంగా కాంగ్రెస్ కౌన్సిలర్లకు జారీ చేసిన విప్‌కు విరుద్ధంగా బీఆర్ఎస్‌కు చెందిన మోతె సుమలతకు మాధవిరెడ్డి మద్దతు ఇచ్చారని ఆమె లేఖలో పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకుల ప్రలోభాలకు లోనై పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా వ్యవహరించారని ఆరోపించారు. అంతేకాకుండా బీఆర్ఎస్ మద్దతుతోనే మాధవిరెడ్డి మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పదవిని పొందారని తెలిపారు. ఎన్నికకు ముందు చట్టబద్ధంగా జారీ చేసిన విప్‌ను ధిక్కరించారని, ఇందుకు సంబంధించి తగిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని నిర్మలా జగ్గారెడ్డి వివరించారు. పార్టీ విధానాలకు విరుద్ధంగా, చట్టవిరుద్ధంగా వ్యవహరించిన



కౌన్సిలర్‌పై చర్యలు తీసుకొని ఆమె అభ్యర్థిత్వాన్ని రద్దు చేయాలని జిల్లా ఎన్నికల అధికారిని ప్రత్యేకంగా కోరారు.

# మాతా శిశు ఆసుపత్రిలో సదరం శిబిరం పరిశీలించిన అదనపు కలెక్టర్

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 19



మాతా శిశు ఆసుపత్రిలో నిర్వహిస్తున్న కంటి సదరం శిబిరాన్ని జగిత్యాల అదనపు కలెక్టర్ రాజా గౌడ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రఘువరన్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా మాతా శిశు ఆసుపత్రి బ్లాక్‌లోని ఓపి వార్డులు, వ్యాక్సిన్ వార్డులు, ఓపి రిజిస్ట్రేషన్ విభాగం, ఫార్మసీ విభాగం మరియు ల్యాబ్ విభాగాన్ని సందర్శించి, రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, సదుపాయాలను సమగ్రంగా పరిశీలించారు.అదేవిధంగా పాత ఆసుపత్రి భవనంలో కొనసాగుతున్న సదరం పునరుద్ధరణ పనులను కూడా పరిశీలించి, పనుల నాణ్యత, వేగాన్ని మరింత మెరుగు పరచాలని కాంట్రాక్టర్లకు పలు సూచనలు చేశారు.రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై వారు సంతృప్తి వ్యక్తం చేస్తూ, సేవలను మరింత సమర్థవంతంగా మెరుగుపరచాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మాతా శిశు ఆసుపత్రి పరిపాలనా అధికారి వేణుకొండల్ రెడ్డి, ఆర్ ఎం ఓలు డా. మహేష్ రావు, డా. శ్రీపతి, డా. విజయ్ కుమార్ రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# హిమ్మత్ నగర్ లో ఘనంగా సాగిన ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు..



వీణవంక ప్రతినిధి, ఫిబ్రవరి 19 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం హిమ్మత్‌నగర్ గ్రామంలో శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ 396 వ జయంతి సందర్భంగా ఆరే సంక్షేమ సంఘం అధ్యక్షులు మోర్తాల రఘువరన్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శివాజీ సేవలను గుర్తు చేసుకుంటూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శివాజీ జయంతి అధికారికంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు మాజీ సర్పంచ్ లకోట రాజవీరు, లాడే సంపత్ రావు, మోర్తాల బాపురావు,రావుసల రాజు, లడే వీరన్న, రాజేశ్వర్ రావు,గ్రామ ఉప సర్పంచ్ శ్రీనివాస్, వార్డు సభ్యులు రవుసాల వినోద, వెంకన్న, బొంతల రవి, చిలువేరు స్వప్న, వివో అధ్యక్షురాలు రజిత, యూత్ నాయకులు అజయ్, కార్తీక్, తిరుపతి, రాకేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుని కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలిచిన పదవ తరగతి మిత్రబృందం...

- జడ్.పి.హెచ్.ఎస్ వీణవంక 2003 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థులు..




వీణవంక ప్రతినిధి, ఫిబ్రవరి 19 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం శ్రీరాములపేట గ్రామానికి చెందిన కొల్లూరి రవి ఇటీవల అనారోగ్యంతో మరణించగా, వారి కుటుంబానికి అండగా మేము ఉన్నాం అంటూ ఎస్ఎస్సి 2003 బ్యాచ్ పూర్వ విద్యార్థులు వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ 40,500లను సేకరించి వారి కుటుంబానికి అందించి ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కోమల్ రెడ్డి,సురేష్,శ్రీకాంత్,స్వామి,రత్నాకర్ రెడ్డి(పెద్ద),రాజిరెడ్డి,రత్నాకర్ రెడ్డి (చిన్న), సంతాజి, సరిత, రజిత తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# మున్సిపల్ పట్టాభిషేక మహోత్సవం

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)19/02/26



గౌరవ మున్సిపల్ ఛైర్మన్ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీ సి.ఎం. సురేష్ వేద పండితుల పూర్ణకుంభ స్వాగతం మరియు ప్రత్యేక పూజల మధ్య బాధ్యతల స్వీకరణ. మున్సిపల్ కమిషనర్ సైదులు , మేనేజర్ అశోక్ రెడ్డి మరియు మున్సిపల్ సిబ్బంది సమక్షంలో జరిగిన ఈ అద్భుత పట్టాభిషేక మహోత్సవం ఎంతో కన్నుల పండుగగా సాగింది. వైస్ ఛైర్మన్ మాల నరసింహులు గారితో కలిసి మీరు బాధ్యతలు చేపట్టడం పట్ల అభిమానులు, కార్యకర్తలు ఎంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. మీ నాయకత్వంలో మన మున్సిపాలిటీ మరింత అభివృద్ధి పథంలో పయనించాలని ఆకాంక్షిస్తూ.. మీకు మరోసారి అభినందనలు జన నీరాజనం: కార్యకర్తలు, అభిమానుల కోలా హలం మధ్య వైభవంగా సాగిన బాధ్యతల స్వీకరణ. మీ నాయకత్వంలో మన పట్టణం మరింత అభివృద్ధి చెందాలని, ప్రజలందరికీ మెరుగైన సేవలు అందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నమని పెద్దలు , ప్రజలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ వార్డుల కౌన్సిలర్ లు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# టీఎంసీ కుటుంబానికి పరిహారం చెక్కును అందించిన ఇంచార్జి కలెక్టర్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 19, తెలంగాణ పత్రిక



పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ కింద టౌన్ మిషన్ కో ఆర్డినేటర్(టీఎంసీ) చంటి రాజమణి మరణించగా, బాధిత కుటుంబానికి స్రీ నిధి క్రెడిట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ నుంచి మంజూరైన పరిహారం చెక్కును ఇంచార్జి కలెక్టర్ గరిమఅగ్రవాల్ గురువారం అందజేశారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ కింద టౌన్ మిషన్ కో ఆర్డినేటర్(టీఎంసీ) చంటి రాజమణి సిరిసిల్ల మున్సిపల్ లో పని చేశారు. అక్టోబర్ 2024లో మరణించారు. దీంతో స్రీ నిధి క్రెడిట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ నుంచి రూ. 1,50,000 విలువైన పరిహారం చెక్కు మంజూరు కాగా, రాజమణి కుటుంబ సభ్యులకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అందజేశారు.కార్యక్రమంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఏఓ మీర్జా ఫసహత్ అలీ బేగ్, స్రీ నిధి రీజినల్ మేనేజర్ భూ కైలాస్ తదితరులు ఉన్నారు.

## పెంటకుర్దు గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించుకున్నారు...



తెలంగాణ పత్రిక బోధన మండలం. ఫిబ్రవరి 19..

నిజాంబాద్ జిల్లా బోధన్. మండలంలోని పెంటఖుర్ద్ గ్రామంలో చత్రపతి శివాజీ జయంతిని చాలా ఘనంగా జరుపుకున్నారు గ్రామ మాజీ సర్పంచ్ వీరన్న పటేల్ చిట్టెప్పు సంఘ అధ్యక్షుడు శివ సాయి పటేల్ గారి ఆధ్వర్యంలో ఈరోజు పెంటకూర్దు గ్రామంలో గ్రామ పెద్దలు మరియు సర్పంచ్ గైని వెంకటేష్ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని చత్రపతి శివాజీ జయంతి కార్యక్రమాన్ని చాలా ఘనంగా నిర్వహించుకున్నారు. చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి కార్యక్రమంలో గ్రామంలోని యువకులు పెద్దలు పెంటకోర్దు గ్రామంలో శివాజీ మహారాజ్ జయంతి చాలా ఘనంగా జరుపుకున్నారుద

## చత్రపతి శివాజీ మహారాజ్ జన్మదిన వేడుకలు



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 19, తెలంగాణ పత్రిక

రామ్ రహీం లోకల్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఆటో యూనియన్ అధ్యక్షులు మహబూబ్ అలీ మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ జన్మదిన వేడుకలను ఆటో డ్రైవర్లందరూ ఆనందోత్సవాలతో సంతోషంగా పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు మహబూబ్ అలీ, ఖాజా మియా, అశు వెంకటేష్, ఉస్మాన్, శంకర్, శ్రీనివాసచారి, ముస్తాక్, అక్బర్, అఖిల్, జాంగిర్, అజ్జు, బురాన్, చందు, చౌకత్, హరి సింగ్, చన్ పాషా, లక్ష్మయ్య, అశోక్, షబ్బీర్, కాజా, అజ్జు, శివ, అన్వర్ పాల్గొన్నారు.

## ఐజ మున్సిపల్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్లకు సన్మానించిన ప్రైవేట్ స్కూల్ యజమాన్యం



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)19/02/26

ఐజ: మున్సిపల్ చైర్మన్ గా మరియు వైస్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా, నేడు మున్సిపల్ కార్యాలయంలో వారిని ఐజ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల సంఘం టిఆర్ యూపిఎంఎ,ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ శ్రీ సి.ఎం. సురేష్ గారిని మరియు వైస్ చైర్మన్ మాల నరసింహులు గారిని యూనియన్ సభ్యులు పుష్పగుచ్ఛాలతో అభినందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. పట్టణ అభివృద్ధిలో మరియు విద్యా వ్యవస్థ బలోపేతంలో తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐజ ప్రైవేట్ స్కూల్స్ యూనియన్ నాయకులు మరియు ఇతర సభ్యులు పాల్గొని నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

## ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి ఘనంగా నిర్వహించారు

తెలంగాణ పత్రిక : ఫిబ్రవరి 19, బోధన్ మండలం:



బోధన్ మండలం కల్దుర్కి గ్రామంలో జనని యూత్ సొసైటీ ఆద్వర్యంలో ఘనంగా ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి,ధ్వజ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిధులుగా పిట్ల కృష్ణ మహారాజ్,జిల్లా దేవాలయాల పరిరక్షణ సమితి అధ్యక్షులు ప్రసాద్ పటేల్,మహారాష్ట్ర భజరంగ్ దల్ ఉపాధ్యక్షులు గజానన్ పటేల్ ,ప్రముఖ వక్త జిల్లా ధర్మ జాగరణ-టోలి ఉమేష్ దాండేగావ్ కార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రతి ఒక్కరు ఛత్రపతి శివాజీ మహరాజ్ ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.అనంతరం చిన్న మామది గ్రామంలో చత్రపతి శివాజీ జయంతి కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్తులు యువకులు ఏకం కావాలని గ్రామంలో చత్రపతి శివాజీ విగ్రహాన్ని ప్రతిష్టించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నరేందర్ రెడ్డి ఉప సర్పంచ్ జ్యోతి శంకర్ గ్రామ పెద్దలు ప్రకాష్ పటేల్ ,నాన పటేల్, శ్రీనివాస్, గంగాధర్, బాబు, జనని యూత్ సభ్యులు అశోక్,బాలు, రాము,సతీష్, మహేష్, శివ తదితరులు పాల్గొనడం జరిగింది.

# మహిళా రిజర్వేషన్లను గౌరవించాలి

- మహిళలను రాజ్యాధికారంలో భాగస్వామ్యం చేయాలి
- కార్పొరేషన్ లో గెలిచిన మహిళలకు పూర్తి స్వేచ్ఛను ఇవ్వాలి
- ప్రగతి శీల మహిళా సంఘం రాష్ట్ర నాయకురాలు కోడిపుంజుల లక్ష్మి.

గోదావరిఖని,ఫిబ్రవరి 19(తెలంగాణ పత్రిక ప్రతినిధి ).

ఇటీవల రామగుండం కార్పొరేషన్ ఎన్నికల్లో గెలిచిన మహిళా సోదరీమణులందరికీ ప్రగతిశీల మహిళా సంఘం అభినందనలు తెలియజేసారు. మహిళా సోదరీ మణులంతా రాజ్యాధికారంలో సమాన భాగాన్ని పొందే దాకా ముందు వరసలో నిలవాలని మహిళలు దేనిలోనూ తక్కువ కాదని నిరూపించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. అదే దిశలో మహిళా రిజర్వేషన్లలో గెలుపొందిన స్థానాల్లో వారి కంటే వారి కుటుంబ సభ్యుల ఆర్భాటం, అధికార పెత్తనం, వారే గెలిచాం అనే పద్ధతిలో వ్యవహరిస్తున్నారు. ఈ పద్ధతి మహిళలను అవమానపరచడమే అవుతుంది. గెలిచిన స్థానాల్లో మహిళలకు పూర్తి స్వేచ్ఛను ఇవ్వాలి. వారి అధికారాలలో కుటుంబ సభ్యుల పెత్తనాన్ని లేకుండా ఉండే విధంగా ప్రభుత్వం కూడా చర్యలు తీసుకోవాలి. గెలిచిన మహిళలను కేవలం సంతకాలకే పరిమితం చేయకుండా వారిని అన్ని రంగాల్లో ప్రోత్సహించే విధంగా ప్రభుత్వం కృషి చేయాలి.ఒక కార్పొరేటర్ తన బాధ్యతలను తన కుటుంబ సభ్యులతో చేయించడం లేదా వారు అధికారిక పనుల్లో జోక్యం చేసుకోవడం చట్టరీత్యా నేరం మరియు అది అధికార దుర్వినియోగం కిందికి వస్తుంది. అని కార్పొరేటర్లు ప్రజా ప్రతినిధులుగా రాజ్యాంగబద్ధమైన ప్రమాణ స్వీకారం చేసారు . వారి అధికారాలను కేవలం వారే వినియోగించాలి వారి బంధువులకు (భర్త, భార్య లేదా పిల్లలు) ఆ అధికారాలు బదిలీ కావు. ప్రవర్తనా నియమావళి మున్సిపల్ చట్టాలు మరియు సర్వీస్ రూల్స్ ప్రకారం, ప్రజా ప్రతినిధులు తమ స్థానాన్ని ఉపయోగించి తమ కుటుంబ సభ్యులకు లబ్ధి చేకూర్చడం, కుటుంబ సభ్యులు అధికారిక పత్రాలపై సంతకాలు చేయడం, అధికారులకు ఆదేశాలు జారీ చేయడం లేదా నిధులను దారి మళ్లించడం వంటివి చేస్తే, సదరు కార్పొరేటర్‌పై అనర్హత వేటు వేయాలి . బంధువులకు ప్రభుత్వ పథకాలు పనులు అక్రమంగా కట్టబెట్టడం



వంటివి వెలుగులోకి వస్తే తెలంగాణ మున్సిపాలిటీల చట్టం, 2019 వంటి చట్టాల ప్రకారం, అధికారిక విధుల్లో బయటి వ్యక్తుల (కుటుంబ సభ్యులతో సహా) జోక్యం ఉంటే సదరు కార్పొరేటర్ పదవిని కోల్పోయే అవకాశం ఉంటుంది. ఈ విషయాలలో మున్సిపల్ నూతన పాలకవర్గం దృష్టి పెట్టాలని, మహిళలకు స్వేచ్ఛనిచ్చి ప్రోత్సహించాలని, గెలిచిన మహిళా స్థానాల్లో కుటుంబ సభ్యుల జోక్యం లేకుండా చూడాలని విజ్ఞప్తి చేసారు

# బోధన్ మున్సిపల్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకారం తూము పద్మజా శరత్ రెడ్డి

తెలంగాణ పత్రిక ప్రేస్ రిపోర్టర్ మోహన్ . బోధన్ మండలం. ఫిబ్రవరి. 19..

నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని ఈరోజు మున్సిపల్ చైర్మన్ రెండవసారి బాధ్యతలు స్వీకరించిన పద్మజా శరత్ రెడ్డి. బోధన్ ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికీ కృతజ్ఞతలు తెలిపారు ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటానని కౌన్సిలర్ల తో కలిసి కలిసి ఉంటూ పట్టణ అభివృద్ధికోసం పాటుపడతానని పద్మాజా శరత్ మాట్లాడారు. అలాగే వైస్ చైర్మన్ ఇలియాస్ అలీ బాధ్యతలు స్వీకరించడం జరిగింది బోధన్ పట్టణంలో ఎటువంటి సమస్యలు వచ్చినా వార్డు కౌన్సిలర్లకి ఆగస్టు తీసుకొస్తే తను తప్పకుండా సమస్య పరిష్కారం చేస్తానని అలాగే ఇప్పుడు వచ్చే రంజాన్ మాసం సందర్భంగా బోధన్ పట్టణంలో చెత్తాచెదారం ఎక్కడ ఏమి లేకుండా మున్సిపల్ సిబ్బందితో చేయించి ఎప్పటికప్పుడు తన వంతు బాధ్యతగా రంజాన్‌లో ఎటువంటి



సమస్య వచ్చిన నేను పరిష్కరిస్తానని ఆమె మాట్లాడడం జరిగింది అలాగే మున్సిపల్ కౌన్సిలర్లు ఆమె పుష్పగుచ్ఛం ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ మహరాజ్ 396 వ జయంతి వేడుకలు





- జై శివాజీ, జై భవానీ నినాదాలతో మార్మోగిన శేరిలింగంపల్లి
- మియాపూర్ న్యూ కాలనీ శివాలయం వద్ద నుండి తారా నగర్ తుల్జాభవాని ఆలయం వద్ద వరకు నిర్వహించిన ర్యాలీనీ జెండా ఊపి ప్రారంభించడం జరిగింది.

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఫిబ్రవరి 19, (తెలంగాణ పత్రిక)

శివాజీ మహరాజ్ స్పూర్తి తో ధర్మ మార్గంలో నడుస్తూ, దేశభక్తి తో, మన దేశాన్ని ప్రపంచానికి విశ్వగురువు గా మార్చడానికి ప్రతి భారత పౌరుడు కృషి చేయాలి.బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్. ఛత్రపతి శివాజీ మహరాజ్ 396 వ జయంతి ఉత్సవాలలో భాగంగా మియాపూర్ డివిజన్ న్యూ కాలనీ శివాలయం వద్ద నుండి తారా నగర్ తుల్జాభవాని ఆలయం వద్ద వరకు నిర్వహించిన ర్యాలీ లో భారీ సంఖ్యలో విచ్చేసిన కుల , మత ప్రాంతాల కతీతంగా భారీ సంఖ్యలో విచ్చేసిన బంధువులందరితో కలిసి పాల్గొన్న బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ రోజు మనం 396 వ జయంతి ఉత్సవాలు జరుపుకుంటుంది కేవలం పుట్టిన రోజుల కాదని, హైందవ స్వరాజ్యం కోసం ధర్మ రక్షణ ప్రతిజ్ఞ చేసిన ఒక ధీరుడి విజయోత్సవమని అన్నారు, శివాజీ మహరాజ్ మనకు ఎల్లప్పుడూ స్ఫూర్తి ప్రదాతేనని,350 ఏళ్ల క్రితం మన దేవాలయాలను కూల్చివేస్తుంటే, వాటిని పునర్నిర్మించి ధర్మాన్ని నిలబెట్టిన ఘనత మన శివాజీదని, నేడు మన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు కాశీ విశ్వనాథ్ ధామ్ నుండి అయోధ్య రామమందిరం వరకు చేస్తున్నది అదే ధర్మ రక్షణ కార్యమని, శివాజీ మహరాజ్ గెరిల్లా యుద్ధ తంత్రంతో మెరుపుదాడులతో శత్రువుల గుండెల్లో నిద్రపోయారని, అదే స్పూర్తి తో నేడు మన ప్రభుత్వం అదే పద్ధతిలో సర్జికల్ స్ట్రైక్స్ ద్వారా శత్రువులకు అదే శివాజీ మార్గంలో బుద్ధి చెబుతోందని తెలిపారు, శివాజీ మహరాజ్ అంటే భారత నౌకాదళ పితామహుడని, 2022, 23 లో మన భారత నౌకాదళ కొత్త పతాకంలో శివాజీ మహరాజ్ ముద్రను చేర్చి, బానిసత్వ చిహ్నాలను తొలగించిన ఘనత మన మోదీ గారిది, బీజేపీ ప్రభుత్వానిదే అని మనం గర్వంగా చెప్పుకోవాలని, శివాజీ మహరాజ్ కేవలం ఒక ప్రాంతానికో, ఒక కులానికో పరిమితం కాదని, ఆయన హైందవ స్వరాజ్యం అంటే అది భారత స్వప్నం. విదేశీ శక్తుల ముందు తలవంచని ఆ ధైర్యం మన రక్తంలో ఉండాలన్నారు, మనమంతా ఆయన చూపిన ధర్మ మార్గంలో నడుస్తూ మన దేశాన్ని విశ్వ గురువు గా మార్చడానికి మన ప్రధాని మోదీ గారిలా అంకితభావంతో పనిచేయాలని, భారత పౌరులుగా దేశ భక్తితో , దేశం కోసం జీవించి ఒక గొప్ప సమాజాన్ని నిర్మించడం అనే శివాజీ మహరాజ్ సిద్ధాంతాలను పాటిస్తూ ఆయన చూపిన మార్గంలో మనమందరం నడవాలని కోరుకుంటున్నానన్నారు,ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, డివిజన్, వివిధ మోర్చల నాయకులు, కార్యకర్తలు అభిమానులు, విశ్వ హిందూ పరిషత్, భజరంగ్ దళ్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు..

# కడ వరకు కమ్యూనిస్టుగా బతికిన ధరావత్ రామ్మూర్తి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు

మోతె , పిబ్రవరి 19 తెలంగాణ పత్రిక



సిపిఎం పార్టీ సభ్యులు ధరావత్ రామ్మూర్తి మరణం సిపిఎం పార్టీకి తీరని లోటు అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు. గురువారం మండల పరిధిలోని బురకచర్ల గ్రామానికి చెందిన ధరావత్ రామ్మూర్తి(55) గురువారం గుండెపోటుతో మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని సందర్శించి భౌతిక కాయంపై అరుణ పతాకాన్ని కప్పి నివాళి అర్పించారు. అనంతరం జరిగిన సంతాప సభలో ఆయన మాట్లాడుతూ నిరుపేద గిరిజన కుటుంబానికి చెందిన ధరావత్ రామ్మూర్తి ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తూ గ్రామంలో పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని అన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా కడదాకా ఎర్రజెండా కోసం పనిచేసిన గొప్ప నాయకుడు రామ్మూర్తి అన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో గ్రామంలో చేసిన ఇళ్ల స్థలాల పోరాటంలో రామ్మూర్తి పాత్ర మరవలేనిది అన్నారు. పార్టీ పట్ల అచంచలమైన విశ్వాసం కలిగిన నాయకుడు రామ్మూర్తి అన్నారు. నీతికి, నిజాయితీకి మారుపేరుగా నిలిచాడని , ఆయన మరణం గ్రామ సిపిఎం పార్టీకి తీరని లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు. రామ్మూర్తి ఆశయ సాధనకై ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ కార్యదర్శి కొండ భాస్కర్ , సిపిఎం మండల కమిటీ సభ్యులు కక్కిరేణి సత్యనారాయణ , సిపిఎం గ్రామ సహాయ కార్యదర్శి చెరుకు శ్రీను ,నాయకులు కొండా రాములు , పల్లె మరియమ్మ , ములకలపల్లి అశోక్ , మక్కా అచ్చయ్య , రామచంద్రు , వాడగల సామ్రాజ్యం , సాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పొన్నాలపల్లెలో పండగను తలపించిన చత్రపతి శివాజీ విగ్రహ ఆవిష్కరణ

- హాజరైన రాష్ట్ర జిల్లా నాయకత్వం
- గ్రామ అభివృద్ధియే జీవిత లక్ష్యం.. సర్పంచ్ పొన్నాల మహేష్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 19



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం పొన్నాలపల్లి గ్రామంలో గురువారం రోజున చత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి పురస్కరించుకొని నూతన విగ్రహ ఆవిష్కరణ స్థానిక సర్పంచ్ పొన్నాల మహేష్, రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య, జిల్లా అధ్యక్షులు, బొప్పా దేవయ్య, బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ఆధ్వర్యంలో విగ్రహ ఆవిష్కరణ చేశారు పొన్నలపల్లె గ్రామంలో పండగ వాతావరణం సంతరించుకుంది ఎక్కడ చూసినా చత్రపతి శివాజీ మహారాజ్ జై అంటూ నినాదాలు అందిస్తూ పెద్ద ఎత్తున గ్రామంలో టపాకాయలు కాల్చారు ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ హిందూ ధర్మాన్ని కాపాడేందుకు జీవితాన్ని అంకితం చేసినటువంటి గొప్ప వ్యక్తి చత్రపతి శివాజీ మొగల్ సామ్రాజ్యం యొక్క రాజులకు వ్యతిరేకంగా హిందూ ఔన్నత్యాన్ని పెంచే క్రమంలో తన జీవితాన్ని అంకితం చేసినటువంటి వీరుడు సూరడు చత్రపతి శివాజీ మహారాజ్ ఆయన విగ్రహాన్ని పొన్నాలపల్లె లో ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉందని ధర్మాన్ని రక్షించే ఒక యోధుడు చత్రపతి శివాజీ అని కొనియాడారు, సర్పంచ్ మహేష్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి అందరు సహకారం ఉండాలని పొన్నాలపల్లి చిన్న గ్రామమైన ఐక్యంగా ఉంటామని దీనికి అందరి సహకారం ఉంచాలని కోరారు, ఈ కార్యక్రమంలో జాతీయ రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య, జిల్లా మున్నూరు కాపు అధ్యక్షులు బొప్పా దేవయ్య రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కూర సురేష్, బిజెపి జిల్లా అధ్యక్షులు, రెడ్డబోయిన గోపి, ఎంపీడీవో రాజేందర్ ఏపీవో అరుణ, మాజీ జెడ్పిటిసి మల్లుగారి నర్సా గౌడ్, మునురు కాపు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రం మల్లయ్య, దమ్మన్నపేట సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి బిజెపి మండలాధ్యక్షుడు కోడె రమేష్ ఎల్లారెడ్డిపేట మున్నూరు కాపు మాజీ మండల అధ్యక్షులు నంది కిషన్ పెద్ద బోనాల మున్నూరు కాపు అధ్యక్షులు తోట శంకర్, వివిధ గ్రామాల ఉప సర్పంచ్లు వార్డ్ మెంబర్లు పొన్నాలపల్లి గ్రామ ప్రజలతో పాటు పొరుగు గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఏకలవ్య ఎరుకల సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం

సదాశివపేట,ఫిబ్రవరి 19, (తెలంగాణ పత్రిక )




సదాశివపేట పట్టణంలో ఏకలవ్య ఎరుకల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సదాశివపేట మున్సిపల్ వైస్ చైర్మన్ హెచ్. రేణుక చిరంజీవి (చిరు) గారిని, శివపురి కాలనీ రెండో వార్డు కౌన్సిలర్‌గా ఎన్నికైన ఎరుకల నర్సింలు ని సంఘం నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిరంజీవి గారు, నర్సింలు గారు హాజరై, సంఘ సభ్యుల అభినందనలు స్వీకరించారు. వీరి నాయకత్వంలో జరిగిన ఈ సన్మాన కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగింది. కార్యక్రమంలో రాష్ట్ర ఎరుకల సంఘం ప్రధాన కార్యదర్శి మల్లాపురం గోపాల్ , సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఏ. విట్టల్ గారు, జిల్లా ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు ఏ. రాములు , ఏకలవ్య ఎరుకల సంఘం సదాశివపేట మండల అధ్యక్షులు సాయిలు , కోశాధికారి మానయ్య పాల్గొన్నారు. అలాగే మల్లాపురం బాలరాజు, దుర్గయ్య, మహేష్, విష్ణు, మండ్లపురం ప్రవీణ్, మల్లాపురం విక్రమ్, సూరారం నర్సింలు, ప్రదీప్, సంగపూర్ జగన్, మునిపల్లి ఆంజనేయులు, రమేష్ తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సామాజిక ఐక్యతకు, ప్రజాసేవకు కృషి చేస్తున్న నాయకులను సత్కరించడం అభినందనీయమని వక్తలు పేర్కొన్నారు.

# మల్లారం గ్రామంలో ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి

తెలంగాణ పత్రిక: ఫిబ్రవరి 19 వర్ని మండలం :



వర్ని మండలం మల్లారం గ్రామంలో శివాజీ మహారాజ్ 396వ జయంతి పురస్కరించుకొని అల్ ఇండియా బంజారా సేవా సంఘం ఆద్వర్యంలో శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుక కు ముఖ్య అతిధులుగా గ్రామ సర్పంచ్ మాడ లక్ష్మన్, ఉప సర్పంచ్ కేతావత్ బీమా, అల్ ఇండియా బంజారా సేవా సంఘం ప్రధాన కార్యదర్శి బాధ్యనాయక్, జిల్లా ఉపాధ్యకులు కేతావత్ రమేష్ ,మండలం వర్కింగ్ ప్రసిడెంట్ కేతావత్ కిరణ్, పలువురు పలమాలవేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ, ఛత్రపతి శివాజీ మహారాజ్ ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. శివాజీ మహారాజ్ ధైర్యం, పరాక్రమం, పరిపాలనా దక్షత, సాహసస్ఫూర్తి నేటి యువతకు ఆదర్శమని . దేశాభివృద్ధికి కృషి చేయాలని. పిలుపునిచ్చారు 1630 సంవత్సరంలో ఫిబ్రవరి 19న మహారాష్ట్రలో జన్మించిన శివాజీ, స్వరాజ్య స్థాపన కోసం ఎన్నో యుద్ధాలు చేసి గొప్ప రాజ్యాన్ని నిర్మించారు. మొఘల్ సామ్రాజ్యానికి ఎదురు నిలిచి స్వతంత్ర హిందవ సామ్రాజ్యాన్ని నిర్మించిన శివాజీ మహారాజ్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని వక్తలు తెలిపారు. సైనిక వ్యూహాలు, కోటల నిర్మాణం, ప్రజాహిత పరిపాలనలో ఆయన చూపిన ప్రతిభను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాడ లక్ష్మన్, ఉప సర్పంచ్ కేతావత్ బీమా,అల్ ఇండియా బంజారా శక్తిపిట్ ప్రధాన కార్యదర్శి బాధ్యనాయక్ , అల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా ఉపాధ్యకులు కేతావత్ రమేష్, మండలం వర్కింగ్ ప్రసిడెంట్ కేతావత్ కిరణ్, కేతావత్ దేవిసింగ్, బాలకృష్ణ గౌడ్, సురేష్ గౌడ్,కేతావత్ ప్రకాష్,దిలరీ బాబు,భాను, మాడ శ్రీనివాస్, కేతావత్ సవాయి బాలు మాడ చిట్టి సోమ జగన్, దిలరీ అర్జున్ గ్రామ ప్రజలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కర్రెగుట్టలో భారీ ఎన్‌కౌంటర్ ఐదుగురు మావోయిస్టులు మృతి





- 'ఆపరేషన్ కగార్2'లో భద్రతా బలగాల కూంబింగ్ ఉధృతి

వెంకటాపూర్, ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక):

ములుగు జిల్లా సరిహద్దు అటవీ ప్రాంతంలోని కర్రెగుట్టలో గురువారం తెల్లవారుజామున భద్రతా బలగాలు మరియు మావోయిస్టుల మధ్య జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు మావోయిస్టులు మృతి చెందినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. మృతుల్లో మావోయిస్టు అగ్ర నాయకత్వానికి చెందిన కీలక సభ్యులు ఉన్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తెలంగాణఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతంలోని దట్టమైన కర్రెగుట్ట అడవుల్లో గత కొన్ని రోజులుగా కేంద్ర, రాష్ట్ర భద్రతా బలగాలు సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్ కగార్2 లో భాగంగా విస్తృత స్థాయిలో కూంబింగ్ చర్యలు కొనసాగుతున్నాయి. మావోయిస్టు అగ్ర నేతలను లక్ష్యంగా చేసుకొని ఈ ప్రత్యేక ఆపరేషన్‌ను నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఆపరేషన్‌లో సుమారు ఐదు వేల మంది Central Reserve Police Force సిబ్బంది పాల్గొంటుండగా, రాష్ట్ర పోలీసు బలగాలు కూడా సహకరిస్తున్నాయి. అటవీ ప్రాంతాల్లో మావోయిస్టుల కదలికలపై నిఘా పెంచుతూ భద్రతా బలగాలు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపడుతున్నారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతం అత్యంత దట్టమైన అటవీ ప్రాంతం కావడంతో భద్రతా బలగాలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నాయి. ఘటనాస్థలంలో భారీగా ఆయుధాలు, మందుగుండు సామగ్రి స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. మృతదేహాలను స్వాధీనం చేసుకొని గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోంది. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన "నక్సల్ రహిత భారత్" లక్ష్యంలో భాగంగా ఈ ఆపరేషన్‌ను వేగవంతం చేసినట్లు భద్రతా వర్గాలు పేర్కొన్నాయి. కేంద్ర హోంమంత్రి అమిత్ షా నిర్దేశించిన మార్చి 31, 2026 గడువు సమీపిస్తున్న నేపథ్యంలో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో కూంబింగ్ చర్యలు మరింత ఉధృతం కానున్నాయి. ఈ ఘటనతో పరిసర ప్రాంతాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనగా, స్థానిక గ్రామాల్లో అప్రమత్త చర్యలు చేపట్టారు. పరిస్థితిని ఉన్నతాధికారులు పర్యవేక్షిస్తూ తదుపరి వ్యూహరచనపై దృష్టి సారించినట్లు సమాచారం.

# బహుజన చక్రవర్తి ఛత్రపతి శివాజీ మహారాజ్

- బహుజన్ సమాజ్ పార్టీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జి బంగరిగళ్ళ మహేందర్



ఆదిభట్ల సర్కిల్ ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక):

బహుజన చక్రవర్తి ఛత్రపతి శివాజీ మహారాజ్ అని బహుజన్ సమాజ్ పార్టీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జి బంగరిగళ్ళ మహేందర్ అన్నారు. గురువారం పూర్వ తుర్కయాంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షులు పట్నం రమేష్ కురుమ అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహుజన వీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ 396 వ జయంతి కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఇన్ చార్జి బంగరిగళ్ళ మహేందర్ ముఖ్య అతిథిగా పాల్గొని శివాజీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బంగరిగళ్ళ మహేందర్ మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ బహుజన యుద్ధవీరుడు విశ్వజనీన నాయకుడు ఆయన ఒక కులానికి మతానికో పరిమితం చేయడం ఆయన గొప్పతనాన్ని తగ్గించడమే అవుతుంది అన్నారు.రాజ్యాధికారం అనేది ఎవరికి పుట్టుకతో రాదు అది కష్టపడే తత్వానికి త్యాగాలకు ధైర్య సాహసాలకు బహుమానం అని శివాజీ మహారాజ్ కాంక్షించారు.ముత్తాత సాహూజీ మహారాజ్ నీ స్పూర్తిగా తీసుకొని తన రాజ్యంలో ప్రజలందరికీ సమాన హక్కులను వాటాలను కల్పించారు.వ్యవసాయాన్ని ప్రోత్సహించారు మహిళల స్వశక్తిని కాంక్షించారు ఆయనను స్పూర్తిగా తీసుకొని భారత యువత అసమానతలు లేని ఆధునిక భారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి వద్దిగల్ల బాబు,పూర్వ తుర్కయంజల్ మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు లపంగి రాజు,ప్రధాన కార్యదర్శి మల్లెల రఘు,కోశాధికారి చెక్క రంజిత్ కుమార్,కార్యదర్శి నెమలి సత్యనారాయణ కృష్ణ స్థానికులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఏత్తోండ టాక్లీ గ్రామాలలో రక్తదాన శిబిరాలు

- చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని




కోటగిరి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 19.

కోటగిరి ఉమ్మడి మండలంలోని ఏత్తోండ టాక్లీ గ్రామాలలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని గ్రామ సర్పంచులు మగిరే పద్మావతి సాయికిరణ్ శ్వేతా సూర్యకాంత్ నవసేన యూత్ నాయకులు ఆయన చిత్ర పటానికి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. లైన్స్ క్లబ్ ఆఫ్ కోటగిరి నిజామాబాద్ ఇండియన్ రెడ్ క్రాస్ సహకారంతో ఏత్తోండ నవసేన యూత్ యువకుల ఆధ్వర్యంలో 20 యూనిట్లు, టాక్లీ గ్రామంలో 6 యూనిట్లు రక్తదానాన్ని అంద జేశారు. బోధన్ లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ శిబిరంలో పదిమందికి మూతి బిందు ఉన్నట్లుగా గుర్తించారు.ఈ కార్యక్రమంలో మగిరే పద్మావతి సాయికిరణ్ ఉప సర్పంచ్ కాంబ్లే సురేఖ జ్యోతిపాల్ జీవన్ రావు శివాజీ పండరి ప్రకాష్ నవసేన యూత్ అధ్యక్షులు శ్యామ్ జగదీష్ కళ్యాణ్ రెడ్ క్రాస్ జిల్లా నాయకులు గోగినేని హనుమంతరావు మండల అధ్యక్షులు హంగార్గ వెంకటేశం లైన్స్ క్లబ్ కంటి వైద్యులు అజయ్ క్యాంప్ ఇంచార్జి హనుమంత రావు గ్రామపంచాయతీ సిబ్బంది రాజేశ్వరి లలిత యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

- ముఖ్యఅతిథిగా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 19 తెలంగాణ పత్రిక



రామంతపూర్‌లో శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడినవి. ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ తో కలిసి బండారు శ్రీవాణి వెంకట్రావు పాల్గొన్నారు ఈ సందర్భంగా బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ దేశభక్తి, ధైర్యసాహసాలు, ప్రజాహిత పరిపాలనతో భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. ఆయన ఆశయాలు యువతకు స్ఫూర్తి దాయకమని పేర్కొన్నారు. అంతకు ముందు జరిగిన కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ బేతి సుభాష్ రెడ్డి కార్యక్రమంలో భాగంగా శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానికులు, యువత పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో శివాజీ యూత్ అసోసియేషన్ వ్యవస్థాపన అధ్యక్షులు తిందేరు హనుమంతరావు అసోసియేషన్ సభ్యులు ప్రజా ప్రతినిధులు, కాలనీ వాసులు యువత పాల్గొన్నారు.

## హిందువుల ఆశాదీపం ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి



భిక్కనూరు ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

భిక్కనూరు మండల కేంద్రంలో భరతజాతి ముద్దుబిడ్డ... హిందువుల ఆశాదీపం చత్రపతి శివాజీ జయంతి వేడుకలను శ్రీరామ దండు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు,ఈ క్రమంలో తునికి వేణు మాట్లాడుతూ పరా క్రమానికి ప్రతీక మరాఠాల ఆశాదీపం చత్రపతి శివాజీ మహారాజ్ ధర్మస్థాపన కోసం సామ్రాజ్యం నిర్మించిన యోధుడు హిందూ సామ్రాజ్యాన్ని నిర్మించిన భరతమాత వీరపుత్రుడు చత్రపతి శివాజీ ఆవీరు పుత్రుడి జన్మదినం యువతరానికి తరతరాలకు పౌరుషాన్ని రగిలించి ఆయన జీవితం ఎంతోమందికి ఆదర్శం, భారతదేశ చరిత్రలో చత్రపతి శివాజీ పేరు వింటేనే హిందువుల్లో ఏనలేని ఉత్సవం పొంగుతుంది,శివాజీకి తల్లి చిన్నతనంలోనే ఉగ్గుపాలతో పౌరుషం నేర్పింది"నిన్ను కన్నది దేశం కోసం పోరాడటానికి హిందూ ధర్మాన్ని కాపాడడానికి"అని జిజియా బాయ్ చిన్నతనంలో శివాజీకి నూరిపోసింది అని పేర్కొన్నారు, ఈ క్రమంలో శ్రీరామ దండు ప్రతినిధులు చల్ల లక్ష్మణ్,గొల్ల రమేష్ యాదవ్,బోడ నరేష్, దేవుని భరత్ రాజ్,సరస్వతి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీగంగామాత శివపార్వతుల కళ్యాణ మహోత్సవం



రాయికల్ ఫిబ్రవరి 19(తెలంగాణ ప్రతిక):

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం రాయికల్ చెర్ల కొండాపూర్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ గంగామాత శివపార్వతుల కళ్యాణం మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఆలయ నుండి విగ్రహాల మంగళ వాయిద్యాలతో కళ్యాణ మండపంలోకీ తీసుకవచ్చి, వేదిక పై అలంకరించి బ్రహ్మణోత్తములు గణపవరపు మల్లికార్జున , ధూపం శివప్రసాద్ వేద మంత్రాల సాక్షిగా భక్తుల కోలాహలం మద్య కళ్యాణం ఘనంగా నిర్వహించారు.అనంతరం వేలాది భక్తులు స్వామి వారి అన్న ప్రసాదాలు స్వీకరించారు. మున్సిపల్ చైర్మన్ కట్కం రవిందర్ ,వైస్ చైర్మన్ తురగ సౌజన్యలు అమ్మవారి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు .ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ దేవుని నారాయణ, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు తోపారపు రవింధర్,పల్లి కొండ పోచయ్య ఉట్నూరి రమేష్ ,కల్లేడ రంజిత్ ,చిట్యాల సురేష్ కౌన్సిలర్ లు కల్లెడ ధర్మపురి ,కునారపు మానస ,తోపరపు ప్రాశాంతి ,మేముల మౌనిక భూక్య రాకేష్ నాయక్ , పుర్రె శ్రీధర్, పల్లి కొండ గంగాధర్, నాయకులు శ్రీధర్ రెడ్డి, భూమేష్ ,ఆశన్న,సురేష్,రాము తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ 396 జయంతి వేడుకలు



ముధోల్: 19ఫిబ్రవరి(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్లో గురువారం అరే మరాఠా సంఘం ఆధ్వర్యం లో ఛత్రపతి శివాజి మహారాజ్ 396వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందు గా ఆరే మరాఠాల సంఘభవనం లో చత్రపతి శివాజీ చిత్ర పటా నికి పూజలు నిర్వహించి నివా ళులర్పించారు. దీంతో మండ ల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా శోభాయాత్రను డీజే పాటలపై యువకులు నృత్యా లు చేశారు.శోభాయాత్రలో అశ్వాల నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. హిందూ స్వ రాజ్యం కోసం పోరాడిన సాహ స వీరుడని కొనియాడారు. ఆయనకు ధర్మంపట్ల ఉన్న నిబద్ధత నేటి యువకులు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.ముధోల్ సీఐ రవీంద ర్ నాయక్, ఎస్సై బిట్ల పెర్సిస్ ఆధ్వర్యంలో గట్టి పోలీసు బం దో బస్తును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మరాఠా సంఘ నాయకులు, హిందూ వాహిని, దళిత సంఘాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మైనారిటీలకు సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట సంక్షేమ పథకాలతో చేయూత





- ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 19 తెలంగాణ పత్రిక

రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ముస్లిం మైనారిటీలకు పెద్దపీట వేస్తున్నట్లుగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలతో చేయూత అందిస్తూ ఉపాధి కల్పిస్తున్నట్టుగా చెప్పారు. మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను మంత్రి మొహమ్మద్ అజారుద్దీన్ ప్రభుత్వం సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ ప్రారంభించారని తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన ముస్లిం ఫకీర్ / దూదేకుల ఇతర బలహీన ముస్లిం మైనారిటీలు 5 గురికి మోపెడ్(ఈ-బైక్)లను, "ఇందిరమ్మ మైనారిటీ మహిళ యోజన పథకం" కింద 35 మంది మైనారిటీ మహిళలకు రూ.50 వేల చొప్పున 100 శాతం సబ్సిడీ కింద చెక్కులను గురువారం పరమేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు ఇదే కాకుండా "ఇందిరమ్మ మైనారిటీ మహిళ శక్తి" పథకం కింద మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లు, మైనారిటీ యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ప్రారంభం కోసం వర్క్ ఆర్డర్ల జారీ, తదితర సంక్షేమ పథకాలను కూడా కొత్తగా రాష్ట్రంలో అమలు చేస్తున్నట్టుగా ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి చెప్పారు.

ఉప్పల్ నియోజకవర్గంలోని లబ్ధిదారుల వివరాలు

మోపెడ్ (ఈ- బైక్)ల లబ్ధిదారులు మొహమ్మద్ అబ్దుల్ ఖలీద్, వేలుపునొరి ఖదీర్ బాషా, మిద్దె దూదేకుల హుస్సేన్, మొహమ్మద్ యాసిన్, పసుపుల మహబూబ్ సుభాని.

ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన పథకం లబ్ధిదారులు రూ.50 వెళ్ళు ఆర్థిక సహాయం:

అయేషా బేగం, షేక్ రసూల్ బి, ఖాదర్ బి, సాఫీగా, రేష్మా బేగం, ఎం డి ముంతాజ్ బేగం, నజమీం బేగం, నజీమ్ సుల్తానా, నసీం బేగం, షాహీ, సైడ్ నూర్ జహాన్, తెలబటి చిన్న కాసిం బి, జరీనా బేగం, షబానా బేగం, కౌసర్ ఫాతిమా, వేలుపురి కాసిం బి , పోతుగంటి పీరంబై , మహమ్మద్ ఫహీమ్ బేగం. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అకిటి ఆగం రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, ముల్కపల్లి రాజేష్ ముదిరాజ్,విట్టల్ నాయక్, శ్రీనివాస్ యాదవ్ , సర్ఫరాజ్, వంశీ, ఆఫ్జల్ భాయ్ , అన్వార్, ఫహీమ్, హుస్సేన్త నాగూరు బాషా, అల్లా బాషా, మౌలానా, నవీసబ్ , మస్తాన్ అన్వార్ బాషా , మల్లికార్జున, సిద్ధమా, తదితరులు పాల్గొన్నారు.

# నల్లగండ్లలో శివాజీ జయంతి ఘనంగా





- దేశభక్తి జ్వాలలు రగిలించిన వేడుక యువతకు స్ఫూర్తి సందేశం, పల్లపు సురేందర్

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఫిబ్రవరి 19,(తెలంగాణ పత్రిక)

శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని నల్లగండ్ల గ్రామం లో స్వరాజ్య స్థాపకుడు, మహావీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పల్లపు సురేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామం మొత్తం పండుగ వాతావరణాన్ని తలపించేలా అలంకరించగా, ప్రజలు, యువత, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

శివాజీ స్ఫూర్తి తరతరాలకు మార్గదర్శకం

ఈ సందర్భంగా పల్లపు సురేందర్ మాట్లాడుతూ, హిందవ ధర్మ రక్షకుడు, అపార ధైర్యసాహసాల ప్రతీక అయిన శివాజీ మహారాజ్ భారత చరిత్రలో చిరస్మరణీయమైన నాయకుడని అన్నారు. ఆయన పరాక్రమం, ధైర్యం, స్వాభిమానం, దేశభక్తి ప్రతి భారతీయుడికి స్ఫూర్తిగా నిలుస్తాయని తెలిపారు. స్వరాజ్య స్థాపన కోసం చేసిన త్యాగాలు, ప్రజల రక్షణ కోసం చూపిన నాయకత్వం నేటి తరానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. సమాజంలో న్యాయం, ధర్మం, ఐక్యత కోసం పోరాడిన శివాజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని సూచించారు.

యువతకు ప్రత్యేక పిలుపు

దేశ నిర్మాణంలో యువత పాత్ర అత్యంత కీలకమని పల్లపు సురేందర్ స్పష్టం చేశారు. శివాజీ మహారాజ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ధైర్యంగా, క్రమశిక్షణతో, సేవాభావంతో ముందుకు సాగాలని యువతకు పిలుపునిచ్చారు. సమాజ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని కోరారు.

ఉత్సాహంగా పాల్గొన్న గ్రామ ప్రజలు

కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువజన సంఘాలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దేశభక్తి నినాదాలతో కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. శివాజీ మహారాజ్ జీవితం, ఆశయాలపై నాయకులు మాట్లాడగా ప్రజలు ఆసక్తిగా వినిపించారు.

సమాజ ఐక్యతకు నాంది

ఇలాంటి జయంతి వేడుకలు సమాజంలో ఐక్యత, దేశభక్తి, స్వాభిమానాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని నిర్వాహకులు తెలిపారు. శివాజీ స్ఫూర్తి ప్రజల్లో సేవాభావం, ధైర్యం పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు..

# ఇందిరమ్మ రాజ్యంలో గిరిజనులకు లంబాడాలకు మంచి భవిష్యత్





- మెదక్ పట్టణంలో సేవాలాల్ జయతి కార్యక్రమంలో పాల్గొన్న
- ఏం ఎల్ ఏ మైనంపల్లి రోహిత్ రావు
- గిరిజనులకు, లంబాడాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 19 ఫిబ్రవరి

గిరిజనులకు,లంబాడాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని మెదక్ ఏం ఎల్ ఏ డా. మైనంపల్లి రోహిత్ రావు అన్నారు.మెదక్ పట్టణంలో సేవాలాల్ జయతి కార్యక్రమంలో పాల్గొని, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మెదక్ శాసన సభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ ఆదివాసీలకు,గిరిజనులకు, లంబాడాలకు ఇందిరమ్మ రాజ్యం లోని ప్రభుత్వం అండగా ఉంటుందని , మెదక్ నియోజకవర్గంలోని తండాల్లోని వివిధ రోడ్ల మరమ్మత్తుల కోసం రూ 8 కోట్లు ఖర్చు చేసి అబివృద్ధి పనులు చేశామన్నారు. మరింత గిరిజనుల, లంబడాల అభివృద్ధి కోసం పనిచేస్తున్నారు. లంబాడా వేషధారణలో విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమాదేవి,మున్సిపల్ చైర్మన్ కానుగు రాధిక భూపతి రాజ్, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, గిరిజన సంక్షేమ అధికారి నీలిమ ,కల్కి మహరాజ్,భిక్షూ మహరాజ్,కౌన్సిలర్ సంధ్య, చంద్రం,గోపాల్ నాయక్,కిషన్,దేవుల, హీరాలాల్, అశోక్,శ్రీను నాయక్,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# పాపన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశం





పాపన్నపేట, ప్రతినిధి ఫిబ్రవరి 19:(తెలంగాణ పత్రిక)

ప్రభుత్వ జూనియర్ కళాశాల పాపన్నపేట లో ప్రథమ సంవత్సరం విద్యార్థులు ద్వితీయ సంవత్సర విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీ సిహెచ్ నర్సింలు గారు మాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో విద్యార్థి దశలో ఉన్నప్పుడు తరగతులు మారే కొద్ది విడిపోవడం సహజంగా జరుగుతాయి కానీ బాధపడకుండా కష్టపడుతూ పై చదువులు చదివి ఉన్నత స్థాయిలో ఎదిగినప్పుడే మనము చదువుకున్న కళాశాల కు, జన్మనిచ్చిన తల్లిదండ్రులు మరియు అధ్యాపకులకు నిజమైన ఆనందం అని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థుల ఆటలు పాటలు నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫోటో, వీడియో గ్రాఫి వృత్తిలో రానిస్తున్న మరికంటి మహేష్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19,(తెలంగాణ పత్రిక)

ఫోటో అండ్ వీడియో గ్రాఫి వృత్తిలో 30 ఏళ్ళు పూర్తిచేసుకుని తన ప్రతిభ నైపుణ్యాన్ని చాటుతున్న మరికంటి మహేష్ ను పలువురు అభినందిస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలం లక్కారం కు చెందిన మరికంటి మహేష్ కు చిన్నతనం నుండి ఫోటో, వీడియో చిత్రికరణ పై ఎక్కువ ఆసక్తి ఉండేది. తనకు తెలిసిన వాళ్ళ దగ్గర ఫోటోలు తీయడం నేర్చుకున్నాడు. తధనంతరం డబ్బులు కూడబెట్టుకుంటూ తనకంటూ ఒక కెమెరా ఉండాలని ఫోటో కెమెరా కొనుగోలు చేసుకున్నాడు. మండలంలోతనకు తెలిసిన బంధువులు, స్నేహితుల కార్యక్రమాల్లో ఫోటోలు, వీడియో లు తీస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. ఏంచేలంచేలుగా ఎదుగుతూ వివాహ శుభ కార్యాలు, పుట్టినరోజు, సారి ఫంక్షన్ తదితర వాటికీ ఫోటో, వెడ్డింగ్ షూటింగ్‌లు చేస్తూ తన ఆశయాన్ని నెరవేర్చుకున్నాడు. అదే విదంగా మండలం, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఫోటో, వీడియో సంఘంలో ప్రధాన పదవులు అధిరోహిస్తూ శభాష్ అనిపించుకున్నారు. ఫోటో, వీడియో సంక్షేమ సంఘంలో ఎవరైన అనుకోకుండా మృతి చెందితే వారి కుటుంబాలకు కుటుంబ భరోసా కింద రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించే కార్యక్రమం చేపట్టారు. 2024 మహేష్ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆర్ట్, వైల్డ్ లైఫ్ అవార్డు అందుకున్నారు. 30ఏళ్ళు ఫోటోగ్రఫీ వృత్తిలో రానిస్తూ, అందరి ఆధరాభిమానాలు



పొందుతూ మండల,జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఉన్నత పదవులు అధిరోహిస్తూ, ఆదర్శంగా ఉంటూ, ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ ల కుటుంభాలకు అండగా నిలుస్తున్న మరికంటి మహేష్ ను జిల్లా బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులుచిక్కాల దత్తు, ఉట్నూర్ రజక సంఘం అధ్యక్షులు మరికంటి నారాయణ,లక్కారం ఉపసర్పంచ్ రాజేశ్వర్, పూర్ణ చందర్, జగదీశ్, కాల్వ రవి, శేఖర్, జ్ఞానేశ్వర్ శాలువాతో ఘనంగా సన్మానించారు.

# కోటగిరిలో ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

కోటగిరి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 19.

కోటగిరి మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ సమీపంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి స్థానిక సర్పంచ్ గ్రామ పెద్దలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ జయంతి సందర్భంగా ఉమాకాంత్ దేశాయ్ గ్రామ పెద్దలు విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు చేసి కొబ్బరికాయలును కొట్టారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ఆయన సేవలను గుర్తు చేస్తూ ఆయన స్ఫూర్తి ప్రదాత భారతజాతి వీరత్వానికి పత్రిక అని కొనియాడారు. మొగల్ సామ్రాజ్య పతనాన్ని శాసించి మరాఠా సామ్రాజస్థాపన చేసి చరిత్ర లిఖించిన చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని ప్రజలకు నాయకులకు అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బర్ల మధుకర్ హవగిరి రావు దేశాయి ఉమాకాంత్ దేశాయ్ మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్ బిజెపి మండల అధ్యక్షులు వేముల




నవీన్ తోట శ్రీకాంత్ బస్వంత్ రావు కన్నం శ్రీనివాస్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక సరికాదు

**– రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు జిల్లా కలెక్టర్‌కు కౌన్సిలర్ స్రవంతి రవి కిరణ్ ఫిర్యాదు**

జహీరాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి 19(తెలంగాణ పత్రిక )

జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్ ఎన్నికలో తీవ్ర అవకతవకలు జరిగాయని నిబంధనలకు విరుద్ధంగా సాగిన ఈ ఎన్నికను రద్దు చేసి తిరిగి కొత్తగా ఎన్నిక నిర్వహించాలని వార్డు నంబర్ 27 కౌన్సిలర్ స్రవంతి డిమాండ్ చేశారు ఈ మేరకు పార్టీ అధిష్టానం స్థానిక శాసనసభ్యులు మాణిక్ రావు ఆదేశాల మేరకు గురువారం ఆమె తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదినిని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య గార్లను కలిసి రాతపూర్వక ఫిర్యాదును అందజేశారు ఈ సందర్భంగా స్రవంతి మాట్లాడుతూ తెలంగాణ మున్సిపాలిటీ ఎన్నికల నిబంధనలు (2020) ప్రకారం చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక సమయంలో ఓటింగ్ కోసం కౌన్సిలర్ల పేర్లను ఖచ్చితంగా అక్షర క్రమంలో పిలవాలి అక్షర క్రమం ప్రకారం తన పేరు మొదటి స్థానంలో రావాల్సి ఉండగా రిటర్నింగ్ అధికారి నిబంధనలను పక్కనబెట్టి తమకు నచ్చిన విధంగా పేర్లను పిలిచారని స్రవంతి ఆరోపించారు. అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థి ప్రయోజనం చేకూర్చేలా ఎన్నికల అధికారులు వ్యవహరించారని ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆమె పేర్కొన్నారు ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత లోపించిందని దుయ్యబట్టారు. తెలంగాణ మున్సిపాలిటీ చట్టం 2019 సెక్షన్ 14(3) రూల్ 4



నిబంధనలను రిటర్నింగ్ అధికారి ఉల్లంఘించారని తద్వారా ఈ ఎన్నిక ప్రక్రియ మొత్తం చట్టవిరుద్ధంగా మారిందని ఆమె తన ఫిర్యాదులో వివరించారు నిబంధనలకు విరుద్ధంగా ఎన్నికైన మొహమ్మద్ యూనస్ ఎన్నికను తక్షణమే చెల్లనిదిగా ప్రకటించాలని పారదర్శక పద్ధతిలో మళ్ళీ కొత్తగా ఎన్నిక నిర్వహించాలని ఆమె పేర్కొన్నారు న్యాయం జరిగే వరకు ప్రజాస్వామ్య విలువలను కాపాడే వరకు తన పోరాటం కొనసాగుతుందని ఈ విషయంలో ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి విచారణ జరిపించాలని స్రవంతి విజ్ఞప్తి చేశారు.

# టాక్లీ గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

పోతంగల్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 19.



పోతంగల్ మండల కేంద్రంలోని టాక్లీ గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మగిరే పద్మావతి సాయి కిరణ్ మాట్లాడుతూ మొగలలు సామ్రాజ్యాన్ని ఎదిరించి భారతదేశంలో మారాట సామ్రాజ్యాన్ని స్థాపించిన హైందవ జాతి సూర్యుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని కొనియాడారు. ఆయన జయంతి ప్రతి ఏటా టాక్లీ గ్రామంలో ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించుకుంటామన్నారు. వారి పోరాట స్ఫూర్తికి ఆయన చేసిన సేవలను ఏనాటికి మర్చిపోలేమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పద్మావతి సాయికిరణ్ ఉప సర్పంచ్ కాంబ్లే సురేఖ జ్యోతి పాల్ శివాజీ ప్రకాష్ పందరి గ్రామ యువకులు లైన్స్ క్లబ్ కోటగిరి ప్రతినిధులు జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ నాయకులు గోగినేని హనుమంతరావు మండల అధ్యక్షులు వెంకటేశం గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ లకు ఘనంగా సన్మానం



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 19

జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నికైన సమిండ్ల వాణి శ్రీనివాస్ లను బీసీ సంఘం ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణంలో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర కార్యదర్శి ముసి పట్ల లక్ష్మి నారాయణ మాట్లాడుతూ, బిసిల సమస్యలపై దృష్టిసారించి చేతి వృత్తుల వారికి ఉపాధి అవకాశాలు చూపించాలని, బీసీలకు న్యాయం చేయాలని కోరారు అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ చేతి వృత్తుల వారిని ఆదుకుంటామని స్వయం ఉపాధి కార్యక్రమాలపై దృష్టి సారిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ,డాక్టర్ పుప్పాల శ్రీనివాస్, రాపర్తి రవి, జనార్ధన్, బండి సత్యం బేతిసత్యనారాయణ,ద్యావన పెల్లి శంకర్, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు

## ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు హులగేరా గ్రామంలో ఘనంగా



తెలంగాణ పత్రిక రైకోడ్ మండల్ : ఫిబ్రవరి19

హిందువుల ఆరాధ్య దేవుడు మరాఠా సామ్రాజ్ యోధుడు శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ మహారాజ్ జయంతి వేడుకలు హులగేరా గ్రామంలో నిర్వహించడం జరిగింది. శివాజీ మహారాజ్ చేసిన సేవలను,గుర్తుకు చేసు కుంటూ, ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చత్రపతి శివాజీ యూత్ యువకులు పాల్గొనడం జరిగింది.

## హిందూ సామ్రాజ్య స్థాపకులు,హిందూ జాతి ఆత్మ గౌరవం ఛత్రపతి శివాజీ మహారాజు

**– ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు**



మెదక్జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 19 ఫిబ్రవరి

మన భారతదేశ మహారాజు, హిందూ సామ్రాజ్య స్థాపకులు, మొగలు గుండెల్లో భయం పుట్టించిన యోధులు మన హిందూ జాతి ఆత్మ గౌరవం శ్రీ శ్రీ శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజు అని మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు కొనియాడారు. చత్రపతి శివాజీ జన్మదినాన్ని పురస్కరించుకొని మెదక్ జిల్లా కేంద్రంలోని రాందాస్ చౌరస్తాలో స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ శివాజీ మహారాజ్ మరాఠా ప్రజలలో స్వేచ్ఛా స్ఫూర్తిని రగిలించి, శక్తివంతమైన నౌకాదళాన్ని (భారత నౌకాదళ పితామహుడిగా పిలుస్తారు) అని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమాదేవి,మున్సిపల్ చైర్మన్ కానుగు రాధిక భూపతి రాజ్, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, గిరిజన సంక్షేమ అధికారి నీలిమ ,కల్కి మహరాజ్,భిక్షూ మహరాజ్,కౌన్సిలర్ సంధ్య, చంద్రం, గోపాల్ నాయక్,కిషన్,దేవుల, హీరాలాల్, అశోక్,శ్రీను నాయక్,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక


## చత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకోవాలి



ముధోల్:19ఫిబ్రవరి (తెలంగాణ పత్రిక)

ఛత్రపతి శివాజీ మహారాజ్ ను యువత ఆదర్శంగా తీసుకోవాలని విట్టోలి సర్పంచ్ రుచిత- దిగంబర్ అన్నారు. గురువారం మండలంలో ని విట్టోలి గ్రామంలో చత్రపతి శివాజీ 396వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. శివాజీ మహారాజ్ భారతదేశ చరిత్రలో ధైర్యవంతుడైన రాజు, సమర్ధవం తమైన పాలకుడు అని పేర్కొన్నా రు.స్వరాజ్య స్థాపనే లక్ష్యంగా చేసు కుని, మొఘల్ సామ్రాజ్యానికి ఎదురు నిలిచిన వీరుడన్నారు. శివాజీ మహారాజ్ కోట్లాది మంది భారతీయులకు ఆదర్శ ప్రాయుడని తెలిపారు. ఆయన అనుసరించిన పరిపాలన విధానాలు, వ్యక్తిత్వం నేటి తరానికి ఆదర్శప్రాయం అన్నారు. శివాజీ తన పరిపాలనలో లౌకిక వాదానికి పెద్దపీట వేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో శివాజీ యువసేన యూత్ సభ్య లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్సి వెంటనే ప్రకటించాలి...

పాపన్నపేట, ప్రతినిధి ఫిబ్రవరి 19: తెలంగాణ పత్రిక)



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే పీఆర్సీ ప్రకటించాలని తపస్ జిల్లా కోశాధికారి మంగ నర్సింలు డిమాండ్ చేశారు, ఈ మేరకు ఆయన పాపన్న పేటలో విలేకరులతో మాట్లాడు తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే పిఆర్సి ఇస్తామని ప్రకటించారని, ఇప్పటికీ కనీస స్పందన లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, వీటితోపాటు ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన ఐదు డీఏలను సైతం విడుదల చేయాలని ఆయన కోరారు, ఈ విషయమై సీఎం తక్షణమే స్పందించి ప్రకటన చేయాలని ఆయన కోరారు చేశారు . సీఎం స్పందించకపోతే సంఘం పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు.

## రబీంద్ర ప్లే స్కూల్ లో చత్రపతి శివాజీ జయంతి




ముధోల్:19ఫిబ్రవరి (తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్ లోని రబింద్ర ప్లే స్కూల్ లో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని గురువారం ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలలో శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అసంవార్ సాయినాథ్ మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ పోరాట పటిమ, ధైర్య సాహసాలు అమోఘమని అన్నారు. దేశ ప్రజల రక్షణ కొరకు చత్రపతి శివాజీ మహారాజ్ ప్రదర్శించిన ధైర్య సాహసాలను యువత నింపుకొని ముందుకెళ్లాలని అన్నారు. ధర్మరక్షణకు ఆయన ఎంతో కృషి చేశారని విద్యార్థులకు తెలియజే శారు. దీంతో విద్యార్థులు శివాజీ మహారాజ్ వేషధారణలో పలువురుని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పులిమామిడి మమత రాజులను సన్మానించిన పేటముదిరాజ్ సంఘం నాయకులు

సదాశివపేట ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక )



సదాశివపేట పట్టణంలోని చాపలకేరి ముదిరాజ్ సంఘం నాయకులు ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో భారీ విజయం సాధించిన12 వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ పులిమామిడి మమత రాజులను వారి కులబాంధ వులందరూ కలిసి శాలువాలతో మరియు పూలమాలాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీ మహాంకాళి ఆలయ కమిటీ అధ్యక్షులు నల్ల సుధాకర్, ప్రధాన కార్యదర్శి నల్ల శంకర్, ముదిరాజ్ సంఘం నాయకులు చింత కుంటవేంకటేశం, నల్ల నర్సింలు, నల్ల కుమార్, మద్దికుంట జనార్ధన్, కప్పల రమేష్, చాపల హన్మంతు, బంటు రవి మొదలగు వారు పాల్గొన్నారు.

# మండల గ్రామ సమస్యలపై రాష్ట్ర మంత్రి ఉత్తమ్ ను కలిసిన మండల ఉపాధ్యక్షులు ఇర్ల సీతారామిరెడ్డి

కోదాడ : ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక)



తెలంగాణ రాష్ట్ర ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కోదాడ మండల పార్టీ ఉపాధ్యక్షులు ఇర్ల సీతారాం రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఈ సందర్భంగా గ్రామంలోని వివిధ సమస్యల గురించి ముఖ్యంగా ఎల్ ఫై మేజర్ లో గల 10వ కిలోమీటర్లు యూటీ నిర్మాణం మరియు జీరో గణపవరం ఊరు పక్కన కాలవ నుంచి టై లాండ్ వరకు లైనింగ్, కాల్వకు ఇరుపక్కల కట్టల నిర్మాణం గణపవరం గ్రామానికి మంజూరైనటువంటి లిఫ్టు ఇరిగేషన్ మరియు లింక్ రోడ్లు కోదాడ మండల పరిధిలోని గల కొన్ని గ్రామాల సమస్యల గురించి మరియు ప్రత్యేకంగా గణపవరం మేజర్ కాలువలో గల టై లాండ్ భూములకు సాగర్ నీటిని ఆన్ ఆఫ్ పద్ధతి లేకుండా నీటిని విడుదల చేయాలని కోరనైనది . మరియు శ్రీ వరవర రంగనాయక స్వామి దేవాలయంలో గల అంతర్గత సిసి రోడ్డు నిర్మాణంలో భాగంగా సంబంధిత కమిషనర్ తో మాట్లాడించడం జరిగింది. వారితో పాటు పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్దలు పాల్గొన్నారు.

# టీఎక్స్ హాస్పిటల్స్ మియాపూర్‌లో 5వ బ్రాంచ్ ప్రారంభం





మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 19 తెలంగాణ పత్రిక

టీఎక్స్ హాస్పిటల్స్ మియాపూర్‌లో తన 5వ బ్రాంచ్‌ను ఘనంగా ప్రారంభించి మరో ముఖ్యమైన మైలురాయిని సాధించింది. నైతికత, నాణ్యత, ఆధునిక వైద్య సేవలను ప్రజలకు చేరువ చేయాలనే లక్ష్యంతో ఈ విస్తరణ చేపట్టబడింది. ప్రారంభ కార్యక్రమం ఉదయం సంప్రదాయ హోమం, పూజలతోప్రారంభమై ప్రముఖ నటుడు బాబు మోహన్ ప్రముఖ నటి సంయుక్త మెనన్ , మరియు నటుడు అఖిల్ ఉద్దేమారి చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్, దీపప్రజ్వలన కార్యక్రమాలు నిర్వహించ బడినాయి. ఈ కార్యక్రమానికి వైద్యులు, ఆహ్వానిత అతిథులు, గౌరవనీయులు హాజరయ్యారు. మియాపూర్‌లో ఏర్పాటు చేసిన ఈ మల్టీ–స్పెషాలిటీ సెంటర్ ఆధునిక వసతులు, అధునాతన నిర్ధారణ పరికరాలు, సిస్టమేటిక్ క్లినికల్ ప్రోటోకాల్స్‌తో రూపుదిద్దుకుంది. ముఖ్య స్పెషాలిటీల్లో ఈ కేంద్రాన్ని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సా అభివృద్ధి చేయాలని, భవిష్యత్తులో అడ్వాన్స్‌డ్ రోబోటిక్ శస్త్రచికిత్స సేవలు అందుబాటులోకి తీసుకురావాలని యాజమాన్యం వెల్లడించింది. ఈ సందర్భంగా చైర్మన్ డా. కీర్తికర్ రెడ్డి మేనేజింగ్ డైరెక్టర్ డా. దీపక్ రాజు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రవీంద్ర రెడ్డి సీఓఓ డా. శ్రీకాంత్ వొడ్నాల సంస్థ యొక్క నాణ్యత ఆధారిత, పేషెంట్–సెంట్రిక్ వైద్య సేవల పట్ల తమ కట్టుబాటును పునరుద్ఘాటించారు అలాగే సీనియర్ మేనేజ్‌మెంట్ సభ్యులు పాండురంగ రెడ్డి, నవ్య వాణి, డా. రవి కిరణ్, జనార్ధన్ ఈ కొత్త బ్రాంచ్ మియాపూర్ పరిసర ప్రాంత ప్రజలకు ప్రత్యేక వైద్య సేవలను మరింత చేరువ చేస్తుందని తెలిపారు ప్రారంభోత్సవ కార్యక్రమంలో టీఎక్స్ హాస్పిటల్స్ కన్సల్టెంట్లు, స్థానిక మీడియా ప్రతినిధులు, డిజిటల్ ఇన్‌ఫ్లుయెన్సర్లు పాల్గొన్నారు. హైదరాబాద్‌లో ఐదు బ్రాంచ్‌లతో టీఎక్స్ హాస్పిటల్స్ విశ్వసనీయత నైపుణ్యం, సేవాభావంతో వైద్య రంగంలో ముందంజలో కొనసాగుతోంది.

# ఘనంగా శివాజీ జయంతి వేడుకలు

నంగునూరు, ఫిబ్రవరి 19:(తెలంగాణ పత్రిక):



తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సిద్ధిపేట జిల్లా నంగునూరు మండల శాఖ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. నంగునూరు మండల కేంద్రంలోని చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాల అలంకరించి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తపస్ నంగునూరు మండల శాఖ అధ్యక్షుడు కత్తుల రాంరెడ్డి మాట్లాడుతూ గత పాలకులు శివాజీ చరిత్రను దాచిపెట్టారని చెప్పారు. దేశ సార్వభౌమ అధికారాన్ని కాపాడడానికి, మహిళలు, రైతుల సంక్షేమానికి విశేషంగా కృషి చేసిన శివాజీ మహారాజ్ చరిత్రను భావితరాలకు తెలియ జేయాల్సిన గురుతర బాధ్యత ఉపాధ్యాయుల పై ఉన్నద న్నారు. తపస్ మండల ఉపాధ్యక్షుడు బొజ్జ చంద్రకాంత్ మాట్లాడు తూ విద్యార్థులకు బోధించే విద్యలో భారతీయ చక్రవర్తులు, సంస్కృతి సాంప్రదాయాలగురించి తెలియజేసేలా పాఠ్యపుస్తకాలను రూపొందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తపస్ నంగునూరు మండల కోశాధికారి వెంకటేశం మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పురాతన నాగరికత కలిగిన దేశం భారతదేశం అని పేర్కొన్నారు. వేదాలకు పుట్టినిల్లయిన భారతదేశాన్ని విదేశీ దురాక్రమణ నుండి కాపాడడానికి చత్రపతి శివాజీ విశేషంగా కృషి చేశారని తెలిపారు. చత్రపతి శివాజీ మహారాజ్ త్యాగాన్ని భరతభూమి మర్చిపోదన్నారు. తపస్ జిల్లా నాయకులు రాగుల వీరారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ సిద్దిపేట జిల్లా కార్యవర్గంలో నంగునూరు మండలం నుండి అధికంగా తొమ్మిది మంది ఉపాధ్యాయులకు స్థానం కల్పించిన రాష్ట్ర జిల్లా కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. జాతీయవాద ఉపాధ్యాయ సంఘం తపస్ లో చేరి భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించే విధంగా కృషి చేయాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అనుముల వీరేశం, గడీల శ్రీకాంత్, పయ్యావుల జైపాల్ యాదవ్, మురళీధర్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్, పద్మావతి రాంగోపాల్ రెడ్డి, రాంగోపాల్ రెడ్డి, అనిల్ కన్యాలాల్, తిరుపతి, వంశీ, రాజు, కరుణాకర్ రెడ్డి, రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో అమెరికా టెక్ దిగ్గజాలతో కలిసి పీపీపీని ప్రోత్సహిస్తున్నాం

-మొదటిపేజీ తరువాయి

అమెరికా టెక్ దిగ్గజాలతో కలిసి తెలంగాణలో పీపీపీని ప్రోత్సహిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. దేశ రాజధాని ఢిల్లీలోని భారత మండపంలో జరుగుతున్న 'ఏఐ ఇంపాక్ట్' సదస్సులో ఆయన పాల్గొన్నారు. అమెరికా, ఇండియా వాణిజ్య మండలి ప్రతినిధులతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కృత్రిమ మేధ (ఏఐ) ఆవిష్కరణలకు తెలంగాణ వేదికగా ఉందని మంత్రి అన్నారు. పెట్టుబడిదారులకు ఐటీ రంగంలో అనేక అవకాశాలు ఉన్నాయని తెలిపారు. తెలంగాణలో ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణలో తమ ప్రభుత్వ స్థిరమైన విధానాల కారణంగా ఏఐ పరిశోధనలకు రాష్ట్రం వేదికగా మారింది. ప్రజాసేవల్లోనూ ఏఐ ద్వారా వేగంగా సమస్యలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు.

## కడియం శ్రీహరీ..నోరు అదుపులో పెట్టుకో

-మొదటిపేజీ తరువాయి

స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని కుత్బుల్లాపూర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకనంద అన్నారు. కేసీఆర్ జాతిపిత ఎలా అవుతాడని కడియం చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. కడియం శ్రీహరి తన హోదాకు మించి మాట్లాడుతున్నాడు. కడియం లాగ కేసీఆర్ ఎప్పుడూ ఆత్మగౌరవాన్ని తాకట్టు బెట్టుకొని, పదవుల కోసం పాకులాడి, బేరసారాలు చేయలేదన్నారు. తెలంగాణ కోసం కేసీఆర్ తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా, 13 సంవత్సరాలు నిరంతరం పోరాడాడని ఇదే కడియం శ్రీహరి అనలేదా అని సూటిగా ప్రశ్నించారు. ఈరోజు ఏ మొహం పెట్టుకొని ఈ వ్యాఖ్యలు చేస్తున్నాడు ఆయనకే తెలియాలన్నారు. రాజకీయ అవసరాల కోసం రంగులు మార్చిన నీ లాంటి వారు కేసీఆర్‌ను అనే అర్హతల లేదని విమర్శించారు. ఇప్పుడు ఏ పార్టీలో ఉన్నాడో ఆయనకే స్పష్టత లేదని ఎద్దేవా చేశారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# మాగి గ్రామ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ పత్రాల అందజేత

జుక్కల్ ఆర్సీ / తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 19

నిజాంసాగర్ మండలం లోని మాగి గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను జుక్కల్ పార్టీ క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు, డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్, చేతుల మీదుగా అంద జేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు మాట్లాడుతూ, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం ఇండ్లు అందించే లక్ష్యంతో కట్టుబడి పనిచేస్తోందన్నారు. లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేసి ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలని సూచించారు. డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ మాట్లాడుతూ, పేదలకు గృహ వసతి కల్పించడం ప్రభుత్వ ముఖ్య సంకల్పమని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుక

- జ్వాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

మంగపేట,ఫిబ్రవరి19(తెలంగాణ పత్రిక)

శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి జయంతి వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జ్వాల చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు కోడెల నరేష్ మాట్లాడుతూ శివాజీ మహారాజ్ దేశభక్తి, ధైర్యసాహసాలు మరియు పరిపాలనా నైపుణ్యం గురించి వివరించారు. జ్వాల చారిటబుల్ ట్రస్ట్ సలహాదారులు మయూరి నరేష్ మాట్లాడుతూ 1630లో మహారాష్ట్రలోని శివనేరి కోటలో జన్మించిన శివాజీ, చిన్ననాటి నుంచే స్వరాజ్య స్థాపన లక్ష్యంగా కృషి చేశారని తెలిపారు. మొఘల్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడుతూ మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించి, ప్రజల రక్షణ కోసం కట్టుదిట్టమైన పరిపాలన అమలు చేశారని పేర్కొన్నారు. మహిళల గౌరవం, రైతుల సంక్షేమం మరియు ధార్మిక సహనానికి ప్రాధాన్యత ఇచ్చిన మహానేతగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని చెప్పారు. ఈ కార్యక్రమం లో జ్వాల చారిటబుల్ ట్రస్ట్ గౌరవ సలహాదారులు మయూరి స్టూడియో నరేష్



కోశాధికారి గగ్గురి మహేష్ మరియు ట్రస్ట్ సభ్యులు , దుకాణదారులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. జ్వాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ జయంతి వేడుకలు యువతలో దేశభక్తి భావాలను మరింతగా పెంపొందించేలా నిలిచాయి.

# నూతన క్యాలాండర్ ఆవిష్కరణ

- ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలలో విద్య
- మండల విద్యాశాఖ అధికారి ప్రవీణ్ బాబు.

దుబ్బాక, ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక):

మిరుదొడ్డి మండలం అందె గ్రామంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి సమావేశం ఏర్పాటు చేశారు. మండల విద్యాధికారి ప్రవీణ్ బాబు, సర్పంచ్ కదారి యాదగిరి, చేతుల మీదుగా విద్యార్థుల ఫోటోతో కూడిన 2026 క్యాలండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి ప్రవీణ్ బాబు హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలకు దీటుగా, ప్రభుత్వ పాఠశాలలలోని ఉపాధ్యాయులు ఎంతో అనుభవం కలిగిన ఉపాధ్యాయులు, అంకిత భావంతో పనిచేస్తు, విద్యను, అందిస్తూన్నారన్నారు. పాఠశాలలో విద్యార్థుల ఫోటో తో క్యాలాండర్ ఆవిష్కరణ చేయడం అభినందనీయమని, గత సంవత్సర కాలంలో పాఠశాలలో చేసిన కార్యక్రమాలను, విద్యప్రణాళికను చూపే విధముగా, పాఠశాల విద్యార్థులకు, సర్వతోముక విద్యా అభివృద్ధి, జ్ఞాన సాముపార్జన, అందిస్తున్నరనీ,114 మంది విద్యార్థుల సంఖ్యను పెంచడం గొప్ప




విషయమని, పాఠశాలలో ఆటలు, పాటలు నేర్పించడం, గొప్ప విషయమని, పాఠశాల ఉపాధ్యాయులను, విద్యార్థుల తల్లితండ్రులును అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణ, చంద్రమౌళి, రాజేశ్వర్, జాషువా, పాఠశాల చైర్మన్, స్వర్ణ, సర్పంచ్ మాట్ల పర్శరాములు, ప్రవీణ్, తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కళాశాలలు,పాఠశాలల్లో విద్యార్థులకు పాక్సో అత్యాచార చట్టాల పట్ల అవగాహన కల్పించాలి

- ఎస్పీ రోహిత్ రాజు

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి19

జిల్లా ఎస్పీ కార్యాలయంలో వివిధ శాఖల ఆధికారులతో గురువారం ఎస్పీ రోహిత్ రాజు భరోసా సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పాల్గొన్న అధికారులు తమ సూచనలు,అభిప్రాయాలను వెల్లడించారు. ముఖ్యంగా పోక్సో కేసుల దర్యాప్తు,విచారణలో శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడమే ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యమని ఎస్పీ తెలిపారు. బాధితులకు సమగ్ర సహాయ సేవలు అందించడం,వైద్య పరీక్షలను వేగవంతం చేయడం,మొత్తం ప్రక్రియను బాలలకు అనుకూలంగా నిర్వహించడం వంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. ఇటీవలి కాలంలో ప్రేమ పేరుతో ఇంటి నుండి వెళ్లిపోతున్న ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో పోక్సో,అత్యాచార చట్టాలు, శిక్షల అమలు, భవిష్యత్ జీవితం పై విద్యార్థులకు స్పష్టమైన అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని అధికారులకు వివరించారు.ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలల్లో బాలురకు ప్రత్యేక అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తే ఇలాంటి కేసులను తగ్గించడం మాత్రమే కాకుండా బాధితులకు త్వరితగతిన న్యాయం అందించవచ్చని సమావేశంలో ఎస్పీ వెల్లడించారు. డిస్ట్రిక్ట్ లీగల్ సెల్ అథారిటీ కార్యదర్శి బి.రాజేందర్,డిఎస్పీ మల్లయ్య స్వామి,కొత్తగూడెం డీఎస్పీ ఆది




నారాయణ, ఆర్ఎంఓ డా.చైతన్య,డిప్యూటీ డీఎంహెచ్ఓ ప్రసాద్,డిస్ట్రిక్ట్ ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ అధికారి స్వర్ణలత,డీఈఓ నాగలక్ష్మి,ఐటి సెల్ ఇన్స్పెక్టర్ రాము, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు,జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్,చైల్డ్‌లైన్,సఖి,స్వధార్ సెంటర్లు, ఉమెన్ హబ్ ప్రతినిధులు, భరోసా సెంటర్ బృందం,ఇతర సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# శివాజీ యూత్ ఆధ్వర్యంలో శివాజీ జయంతి వేడుకలు

నంగునూరు, ఫిబ్రవరి19(తెలంగాణ పత్రిక):

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెటలో ఫిబ్రవరి గురువారం శివాజీ యూత్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నర్మెట సర్పంచి శనిగరం స్వాతి బాబు మాట్లాడుతూ చత్రపతి శివాజీ ధైర్యం, దేశభక్తి దైవభక్తి, వీరత్వాలకు మారుపేరు అని పేర్కొన్నారు. నవతరానికి యువతకు ఒక స్ఫూర్తి అన్నారు. ఈ సందర్భంగా శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నాయిని రవీందర్ రెడ్డి, కిశోర్, నవీన్, కిరణ్, శ్రీనివాస్, అనిల్, కృష్ణ, రాజు, స్వామి, బాలరాజు, మహేష్, కుమార్, శేఖర్, శ్రీకాంత్, పర్షరాములు, రాము, నర్సింలు, పోశెట్టి, సిద్దులు, సాయి, అంజి, రంజిత్, భీమ్, అజయ్, లక్ష్మణ్, సంతోష్, ఆనంద్ మరియు యూత్ సభ్యులు, గ్రామ యువత ప్రజలు పాల్గొన్నారు.



## నేటి నుండి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

రాయికల్ ఫిబ్రవరి 19 (తెలంగాణ ప్రతిక):

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామ నక్కలగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరిపించుటకు గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తయినట్లు అర్చకులు వెంకట కృష్ణ తెలిపారు. వీరు మాట్లాడుతూ 20వ తేదీ శుక్రవారం నుండి 22వ తేదీ ఆదివారం వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతాయని శనివారం 21వ తేదీ శనివారం రోజున సంతానం కాదలచిన దంపతులకు గరుడ ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు. నిర్వాహకులు మాట్లాడుతూ 22వ తేదీ ఆదివారం రోజున శ్రీ లక్ష్మి నరసింహస్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం, మహా అన్నదాన కార్యక్రమం రథోత్సవ కార్యక్రమం ఉంటాయని ఈ కార్యక్రమాలకి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకి పాత్రులు కాగలరని నిర్వాహకులు కోరారు.

## చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా జుక్కల్‌లో భూమి పూజ కార్యక్రమం



జుక్కల్ ఆర్సీ/తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 19

చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా గురువారం జుక్కల్‌లో శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు, కామారెడ్డి డిసిసి అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ పాల్గొని భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శివాజీ మహారాజ్ దేశభక్తి, పరాక్రమం, ధైర్యసాహసాలకు ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. యువత శివాజీ మహారాజ్ ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

## గణపవరం గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించిన ఎంపీడీఓ హుస్సేన్.



కోదాడ ; ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక)

కోదాడ మండల పరిధిలోని గణపవరం గ్రామపంచాయతీ కార్యాలయంలో కోదాడ ఎంపీడీఓ ఇసాక్ హుస్సేన్, మండల పంచాయతీ అధికారి వి. రాంబాబు తో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించి గ్రామపంచాయతీలో పరిధిలో ఉన్న ఇంటి పన్నులు, పంపు పన్నులు సక్రంగా వసూలు చేసి కాలములుజమ చేస్తున్నారా అని గ్రామ కార్యదర్శి ఎస్. జీవిత రెడ్డి ని అడిగి తెలుసుకున్నారు నూటికి నూరు శాతం ఇంటి పన్నులు వసూలు చేసి జమ చేయాలని తెలిపారు. అనంతరం పొదుపు సంఘాల బిల్డింగు నిర్మాణం కొరకు దాతలు ఇచ్చిన స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది రామారావు పాల్గొన్నారు అలాగే గణపవరం ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు.

## రాయికల్ మున్సిపల్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ ఘన సన్మానం



రాయికల్ ఫిబ్రవరి 19 (తెలంగాణ ప్రతిక):

రాయికల్ ప్రభుత్వ కళాశాల రాయికల్ ప్రిన్సిపాల్ శ్రీ జిందం రాజేష్ కళాశాల అధ్యాపక సిబ్బంది కలిసి మున్సిపల్ చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన కట్కం రవీందర్ మరియు వైస్ చైర్మన్ తురగ సౌజన్య- శ్రీధర్ రెడ్డి కళాశాల పక్షాన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది చౌడారపు శ్రీనివాస్, రాజమౌళి,దేవేందర్, రాజేంద్రప్రసాద్, గంగారెడ్డి,రహీం శ్రీనివాస్ , భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## వడ్డేపల్లిలో ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలు



**జుక్కల్ ఆర్‌సీ / తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి 19**

నిజాంసాగర్ మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో చత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని యువకులు, పెద్దలు కలిసి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రజా పండరి, విట్టల్ గౌడ్, రాజారాం తదితరులు పాల్గొని శివాజీ మహారాజ్ దేశభక్తి, పరాక్రమం, ప్రజా పాలన గురించి వివరించారు. ఆయన ఆదర్శాలను యువత అనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొని జయంతి వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు.

## పశువుల గర్భ కోశ వ్యాధి చికిత్స శిబిరం ప్రారంభం



**చిలుకూరు ఫిబ్రవరి 19: ( తెలంగాణ పత్రిక )**

మండలంలోని నారాయణపురం గ్రామంలో గురువారం మండల పశు వైద్యాధికారి డాక్టర్ కే వీరారెడ్డి ఆధ్వర్యంలో, పశువులకు గర్భ కోష వ్యాధుల చికిత్స శిబిరాన్ని గ్రామ సర్పంచ్ మండవ జయమ్మ వెంకటేశ్వర్లు ప్రారంభించారు, అనంతరం సుమారు 40 పశువులకు వివిధ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో, ఉప సర్పంచ్ గంద్ర లింగస్వామి, పశు వైద్య ఉపకేంద్రం సిబ్బంది నీరజ, సూపర్వైజర్ సైదులు, నరేష్, అశోక్, వెంకటేష్, రామకృష్ణ రమేష్ మరియు రైతులు పాల్గొన్నారు,

## రంజాన్ పండగ మొదటి రోజు ఉపాసదీక్ష కోసం పండ్ల కొనుగోలు ముస్లిం సోదరులు




**తెలంగాణ పత్రిక బోధన్ మండలం ఫిబ్రవరి 19..**

నిజామాబాదు జిల్లా బోధన్ పట్టణంలోని రంజాన్ పండగ మొదటి రోజు సందర్భంగా ముస్లిం సోదరులు ఉపవాస దీక్ష కోసం పండ్లను కొనుగోలు చేస్తున్నారు పండ్ల దుకాణంలో కిక్కిరిసిన జనం బోధన్ పట్టణంలోని పాత బస్టాండ్ లొ ముస్లిం సోదరులు తమ దైవాన్ని నమ్ముకుని ఈ రోజు నుంచి ఉపాసదీక్ష కోసం యువకులు పెద్దవారు పిల్లలు పండ్లు కొనుగోలు చేశారు.

## భీమారం లో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



**భీమారం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 19**

భీమారం మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ 396 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించరు.శివాజీ విగ్రహానికి యువకులు పూలమాల లు వేసి నివాళులు అర్పించారు.యువత మాట్లాడుతూ ప్రజల కష్టాలను తీర్చిన నాయకుడిగా భారతీయులు ఆయనను స్మరించుకుంటు న్నారని పేర్కొన్నారు. మరాఠా సామ్రాజ్యం హిందువుల ధైర్యానికి ప్రతీకగా నిలిచిందని అన్నారు.స్వరాజ్య స్థాపన కోసం చేసిన త్యాగాలు, ప్రజల రక్షణ కోసం చూపిన నాయకత్వం నేటి తరానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. సమాజంలో న్యాయం, ధర్మం, ఐక్యత కోసం పోరాడిన శివాజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉపసర్పంచ్, భీమారం యువత, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా చత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలు

**కోటగిరి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 19.**



కోటగిరి మండలంలోని సుద్దులం గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ముఖ్య అతిథిగా కోటగిరి ఎస్సై సునీల్ జయంతి వేడుకలో పాల్గొని ఆయన విగ్రహానికి స్థానిక నాయకులు గ్రామ పెద్దలతో పాటు కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కొత్తపల్లి హిందూ వాహిని యువకుల ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వల్భాపూర్ గ్రామంలో స్థానిక సర్పంచ్ పుష్పావతి విట్టల్ పటేల్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. కల్లూరు గ్రామాలలో స్థానిక సర్పంచ్ రామ్ రెడ్డి తో పాటు గ్రామ పెద్దలు యువకులు చిత్రపటానికి నివాళులు అర్పిస్తూ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం వివిధ గ్రామాల సర్పంచులు హిందూ వాహిని యువకులు గ్రామ పెద్దలు శివాజీ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు గ్రామ ప్రజలకు తెలిపారు. అనంతరం గ్రామాలలో శోభయాత్రను వీధుల గుండా తిరుగుతూ మహిళలు మంగళహారతులతో ప్రత్యేక పూజలు చేసి కొబ్బరికాయలను కొట్టినారు. డీజే ఆటపాటలతో యువకులు నృత్యాలను చేస్తూ గ్రామస్తులకు ఆనందింపజేశారు పలువురు మాట్లాడుతూ మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి భారతదేశంలో మారాట సామ్రాజ్యాన్ని స్థాపించిన మహా గొప్ప వ్యక్తి చత్రపతి శివాజీ మహారాజ్ అని కొనియాడారు ఆయన అహిందవ జాతి సూర్యుడు చత్రపతి అని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు జగన్నాథ్ రావు పటేల్ గోవింద్ ప్రకాష్ సురేష్ మాణిక్ రాము యూత్ నాయకులు సుధాకర్ శివ సోపాన్ ఈశ్వర్ అనిల్ మహేష్ చంద్రకాంత్ మధు వల్లభాపూర్ గ్రామ సర్పంచ్ పుష్పావతి విట్టల్ పటేల్ కల్లూరు సర్పంచ్ చెన్నూరు రామిరెడ్డి వివిధ గ్రామాల ఉపసర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలు, గర్భిణీలకు కీలక సేవలు అందిస్తున్న అంగన్వాడీలు

**– మేయర్ కొలగని శ్రీనివాస్**

**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక)**



అంగన్వాడి సేవలు నేడు సమాజానికి కీలకంగా మారాయని , బాల బాలికలకు , గర్భవతులకు పుష్టికరమైన ఆహారము అందించాలనే ఉద్దేశంతో భారత ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల వ్యవస్థను ప్రవేశపెట్టిందని కరీంనగర్ మేయర్ కొలగని శ్రీనివాస్ అన్నారు. కోతి రాంపూర్ పరిధిలో గల అంగన్వాడీల కేంద్రాల ఐసిడిఎస్ కరీంనగర్ అర్బన్ ప్రాజెక్ట్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఆరు సంవత్సరాల లోపు పిల్లలు, గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, పౌష్టికాహారం, ముందస్తు విద్య, ఆరోగ్య తనిఖీలు, టీకాలు వంటి ఎన్నో ముఖ్యమైన సేవలు అంగన్వాడీల ద్వారానే అందుతున్నాయన్నారు. ఈ సేవలు అందించడంలో అంగన్వాడి టీచర్లు కీలక భూమిక పోషిస్తున్నారని తెలిపారు. గర్భిణీలు బాలింతలకు అవసరమైన పోషకాహారం తో పాటు పిల్లల పెరుగుదల, ఆరోగ్య పటిష్టత కోసం అందించే బాలామృతం, కోడిగుడ్లను సక్రమంగా అందించాల్సిన బాధ్యత అంగన్వాడీ టీచర్లపై ఉందన్నారు. ఎందుకంటే పిల్లల తల్లుల అభివృద్ధి ఎదుగుదల అంగన్వాడి టీచర్ల పనితీరుపై ఆధారపడి ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా పేదవారి పిల్లలు, పేద మహిళలకు అంగన్వాడీ పరిధిలో మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మాసం గణేష్, పడిశెట్టి వసంత లక్ష్మి భూమయ్య, డి డబ్ల్యు ఆఫీసర్ సరస్వతి, సిడిపిఓ ఆఫీసర్ సబితలతో పాటు ఐసిడిసిఎస్ సూపర్వైజర్స్, స్టాఫ్, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ అభివృద్ధికి సమగ్ర కార్యాచరణ చేపట్టాలి

**– జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19 తెలంగాణ పత్రిక:**



వ్యవసాయ అభివృద్ధికి సమగ్ర కార్యాచరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో వ్యవసాయ అధికారులతో వ్యవసాయ యాంత్రీకరణ, భూసార పరీక్షలు, జాతీయ ఆహార భద్రత, పోషకాహార మిషన్, రైతు నేస్తం, డిజిటల్ వ్యవసాయ మిషన్, కేంద్ర ప్రభుత్వ పథకాలకు రైతుల నమోదు, సహజ వ్యవసాయంపై జాతీయ మిషన్, పిఎం కిసాన్, ఎరువుల విక్రయాలపై యాప్ పై అవగహన, రైతు బీమా తదితర వ్యవసాయ అంశాలపై గురువారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వ పథకాల లబ్ధి నూరు శాతం అందేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా చిన్న, చిట్టచివరి రైతులు ప్రభుత్వ సంక్షేమ పథకాల నుండి దూరం కాకుండా గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. వ్యవసాయ యాంత్రీకరణ ద్వారా కార్మిక వ్యయాలు తగ్గించి దిగుబడులు పెంచే విధంగా రైతులను ప్రోత్సహించాలని, భూసార పరీక్షల ద్వారా సరైన ఎరువుల వినియోగంపై రైతులకు అవగహన కల్పించాలని తెలిపారు. జాతీయ ఆహార భద్రత పోషకాహార మిషన్ కింద పంటల ఉత్పాదకత పెంపు చర్యలు వేగవంతం చేయాలని సూచించారు.డిజిటల్ వ్యవసాయ మిషన్, పిఎం కిసాన్ వంటి కేంద్ర ప్రభుత్వ పథకాలలో అర్హులైన ప్రతి రైతు నమోదు పూర్తిచేయాలని, నమోదు చేసుకున్న రైతులకు రైతు బీమా పథకం ద్వారా ఆర్థిక సహాయం అందించాలని ఆదేశించారు. రైతు నమోదు చాలా తక్కువగా ఉందని వారంలో పూర్తి చేయాలని స్పష్టంచేశారు. సహజ వ్యవసాయం పై జాతీయ మిషన్ కింద రసాయన రహిత సాగుకు రైతులను ప్రోత్సహించాలని పేర్కొన్నారు. యూరియా కొరకు రైతులు యాప్ ద్వారా నమోదుకు రైతు వేడుకల్లో అవగహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు.ఎరువుల నాణ్యత నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని, నకిలీ విత్తనాలు, ఎరువులపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. వ్యవసాయ రంగం జిల్లా ఆర్థికాభివృద్ధికి కీలకమని, అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి బాబు రావు, సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీ పాల్, రమేష్, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మజ్దూర్ పోస్టులకు ఇంటర్నల్ ఉద్యోగులకు వ్రాత పరీక్ష

**భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 19**



ఏరియాలో శాంప్లింగ్ మజ్దూర్, డంప్ మెన్ / ట్రిప్ మెన్ & జనరల్ అసిస్టెంట్ (హెమ్) పోస్టుల భర్తీ నిమిత్తం వ్రాత పరీక్ష ప్రాక్టికల్ పరీక్ష కొత్తగూడెం ఏరియాలో ఖాళీగా ఉన్న "02" శాంప్లింగ్ మజ్దూర్ పోస్టుల ఇంటర్నల్ భర్తీ కోసం ఉద్యోగుల నుండి దరఖాస్తులను ఆహ్వానించగా 104 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోవడం అయినది అందులో 92 మంది ఈరోజు నిర్వహిస్తున్న వ్రాత పరీక్షకు హాజరు కావడమైనది, అలాగే "03" డంప్ మెన్ / ట్రిప్ మెన్ పోస్టుల ఇంటర్నల్ భర్తీ కోసం ఉద్యోగుల నుండి దరఖాస్తులను ఆహ్వానించగా 10 మంది దరఖాస్తులు చేసుకున్నారు వారిలో గురువారం 09 మంది వ్రాత పరీక్షకు హాజరుకావడమైనది "09" జనరల్ అసిస్టెం ట్ (హెమ్- హెచ్ ఈ ఎం ఎం) పోస్టుల ఇంటర్నల్ భర్తీ కోసం జనరల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల నుండి దరఖాస్తులను ఆహ్వానించగా 10 మంది దరఖాస్తులు చేసుకున్నారు వారిలో గురువారం (03) ముగ్గురు ప్రాక్టికల్ టెస్ట్ కు హాజరుకావడమైనది. ఈపరీక్ష నిర్వహణ కార్యక్రమం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఆదేశాను సారం ఎస్ఓటు జిఎం జి.వి. కోటి రెడ్డి పర్యవేక్షణలో ఎజిఎం (పర్సనల్) జీవి మోహన్ రావు ఆధ్వర్యంలో సంబంధిత విభాగాధిపతుల అధ్యక్షతన, జివిటిసి మేనేజర్ జి లక్ష్మణ్ సహకారంతో జివిటిసి, రుద్రం పూర్ నందు నిర్వహించు కోవడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఓటు జిఎం జి.వి. కోటి రెడ్డి హాజరై ఈ వ్రాత పరీక్ష ఏర్పాటుచేసిన ఎగ్జామ్ పేపర్ ను ఎగ్జామ్ రాయడానికి వచ్చిన ఉద్యోగుల సమక్షంలో ఓపెన్ చేసి వారికి ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువారం నిర్వహి స్తున్న వ్రాత పరీక్ష ప్రాక్టికల్ టెస్ట్ పూర్తి పారదర్శకంగా జరుగుతుందని ఉద్యోగులు ఎటువంటి ప్రలాభాలకు పోకుండా వారికిచ్చిన ఎగ్జామ్ పేపర్‌ను కాపీ కొట్టకుండా రాయాలని అన్నారు. అలాగే జనరల్ అసిస్టెంట్ (హెమ్) ప్రాక్టికల్ టెస్ట్ కు వచ్చిన ఉద్యోగులకు బేస్ వర్క్ షాప్ వెంకటేష్ గని కోల్ మైన్స్ నందు డంపర్ వాహనం సంబంధిత హెవీ ఎర్త్ మూవింగ్ మిషనరీ లకు సంబంధించి రక్షణ తో కూడిన పని తీరు ఎలా చేయాలో అని వారికి ప్రాక్టికల్ టెస్ట్ లో ప్రశ్నలు అడిగారు అలాగే హెచ్ ఇ ఎం ఎం యొక్క పనితీరు విధానాలపై ప్రశ్నలు అడిగి సరైన సమాధానాలు హెచ్ ఈ ఎం ఎం పనికి తగిన ప్రావీణ్యం, నైపుణ్యం కలిగిన వారిని ఎంపిక చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ పరీక్ష పూర్తి పారదర్శకంగా నిర్వహించినందుకు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ఈ పరీక్ష నిర్వహించిన నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం జి.వి. కోటి రెడ్డి తో పాటు ఏరియా ఇంజనీర్ కే సూర్యనారాయణ రాజు, ఎజిఎం (పర్సనల్) జీవి. మోహన్ రావు, డిజిఎం( ఐఈడి) ఎన్ యోహన్, . వెంకటేశ్వర్లు, డివై ఎస్ఈ ఏ ఉపేందర్ బాబు, జి.వి.టి.సి మేనేజర్ జి.లక్ష్మణ్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ &ఇంచార్జ్ క్వాలిటీ డిపార్ట్మెంట్ యు అభిలాష్,జి.వి.టి.సి కార్యాలయ పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది, రాత పరీక్ష & ప్రాక్టికల్ టెస్ట్ రాయడానికి వచ్చిన ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ ని ఆదర్శంగా తీసుకోవాలి

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)19/02/26**

రక్తదాన శిభిరంలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్ హిందూ సామ్రాజ్య స్థాపన కోసం ఛత్రపతి శివాజీ చేసిన పోరాటాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని గద్వాల మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్ కొనియాడారు. ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతిని పురస్కరించుకుని గద్వాల్ జిల్లా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో గద్వాల పట్టణం బీరెల్లి చౌరస్తాలో ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్ మాట్లాడుతూ యువత ఛత్రపతి శివాజీ వ్యక్తిత్వాన్ని, ఆయన పోరాటాలకు సంబంధించిన చరిత్రను చదివి స్ఫూర్తి పొందాలన్నారు. రాజ్‌భూపాల్‌గౌడ్ మాట్లాడుతూ యువత అన్ని మతాల వారిని గౌరవిస్తూనే సనాతన ధర్మాన్ని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. నిత్యం ఎంతో మంది రక్తం దొరకక తనువు చాలిస్తున్నారని ప్రతి ఒక్కరు ఏడాదిలో రెండుసార్లు రక్తదానం చేయాలని సూచించారు. అనంతరం రక్తదానం చేసిన



వారికి ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో 7వ వార్డు కౌన్సిలర్ టిఎన్అర్ జగదీష్, 2వ వార్డ్ ఇంచార్జ్ దివ్య రంజిత్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదాబ్ హైదరాబాద్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంపీ ఈటల

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 19 తెలంగాణ పత్రిక**

మా అక్షరం అవినీతి పై అస్త్రం సీనియర్ జర్నలిస్ట్ కందుకూరి ప్రశాంత్, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారథిగా నిలుస్తూ విశ్వసనీయ సమాచారాన్ని అందిస్తు మా అక్షరం అవినీతి పై అస్త్రం అనే నినాదంతో అవినీతి అధికారులు చేస్తున్న దోపిడీల పట్ల నిజాన్ని నిర్భయంగా వెలుగులోకి తీసుకువస్తూ ఆదాబ్ హైదరాబాద్ రూపొందించిన 2026 క్యాలెండర్ ఆవిష్కరణను మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఘనంగా ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజానికి ప్రజా సమస్యలపై నిష్పక్షపాతంగా ప్రజాస్వామ్య పరిరక్షణలో పత్రికల పాత్ర గణనీయమైనదని సమ సమాజ నిర్మాణంలో ప్రజల సమస్యలను నిరంతరం ప్రతిబింబిస్తూ, ప్రజాపక్షంగా పనిచేస్తున్న దినపత్రిక ఆదాబ్ హైదరాబాద్ అని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ క్యాలెండర్ ఆవిష్కరిస్తూ ప్రశంసించారు పరిష్కారానికి దోహదపడే విధంగా ఆదాబ్ హైదరాబాద్ పత్రిక



చేస్తున్న సేవలు మరింత ప్రజల మన్నలను పొంది విస్తరించాలని ఆకాంక్షించారు.

# జిల్లా స్థాయి రహదారుల భద్రత, మాదకద్రవ్యాల నియంత్రణ కమిటీ సమావేశం

**- ప్రమాదాల నివారణకు పటిష్ట కార్యాచరణ మాదకద్రవ్యాల అరికట్టుకు కట్టుదిట్ట చర్యలు**

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ ఫిబ్రవరి 19( తెలంగాణ పత్రిక)**

జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా స్థాయి రహదారుల భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలుపై సమీక్ష నిర్వహించి, ప్రమాదాలకు గల కారణాలు, నివారణ చర్యలపై విస్తృతంగా చర్చించారు. జిల్లా వ్యాప్తంగా 38 బ్లాక్ స్పాట్లు, 62 ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న ప్రదేశాలను గుర్తించినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. జాతీయ రహదారి 30లో చంద్రుగొండ మండలం తిప్పనపల్లి యూ-టర్న్ వద్ద ఐదు ప్రమాదాలు నమోదైన నేపథ్యంలో వాటి కారణాలను సమగ్రంగా పరిశీలించి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. శ్రీ ఇంక్లైన్, అశ్వరావుపేట, నారావారిగూడెం, ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపం, సుజాతనగర్, చుంచుపల్లి, అశ్వాపురం, మణుగూరు, దుమ్ముగూడెం తదితర ప్రాంతాల్లో జరిగిన ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిబ్రవరి నెలలో ఇప్పటివరకు 24 ప్రమాదాలు నమోదైనట్లు వెల్లడిస్తూ, వాటి కారణాలను విశ్లేషించి తక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. మణుగూరు, ఇల్లందు, అశ్వరావుపేట, కొత్తగూడెం, భద్రాచలం ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణ కోసం ఆటోమేటిక్ ట్రాఫిక్ సిగ్నల్స్, జీబ్రా లైన్స్, సైన్ బోర్డులు, సూచికల ఏర్పాటు కోసం అవసరమైన నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రతి నెల జిల్లాలో నమోదవుతున్న ప్రమాదాల వివరాలను పోలీస్, రవాణా మరియు వైద్యశాఖల సమన్వయంతో సేకరించి నేషనల్ హైవే ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ప్రమాదాలలో మృతిచెందిన వారి వివరాల ఆధారంగా అత్యవసర వైద్యసేవలను బలోపేతం చేయాలని సూచించారు. అశ్వరావుపేట పరిధిలో అంబులెన్స్ ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దమ్మపేట, అల్లపల్లి, అన్నపురెడ్డిపల్లి రహదారులపై బోలార్డుల ఏర్పాటు, రోడ్డు ఇరువైపులా పిచ్చి మొక్కల తొలగింపు చేపట్టాలని సూచించారు. వర్షాకాలానికి ముందు జిల్లా వ్యాప్తంగా రహదారుల మరమ్మత్తులు పూర్తి చేయాలని, మణుగూరు ప్రధాన రహదారిపై గుంతలు పూడ్చే పనులు తక్షణం చేపట్టాలని ఆదేశించారు. ఎన్‌సిసి విద్యార్థులతో నెలలో రెండుసార్లు రహదారి భద్రతపై అవగాహన ర్యాలీలు నిర్వహించాలని, పాఠశాలలు, కళాశాలలో ఓవర్



స్పీడ్ వల్ల జరిగే ప్రమాదాల పై వీడియో ఆధారిత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. రహదారి నిర్మాణాలకు పెండింగ్‌లో ఉన్న అటవీ శాఖ అనుమతులపై నివేదిక అందించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా స్థాయి మాదకద్రవ్య నియంత్రణ కమిటీ సమావేశం నిర్వహించారు. మాదకద్రవ్యాల నియంత్రణ, అక్రమ రవాణా, సాగు, వినియోగాన్ని అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. చెక్‌పోస్టుల వద్ద అత్యాధునిక సాంకేతిక పరికరాలతో నిశిత తనిఖీలు నిర్వహించేందుకు అవసరమైన యంత్రాల ఏర్పాటు పై నివేదికలు సమర్పించాలని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగదారులను గుర్తించి డి-అడిక్షన్ సెంటర్లకు తరలించి తగిన కౌన్సిలింగ్ అందించాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఏరియా ఆసుపత్రుల్లో డి-అడిక్షన్ సెంటర్ల ఏర్పాటు చర్యలు చేపట్టాలని, తొలి దశలో కొత్తగూడెం ఏరియా ఆసుపత్రిలో డి-అడిక్షన్ సెంటర్ ఏర్పాటు కోసం ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. పోలీస్ శాఖ నిర్వహిస్తున్న చైతన్యం కార్యక్రమాన్ని విస్తృత స్థాయిలో చేపట్టి ప్రజలను భాగస్వామ్యం చేసేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గ్రామాల్లో గుడుంబా తయారీ, వినియోగాన్ని అరికట్టేందుకు కట్టుదిట్టమైన తనిఖీలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, సిపిఓ సంజీవరావు,ఎక్సైజ్ సూపరిడెంట్ జానయ్య, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనినా,ఆర్ అండ్ బి ఈఈ నాగేశ్వరరావు, పంచాయతీరాజ్ శాఖ ఈఈ శ్రీనివాస్, వైద్యశాఖ అధికారి తుకారాం రాథోడ్, మిషన్ భగీరథ ఈ ఈ లు తిరుమలేష్, నళిని జిల్లా రవాణా శాఖ అధికారి, పోలీస్ శాఖ అధికారులు, అటవీశాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, నేషనల్ హైవేస్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చారిత్రక పరిశోధక నవలలు రావాలి

**- మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్**

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక):**

తెలంగాణ తరగని చారిత్రక గని అని, అనేక చారిత్రక పరిశోధక నవలలు ఈ ప్రాంతం నుంచి రావాలని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆకాంక్షించారు. పరిశోధక రచయిత వర్ధెల్లి వెంకటేశ్వర్లు రాసిన "కొండమల్లు" నవలను నమస్తే తెలంగాణ ఎడిటర్ తిగుళ్ల కృష్ణమూర్తితో కలిసి వెంకటేశ్వర్లు గురువారం సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని నివాస గృహంలో కేసీఆర్ కు అందించారు. 800 ఏళ్లనాటి పలనాటి సీమ చారిత్రక, చెంచు సామాజిక అంశాలను కొత్త దృష్టితో, మరికొంత పరిశోధనతో రాసిన నవల మూల కథను కేసీఆర్ అడిగి ఆసక్తిగా విన్నారు. నల్లగొండ, నాగర్ కర్నూల్ జిల్లాల నుంచి మొదలై ఆంధ్ర, రాయలసీమ వరకు విస్తరించిన నల్లమల చెంచుల జీవనం సంస్కృతి, ప్రస్తుతం వారి అవసరాలను కేసీఆర్ ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. వీలుచుసుకొని నవల చదువుతానని చెప్పారు. తెలంగాణకు వర్ధమాన సాహిత్యకారుల అవసరం ఉన్నదని కేసీఆర్ అన్నారు. ఈ సందర్భంగా రచయిత వర్ధెల్లి వెంకటేశ్వర్లు అభినందించారు. భవిష్యత్తుతో తెలంగాణ చారిత్రక అంశాల



మీద దృష్టి సారించి నవలా రాయాలని సూచించారు. రాజధానిని విస్తరించాలనే ఆకాంక్షతో చెంచు పెంటల మీద బ్రహ్మనాయుడు సైన్యాలు దండెత్తడం, దెబ్బతిన్న చెంచుల నాయకుడు బయ్యన్న కారుకోడిని పట్టుకొని, దాన్ని కొండమల్లుగా తీర్చిదిద్ది ప్రతీకారం తీర్చుకోవడమనే చారిత్రక, సామాజిక కథతో ఉత్కంఠగా, ఆసక్తిగా సాగే కొండమల్లు నవలను ఇటీవల మాజీ మంత్రి హరీశ్ రావు, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, అల్లం నారాయణ, ప్రముఖ నవలాకారులు బండి నారాయణ స్వామి, అట్టాడ అప్పల నాయుడు తదితరులు ఆవిష్కరించారు.

# అనుమానాస్పదంగా కాలీ వ్యక్తి మృతి

**ఆత్మకూర్ : ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక):**



అనుమానాస్పద రీతిలో కాలిన గాయాలతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలం లోని మల్కపేట గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. సీఐ సంతోష్ కథనం ప్రకారం మల్కపేట గ్రామానికి చెందిన గుండెబోయిన కృష్ణమూర్తి (60) గురువారం రాత్రి తన ఇంట్లో భోజనం చేసి పడుకున్నాక మంచంతో సహా పూర్తిగా కాలిపోయి ఉండటం గమనించిన కృష్ణమూర్తి తమ్ముళ్లు రవి సారంగములు స్థానికుల సహాయంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. రవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతి పై దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు సీఐ తెలిపారు.

# బాధితుడి ఇంటికే వెళ్లి కేసు నమోదు


**- ఎఫ్ఐఆర్ ప్రతిని అందజేసిన ఆత్మకూరు సీఐ సంతోష్**




**ఆత్మకూరు: ఫిబ్రవరి 19, (తెలంగాణ పత్రిక):**

ప్రజా కేంద్రిత విధానంతో బాధితులకు మరింత సులభ, సానుభూతిపూర్వక సేవలు అందించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా గురువారం ఆత్మకూరు పోలీస్ స్టేషన్ అధికారులు మల్కపేట గ్రామంలో బాధితుడి నివాసానికి స్వయంగా వెళ్లి ఫిర్యాదును స్వీకరించి కేసు నమోదు చేశారు. మల్కపేట గ్రామానికి చెందిన బాధితుడి ఫిర్యాదు మేరకు క్రైమ్ నంబర్ 22/2026గా, భారతీయ న్యాయ సంహిత (బి ఎన్ ఎస్ ఎస్) చట్టంలోని సెక్షన్ 194 కింద కేసు నమోదు చేసినట్లు ఆత్మకూరు ఎస్‌హెచ్‌ఓ తెలిపారు. కేసు నమోదు అనంతరం ఎఫ్ఐఆర్ ప్రతిని బాధితుడికి అక్కడికక్కడే అందజేశారు. ఈ సందర్భంగా సిఐ సంతోష్ మాట్లాడుతూ, పోలీసు సేవలు ప్రజలకు మరింత చేరువ కావాలనే ఉద్దేశంతో బాధితుల ఇళ్లకే వెళ్లి ఫిర్యాదులు స్వీకరించడం, కేసులు నమోదు చేయడం వంటి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. సిఐ తోపాటు ఎస్ఐ తిరుపతి పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ఇస్కబావిగూడెంలో చత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్ట కు శంకుస్థాపన





**మాడ్గులపల్లి/నల్గొండ/ఫిబ్రవరి 19:(తెలంగాణ పత్రిక):-**

భారతదేశంలో మరాఠా సామ్రాజ్య న్ని నెలకొల్పి మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన మరాఠావీరుడుగా పేరు గాంచిన భరతమాత ముద్దుబిడ్డ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా మాడ్గులపల్లి మండలం ఇస్కబావి గూడెం గ్రామంలో గురువారం చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామం పురప్రముఖు లు, చత్రపతి శివాజీ యూత్, సభ్యులు, మొల్లాల.కృష్ణా రెడ్డి, జెరిపోతుల రాములు గౌడ్, తంగేళ్ల. సంజీవరెడ్డి, మంచికంటి. నాగిరెడ్డి, సమిరెడ్డి, మంగారెడ్డి, మొల్లాల, నవీన్ రెడ్డి, మొల్లాల. భాస్కర్ రెడ్డి, మొల్లాల సైదిరెడ్డి, పుట్ట నవీన్, శేషగాని, లింగాస్వామి, మంచికంటి సాయి, మంచికంటి శ్రీనివాస్ రెడ్డి, పోతురాజు సురేష్, కర్ర.శ్రీకాంత్ రెడ్డి, వల్లపురెడ్డి విజయ్ రెడ్డి, వల్లపురెడ్డి శరత్ రెడ్డి, పుట్ట ప్రశాంత్, పుట్ట సురేష్, గుణగంటి గోపి, మంచి కంటి మణికుమార్, మంచికంటి పద్మారెడ్డి, తెనాలి గోపాల్ రెడ్డి, మొల్లాల సతీరెడ్డి, తదిత రులు పాల్గొన్నారు.

## భీమారంలో నవగ్రహాలు, సుబ్రహ్మణ్య స్వామి విగ్రహాల ప్రతిష్ఠ



భీమారం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 19

జగిత్యాల జిల్లా భీమారం మండల కేంద్రంలోని శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న జాతరోత్సవంలో భాగంగా గురువారం నవ గ్రహాలు, సుబ్రహ్మణ్య స్వామి, గణపతి, నాగదేవతల విగ్రహాల ప్రతిష్ఠలు ఘనంగా జరిగాయి. పూజారులు ప్రత్యేక పూజ కార్యక్రమలు నిర్వహించారు. ఈ జాతర ప్రతిష్ఠలు గ్రామ ప్రజలకు ఆధ్యాత్మిక ఆనందాన్ని ప్రసాదించాయి. మండలంలో ఉత్సవ వాతావరణం నెలకొంది. స్థానికులు, భక్తులతొ ఆలయ ప్రాంగణం నిండిపోయింది.ఈ కార్యక్రమం లో సర్పంచ్, ఉపసర్పంచ్,వార్డు మెంబర్స్, ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు..

## శ్రీ వివేకానంద హై స్కూల్ లో రామకృష్ణ 191 వ జన్మదిన వేడుకలు.



కోటగిరి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 19.

కోటగిరి మండల కేంద్రంలోని శ్రీ వివేకానంద హైస్కూల్ లో శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు గోగినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆయన 191 వ. జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన సేవలను కొనియాడారు ప్రభుత్వ దావఖాన నందు రోగులకు పండ్లను పంపిణీ చేశారు.అల్పాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బర్ల మధుకర్ మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు గోగినేని శ్రీనివాసరావు హనుమంతరావు గ్రామ పెద్దలు కొల్లూరు రమేష్ వెలగ పెద్దన్న చౌదరి తోట శ్రీకాంత్ అధికారులు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి విష్ణు డాక్టర్ సుప్రియ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫసల్వాదిలో శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ



సంగారెడ్డి ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి..

సంగారెడ్డి మండలం పసల్వాది గ్రామంలో శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ డాక్టర్ శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి గురువారం శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శివాజీ మహారాజ్ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలని పిలుపునిచ్చారు. శివాజీ మహారాజ్ పుట్టుక ఆయన నడవడిక ఆయన ధైర్య సాహసాలకు ఎవరు ఎదురు రారని అలాంటి జన్మంటూ ఉంటే ఆ ఒక్కడికే ఉంటుంది కాబట్టి ప్రతి ఒక్కరూ మహారాజుల ఉండాలని ఇలాంటి అప్పుడు ప్రతి ఒక్కరూ శివాజీ మహారాజ్ లాగానే కనిపిస్తారు అలాంటి పుట్టుకను కొంతమందికి పరిమితం అవుతుంది కాబట్టి ఎవరికి వారు జై శివాజీ మహారాజ్ అని తెలుసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమం లో ఉమ్మడి జిల్లా డిసిసిబి మాజీ చైర్మన్ మాణిక్యం పాల్గొని కార్యక్రమాన్ని జరిపించారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

చేగుంట 19/ఫిబ్రవరి (తెలంగాణ పత్రిక)



చేగుంట మండలం చేగుంట గ్రామానికి చెందిన చెందిన పొట్టి శ్రీను అనారోగ్యం తో ఐదు రోజుల క్రితం మరణించిన విషయం తెలుసుకొన్న ఒకటో వార్డు మెంబర్ మంచి కట్ల వంశీ, చేగుంట మాజీ సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్, అ కుటుంబానికి 3000 రూపాయలు ఆర్థిక సహాయంతో పాటు 50 కేజీల బియ్యం అందించడం జరిగింది.ఈ సహాయ కార్యక్రమంలో పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్ర యాదగిరి, కుర్ర లక్ష్మీనారాయణ,ఎర్ర శ్రావణ్,పొట్టి విష్ణు, యువ నాయకుడు ఎత్తేశం, తదితరులు ఈ సహాయ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# నాగ్సన్‌పల్లిలో ఘనంగా చత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ

**– ప్రజా భాగస్వామ్యంతో జయంతి వేడుకలు**

సదాశివపేట, ఫిబ్రవరి 19, (తెలంగాణ పత్రిక)

సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం నాగ్సన్‌పల్లి గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి సందర్భంగా శుక్రవారం ఘనంగా విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కాశీపురం రవికుమార్, గ్రామ యువకులు, పెద్దల సమక్షంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు చేతుల మీదుగా చత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న రఘునందన్ రావు మాట్లాడుతూ, చత్రపతి శివాజీ మహారాజ్ జీవితం ధైర్యం, క్రమశిక్షణ, స్వరాజ్య భావనలకు ప్రతీక అని అన్నారు. యువత శివాజీ ఆదర్శాలను ఆచరించాలని పిలుపునిచ్చారు. గ్రామంలోని ప్రధాన రహదారి దుస్థితిపై స్పందించిన ఎంపీ, నేషనల్ హైవే నుంచి గ్రామం వరకు ప్రధానమంత్రి సడక్ యోజన కింద రోడ్డు మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే నూతన డ్రైనేజీ నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు చేస్తానని, ఎస్టిమేషన్ సమర్పిస్తే వెంటనే నిధులు విడుదలకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. గ్రామంలో యువకులు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం సంతోషకరమని పేర్కొన్నారు. దేశం, ధర్మం కోసం సేవ చేసే విధంగా పిల్లలను తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు పోచారం రాములు, ఓదెల మాణిక్యరావు, బీజేపీ మండల అధ్యక్షులు కర్ణం ఆదిత్య, గొర్రెల పెంపకదారుల సహకార



యూనియన్ ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ డైరెక్టర్ పెద్ద గొల్ల నగేష్ పాల్గొన్నారు. అలాగే గ్రామ సర్పంచ్ కాశీపురం రవికుమార్, ఉపసర్పంచ్ పాలాడి ప్రశాంత్, వార్డు సభ్యులు రవి, లతా, సుమిత్ర, మంగమ్మ, నర్సింలు, సుధా, నర్సింలు గౌడ్, గ్రామ మాజీ సర్పంచ్, మాజీ ఉపసర్పంచ్, మాజీ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## 21న పటాన్చెరులో బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

**– పటాన్చెరు మైత్రి మైదానం నుండి జిఎంఆర్ ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ..**

**– జిఎంఆర్ ఫంక్షన్ హాల్ లో జయంతి వేడుకలు..**

**– పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**

పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 19 తెలంగాణ పత్రిక

బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల సందర్భంగా ఈ నెల 21న పటాన్చెరు పట్టణంలో భారీ స్థాయిలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సేవాలాల్ జయంతి ఏర్పాట్లపై ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఈనెల 21న నియోజకవర్గ కేంద్రమైన పటాన్చెరులో సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని తాండాల నుండి ప్రజలు వేడుకలకు హాజరయ్యేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయం చేసుకోవాలని కోరారు. శనివారం ఉదయం 8 గంటలకు పటాన్చెరు పట్టణంలోని మైత్రి మైదానం నుండి జిఎంఆర్ కన్వెన్షన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించబోతున్నట్లు



తెలిపారు. అనంతరం సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ వేడుకలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. తండాల నుండి ప్రత్యేక బస్సులు సైతం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మార్వోలు హరి బాబు, సరస్వతి, వెంకటేష్, అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్లు తిరుపతి, వెంకటరామయ్య, దశరథ్, మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు నాయక్, ప్రధాన ఉపాధ్యాయులు పిపి రాథోడ్, సిడిపిఓ జయరాం నాయక్ , మాజీ కౌన్సిలర్లు లచ్చి రామ్ నాయక్, దశరథ్ రెడ్డి, బంజారాల సంక్షేమ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్‌పర్సన్‌కు లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

కోదాడ : ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక)

కోదాడ మున్సిపాలిటీ నూతన చైర్‌పర్సన్‌గా ఎన్నికైన ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు దంపతులను ది కోదాడ లారీ అసోసియేషన్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు.గురువారం పట్టణంలోని వారి నివాసంలో అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కుసుమ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టడం పట్టణానికి గర్వకారణమని, ఆమె నాయకత్వంలో కోదాడ మున్సిపాలిటీ ఆదర్శవంతంగా తీర్చిదిద్ద బడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పట్టణ ప్రజలకు నిరంతరం సేవలందిస్తూ మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. అదేవిధంగా తమ అసోసియేషన్ నాయకులు ఐదుగురు కౌన్సిలర్లుగా ఎన్నిక కావడం తమకు ఎంతో సంతోషకరంగా ఉందన్నారు.కొత్తగా ఎన్నికైన పాలకవర్గం కోదాడ పట్టణ ప్రజల ఆకాంక్షాలు నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు తూనం కృష్ణ, సెక్రటరీ యలమందల నరసయ్య, వైస్ ప్రెసిడెంట్ చంద్రమౌళి, కోశాధికారి జానీ బాబా, జాయింట్ సెక్రటరీ కోటేశ్వర



రావు, సామా వెంకట్ రెడ్డి, ఉమ్మడి నల్గొండ జిల్లా గౌరవ అధ్యక్షులు పైడిమర్రి వెంకటనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల రామారావు రాష్ట్ర చైర్మన్ రామినేని శ్రీనివాస్, పెద్ది అంజయ్య, దొంగరి శ్రీను, గౌస్,తోట శ్రీను, గుండపునేని నాగేశ్వరరావు, విలాసకవీ నరసరాజు, ఆవుల బాబు తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ గా బీసీ మహిళకు ఇవ్వడం పట్ల బీసీ సంఘాల హర్షం

**– మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ని కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్**

మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 19:(తెలంగాణ పత్రిక):-



ఉమ్మడి నల్గొండ జిల్లాలో మున్సిపల్ చైర్మన్ లుగా బీసీలకు 50శాతం అవకాశం దక్కడం బీసీల సుదీర్ఘ పోరాట విజయమని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అన్నారు.మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్‌గా బీసీ మహిళకు అవకాశం కల్పించినందుకు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాలో 17 మున్సిపల్ చైర్మన్ లకు గాను బీసీలకు కాంగ్రెస్ పార్టీ 50 శాతం మున్సిపల్ చైర్మన్ లుగా అవకాశం కల్పించిందని గతంలో ఎన్నడూ లేని బీసీలు పెద్ద ఎత్తున విజయం సాధించారని అన్నారు. మేము ఎవరికీ వ్యతిరేకం కాదని మాకు రావలసిన వాటా కోసం మాత్రమే మేము ఉద్యమిసు_న్నామని అన్నారు. త్వరలో జరగబోయే ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో కూడా బీసీలకు జనరల్ స్థానాల్లో అవకాశం ఇవ్వాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యేని కోరారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, ఎర్రబెల్లి దుర్గయ్య, దోనేటి శేఖర్, గుండు నరేందర్, శ్రీరాములు, తదితరులు ఉన్నారు.

## మల్లేశ్వర స్వామి దర్శించిన జిల్లా బీఆర్ఎస్ నాయకుడు సోయం వీరభద్రం

**– జాతర చివరి రోజు సందర్భంగా మహాఅన్నదానం.**

**అశ్వారావుపేట ఆర్ సి, ఫిబ్రవరి19, తెలంగాణ పత్రిక.**

అశ్వారావుపేట మండలం మామిళ్ళవారిగూడెం గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ మల్లేశ్వర స్వామి వారి తీర్థ మహోత్సవాల్లో భాగంగా జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులు సోయం వీరభద్రం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాశివరాత్రి ఉత్సవాల చివరి రోజు సందర్భంగా ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికి ఆహ్వానించారు. ఆలయ కమిటీ సభ్యులు చింధిరాల నాగేంద్రరావు, సింగలాదేవి కనకం ఆహ్వానం మేరకు ఆలయానికి చేరుకున్న సోయం వీరభద్రం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించారు. అనంతరం మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మహాఅన్నదానం కార్యక్రమానికి రూ. 5,000లను విరాళంగా అందజేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వామివారి దివ్య ఆశీస్సులు సమస్త ప్రజలపై ఉండాలని సోయం వీరభద్రం ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జజ్జూరి వెంకన్నబాబు, మండల సీనియర్ నాయకులు కొనకళ్ల శ్రీనివాసరావు, కూరపాటి నరేష్,



బొల్లుకొండ చెన్నారావు, పానుగంటి లక్ష్మణ్ రావు, వన్నం బాబురావు, ధంతేనపల్లి పుల్లారావు,తాండ్ర యుగంధర్, మిండ శ్రీనివాస్ రావు, బోడపాటి సత్యనారాయణ, యాసం శ్రీనివాస్ రావు, ఉప్పల రాజశేఖర్ తదితర నాయకులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## కోట్లాది యువభారతీయులకు స్ఫూర్తి శివాజీ మహారాజ్

**– పలుస శంకర్ గౌడ్ జిల్లా అధ్యక్షులు సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా**

**తెలంగాణ పత్రిక శ్రీరంగాపూర్ మండల్ తేదీ 19 ఫిబ్రవరి 2026**

శ్రీరంగాపూర్ మండల కేంద్రం మరియు కంభాలపూర్ వెంకటాపూర్ కోదండ రామస్వామి యూత్ ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ కార్యక్రమం నిర్వహించారు. వివిధ గ్రామాలలో శివాజీ మహరాజ్ జన్మదిన వేడుకలో సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భముగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ కోట్లాది భారతీయులకు స్ఫూర్తి, మరాఠా వీరయోధుడు, భరతమాత ముద్దుబిడ్డ శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఆ మహావీరుడి ధైర్యం, ధర్మం, దేశభక్తి, పరిపాలనా దక్షతకు ప్రతీకగా నిలిచిన శివాజీ మహారాజ్ జీవితం ప్రతి ఒక్క భారతీయ యువతకు మార్గదర్శకం అన్నారూ. స్వరాజ్య స్థాపన కోసం ఆయన చేసిన పోరాటం, ప్రజల సంక్షేమం కోసం తీసుకున్న నిర్ణయాలు చరిత్రలో చిరస్మరణీయం అన్నారూ. ఈ సందర్భంగా వారి ఆశయాలను మనం అందరం ఆచరణలో పెట్టి సమాజ అభ్యున్నతికి కలిసి కృషి చేద్దాం అన్నారూ. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ ఉపసర్పంచ్ కళ్యాణికారి ఖాజా, బీఆర్ఎస్ నాయకులు పిఎసిఎస్ ప్రెసిడెంట్ జగన్నాథం నాయుడు, సుదర్శన్‌రెడ్డి, కవి



జనజ్వాల గంధం నాగరాజు, రిటైర్డ్ హెచ్ఎం భాలస్వామి, శ్రీరంగాపూర్ కంబాలాపూర్ వెంకటాపూర్,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి 15వ వార్షికోత్సవం






**భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 19**

నవభారత్ నేత్ర వైద్య కేంద్రం పాల్వంచ లో 15 ఏళ్లలో 28వేల ఉచిత కంటి ఆపరేషన్లు రాష్ట్రంలో ఏ ఒక్కరు కూడా కంటి సమస్యతో ఇబ్బంది పడవద్దు అనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఎల్. వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ, నవభారత్ నేత్ర వైద్య కేంద్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రామీణ ప్రాంత ప్రజలకు కంటి వెలుగుగా నిలిచింది పాల్వంచలో నవభారత్ సహకారంతో నవ నగర్ లో 2011 ఫిబ్రవరి 19న ఈ సంస్థను నెలకొల్పారు అప్పటినుంచి ఇప్పటివరకు ఈ సంస్థ ఆధ్వర్యంలో 5.40 లక్షల మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించగా 56వేల మందికి పైగా శాస్త్ర చికిత్సలు నిర్వహించారు వారిలో 27,728 మందికి ఉచితంగా శాస్త్ర చికిత్స చేసి మానవత్వాన్ని చాటుకున్నారు అనునిత్యం 215 మందికి పైగా జిల్లా నుంచి కాకుండా పొరుగు జిల్లాల నుంచి కంటి వ్యాధి గ్రహస్తులు ఈ ఆస్పత్రికి వచ్చి కంటి పరీక్షలు నిర్వహించుకుంటున్నారు ఆర్థిక స్తోమత లేకుండా నిరుపేదలైన వారికి పైసా ఖర్చు లేకుండా ఉచితంగా కంటి పరీక్షలు చేసి వారికి చూపు ప్రసాదించడం వీరి లక్ష్యం. ఆస్పత్రిలో అధునాతనమైన సుమారు కోటి విలువగల ఎక్యూమెంట్ తో కంటి ఆపరేషన్లు నిర్వహిస్తున్నారు. హైదరాబాద్ వంటి నగరాలతో సమానంగా కంటి పరీక్షలో నిర్వహించి శాస్త్ర చికిత్సలు చేయడంతో విశేష ఆదరణ పొందింది. సంపన్నుల నుంచి సామాన్యుల వరకు ఇక్కడే కంటి వైద్య చికిత్స పొందుతున్నారు. ఈ కేంద్రానికి అనుసంధానంగా జిల్లా వ్యాప్తంగా 10 సబ్ సెంటర్లను ( సుజాత నగర్, జూలూరుపాడు, తల్లాడ , కల్లూరు, టేకులపల్లి, ఎల్లందు, చంద్రుగుండ, మణుగూరు, ఆశ్వాపురం, & చర్ల) ఏర్పాటు చేసి మారుమూల గ్రామాలకు సైతం సేవలను విస్తృత పరుస్తున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన సెంటర్ ఛాంపియన్ డా. ఆదిత్య కపూర్, డా. హార్దిక్, డా. అనూష, డా. నికితా చౌదరి, డా ఐశ్వర్య శశి, & డా. రాజేష్ పాల్ నవభారత్ నేత్ర వైద్య కేంద్రం అడ్మినిస్ట్రేటర్ దేవిచందర్ రావు హైదరాబాద్ నుండి విచ్చేసిన అసిస్టెంట్ డైరెక్టర్ నరేష్ రావు, రీజనల్ హెడ్ సందీప్ రావు హాస్పిటల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

**నిరుపేదలకు ఉచిత వైద్యం**

దేవిచందర్ రావు అడ్మినిస్ట్రేటివ్ అధికారి మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎల్ వి ప్రసాద్ వైద్యశాల నిర్మించడం ఇక్కడ ఉన్న ప్రజలకు ఒక వరం లాంటిది. కంటి చూపు తగ్గి రుగ్మలతో ఇబ్బంది పడుతున్న నిరుపేదలకు ఉచిత కంటి ఆపరేషన్లు ఎల్.వి. ప్రసాద్ కంటి ఆసుపత్రి ద్వారా నిర్వహిస్తున్నామని వారికి సైతం కార్పొరేట్ స్థాయిలో తక్కువ ఖర్చుతో అన్ని రకాల కంటి పరీక్షలు అందజేస్తున్నామన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి19:(తెలంగాణ పత్రిక):–**



వేములపల్లి మండలం సల్కునూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళు లబ్ధిదారులు పగిళ్ళ నాగమ్మ– దుర్గయ్య మిర్యాలగూడ మండలం తకెళ్ళపాడు గ్రామానికి చెందిన లబ్ధి దారులు చెవగోని వెంకన్న నూతన ఇందిరమ్మ ఇళ్ళను శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులు ప్రజా ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పాటైనా రెండున్నర సంవత్సరాలలో మన మిర్యాలగూడ నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి పేద కుటుంబాల సొంత ఇంటి కలను నెరవేర్చాము అని అన్నారు. అతి త్వరలోనే మిర్యాలగూడ పట్టణంలో కూడా 2500 ఇళ్లకు శ్రీకారం చుట్టబోతున్నాము అని అన్నారు. గత ప్రభుత్వంలో పేద ప్రజల సంక్షేమం పక్కకు పెట్టి కమిషన్ ల కోసం రాష్టాన్ని అప్పుల కుప్పగా చేసింది అని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో పేద కుటుంబాలకు సన్నబియ్యం, నూతన రేషన్ కార్డులు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇందిరమ్మ ఇళ్ళు లాంటి అనేక సంక్షేమాలను పేద ప్రజలకు అందించి వారి అందరి ఆశీస్సులతో మొన్న జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో నిన్న జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వానికి ప్రజలు నిరాజనాలు పలికి అధిక స్థానాల్లో ఆశీర్వధించారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సల్కనూర్ సర్పంచ్ సతీష్ తకెళ్ళపాడు సర్పంచ్ చిటికల సుజాత కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మసీదుకు సైరన్ బహుకరించిన సర్పంచ్ మల్లెల భాగ్యమ్మ

**– సర్పంచ్ ను సన్మానించిన మసీదు కమిటీ సభ్యులు**



**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– ఫిబ్రవరి 19. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):**

మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలం కేంద్రంలో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని, మత సామరస్యం వెల్లివిరిసింది. ముస్లిం సోదరుల ఉపవాస దీక్షలకు, ప్రార్థన సమయాల ను సూచించడానికి వీలుగా, స్థానిక సర్పంచ్ మల్లెల భాగ్యమ్మ సైరన్ ను బహుకరించారు. మసీదు కమిటీ అధ్యక్షుడు అజ్మీర్, కమీటి సభ్యులు పాల్గొని సర్పంచ్ మల్లెల భాగ్యమ్మకు ధన్యవాదాలు తెలిపారు. కుల మతాలకు అతీతంగా అందరం కలిసి మెలిసి ఉండాలనే సంకల్పంతో ఈ సైరన్ ను ముస్లిం సోదరులకు బహూకరించినట్లు కొత్తగూడ సర్పంచ్ మల్లెల భాగ్యమ్మ తెలిపారు.

## ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బట్టు కరుణాకర్ మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్ వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ లకు ఘన సన్మానం!



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19 తెలంగాణ పత్రిక :**

భూపాలపల్లి జిల్లాలోని చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బట్టు కర్ణాకర్, మున్సిపాలిటీకి నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ లను గురువారం చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో ఘనంగా సన్మానం చేపట్టారు.

## శివాజీ 396 వ జయంతి సంగారెడ్డిలో ఫోరమ్ నాయకుల ఘన నివాళి



**సంగారెడ్డి ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....**

సంగారెడ్డి జిల్లా కేంద్రం చత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతిని ఫోరం ఫర్ బెటర్ సంగారెడ్డి నాయకులు ఘనంగా నిర్వహించారు. శివాజీ చౌక్ వద్ద శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఫోరం అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర మాట్లాడుతూ, శివాజీ మహారాజ్ భారత దేశ పోరాట చరిత్రలో వీరుడుగా బహుజన చక్రవర్తిగా నిలిచారని చిన్ననాటి నుంచి భారతీయుల సంస్కృతి ఆత్మ గౌరవం కోసం పోరాడారని తెలిపారు. ఆయన చేసిన సాహసాలు ఎవరు చేయరని అలాంటప్పుడు ఆయనను శివాజీ మహారాజ్, ఆయనను ఒక దేవుడిలా కొలుస్తారని హిందువులందరూ పెద్ద సంఖ్యలో శివాజీ మహారాజ్ కు భజనలు కీర్తనలు చేసి దేవుడు లాంటి వాడిగా కొలుస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో ఫోరం నాయకులు, సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

**తెలంగాణ పత్రిక దమ్మపేట ఫిబ్రవరి 19**



దమ్మపేట మండలం నాగుపల్లి గ్రామంలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా బంజారా సోదరులు ఘనంగా నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ బోధనలు సమాజ అభివృద్ధికి ఎంతో దోహదపడ్డాయి అన్నారు సేవాభావంతో సామరస్యంతో ముందుకు సాగాలని సూచించారు. బంజారా సమాజ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని వారి ఆర్థిక పురోగతికి అవసరమైన సహకారం అందించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు స్థానిక ప్రజాప్రతినిధులు బంజారా కుల పెద్దలు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక


## కామారం తండాలో మద్య నిషేధం



మెదక్ జిల్లా చిన్న శంకరంపేట ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక)

చిన్నశంకరంపేట మండలం కామారం గిరిజన తండాలో గ్రామ సర్పంచ్ హలవత్ మోహన్ నాయక్. గ్రామసభ గురువారం నిర్వహించారు. గ్రామంలో మద్య నిషేధం చేపట్టాలని కోరగా గ్రామ పెద్దలు వార్డు సభ్యులు మద్య నిషేధంపై తీర్మానం చేశారు. ఈనెల 25 నుండి గ్రామంలో బెల్ట్ షాపులు ద్వారా మద్యం అమ్మరాదని, ఒకవేళ ఎవరైనా అమ్మితే రూ. 25 వేల రూపాయలు జరిమానా విధిస్తామని, పట్టించిన వారికి రూ. 500 రూపాయలు నగదు అందిస్తామని తీర్మానంలో పేర్కొన్నారు. బెల్ట్ షాపుల ద్వారా యువకులు మద్యానికి బానిసై అనారోగ్య పాలవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గం గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## శివాజీ స్ఫూర్తితో యువకులు నడవాలి యువకుల ర్యాలీ




మెదక్ జిల్లా చిన్న శంకరంపేట ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక )

చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా మండలంలోని చందంపేటలో గురువారం హనుమాన్ సేవాసమితి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. హనుమాన్ సేవ సమితి అధ్యక్షుడు పెంటస్వామి సర్పంచ్ నాయిని ప్రవీణ్ కుమార్. కార్యక్రమంలో ఉపసర్పంచ్ నర్సింలు పంచాయతీ కార్యదర్శి పద్మ, జిల్లా పరిషత్ శ్రీనివాస్, ప్రభు, శివప్రసాద్, వార్డు సభ్యులు లావణ్య గౌతమి, రామకృష్ణ నర్సింలు,శ్రీనివాస్, నరేష్,బాలరాజు గౌడ్, భరత్,రాజు,నవీన్ గౌడ్, యూత్ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఢిల్లీకి బయలుదేరిన సంగారెడ్డి టిసిసిపి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

సంగారెడ్డి ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...



సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే టిసిసిపి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఢిల్లీకి బయలుదేరారు. విహెచ్, కుసుమ కుమార్‌కి రాజ్యసభ అవకాశం ఇవ్వాలంటున్న జగ్గారెడ్డి. రెండు రోజులు పాటు ఢిల్లీలో ఉండి నాయకులతో మాట్లాడి రాజ్యసభ అవకాశం తెలంగాణ సభ్యులకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేసి అవకాశం ఉంది. ఇలాంటి అప్పుడు ప్రత్యేకంగా ఆయన ట్రైన్ లోనే ఢిల్లీకి బయలుదేరిన సంగతి అందరికీ తెలిసినదే ఇలాంటి అప్పుడు రాజ్యసభ అవకాశం కోసం తెలంగాణ ప్రజలకు దక్కాలని ఆయన ఆకాంక్షను అందరూ నెరవేర్చాలని జగ్గారెడ్డి ఢిల్లీ పెద్దలకు విన్నవించేందుకు బయలుదేరి వెళ్లడం జరిగినది. ఇలాంటి అప్పుడు అందరూ ఆమోదయోగ్యంగా ఎన్నుకొని వారికి రాజ్యసభ అవకాశం ఇవ్వవలసినదేనని జగ్గారెడ్డి పెద్దలతో కలిసి మాట్లాడడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## నేరాల ఛేదనలో పోలీస్ జాగిలాల సేవలు కీలకం

– జగిత్యాల జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 19

జిల్లా పోలీస్ విభాగానికి చెందిన రాఖీ అనే నూతన పోలీస్ జాగిలం ఐఐటీఏ మొయినాబాద్ లో 8 నెలల శిక్షణ ను విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకొని జిల్లా కి వచ్చిన సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన డాగ్ హ్యాండ్లర్ రమేష్ కి ఎస్పి సర్టిఫికెట్ అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,నేరాల ఛేదనలో పోలీస్ జాగిలాల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. పేలుడు పదార్థాల గుర్తింపు,మాదక ద్రవ్యాల స్వాధీనం, నిందితుల గాలింపు, తప్పిపోయిన వ్యక్తుల ఆచూకీ గుర్తించడం వంటి కీలక సందర్భాల్లో జాగిలాల సేవలు అమూల్యమని తెలిపారు. ఆధునిక కాలంలో నేరస్తులు కొత్త పద్ధతులు అవలంబిస్తున్న నేపథ్యంలో శిక్షణ పొందిన జాగిలాలు పోలీస్ విభాగానికి బలమైన ఆధారంగా నిలుస్తాయని అన్నారు. కఠినమైన శిక్షణతో మానసికంగా,శారీరకంగా దృఢంగా తయారైన రాఖీ జాగిలశీ జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో మరింత సమర్థంగా సేవలందిస్తుందని అన్నారు. జాగిలాలను నిర్వహించే సిబ్బంది మరింత అంకితభావంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో రిజర్వ్ ఇన్స్పెక్టర్ సైదులు, హెడ్ కానిస్టేబుల్ కూర్మ రావు, కానిస్టేబుల్లు రమేష్, నాంపల్లి పాల్గొన్నారు

# కల్లూరులో చత్రపతి శివాజీ మహారాజ్ వేడుకలు

పోతంగల్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 19.


భారతీయ వీరత్వానికి, పౌరుషానికి ప్రతీక అయిన ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు కల్లూరు గ్రామంలో అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. గ్రామ యువకులు మరియు పెద్దలు కలిసి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రామ నడిబొడ్డున కాషాయ జెండాను ఆవిష్కరించారు. 'జై శివాజీ.. జై భవాని' అనే నినాదాలతో కల్లూరు పురవీధులు మారుమోగాయి. జెండా ఆవిష్కరణ అనంతరం శివాజీ మహారాజ్ చిత్రపటంతో ఊరేగింపు నిర్వహించారు. గ్రామ ప్రధాన వీధుల గుండా సాగిన ఈ ర్యాలీలో యువత పెద్ద ఎత్తున పాల్గొని శివాజీ మహారాజ్ చేసిన పోరాటాలను, ఆయన ఆశయాలను స్మరించుకున్నారు. హిందూ ధర్మ రక్షణలో శివాజీ చూపిన ధైర్యసాహసాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెన్నూరి రాంరెడ్డి, విల్లెజ్ కమిటీ అధ్యక్షులు పాశం బాలకృష్ణ, గ్రామ పెద్దలు మక్కయ్య, మేత్రి చరణ్, శివాజీ యూత్



అధ్యక్షులు గొల్ల రాకేష్,చరణ్, మల్లేష్, గంగాధస్, విజయ్, విట్టల్, నిరడి సాయి కుమార్,వెంకటేష్, గంగారాంహనుమాన్ మాలధారణ స్వాములు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## నూతన చైర్మన్ పిండి జయరాముడు, వైస్ చైర్మన్ విక్రమ్, కౌన్సిలర్ల బాధ్యతల స్వీకార మహోత్సవం






– అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)19/02/26

జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గం అలంపూర్ మున్సిపాలిటీ పరిధిలో నేడు మున్సిపాలిటీ కార్యాలయం చైర్మన్ కార్యాలయంలో కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే గారికి బొకేతో స్వాగతం పలకడం జరిగింది. అనంతరం పూజా కార్యక్రమాలతో ప్రారంభం: పాలకవర్గంలో ఎలాంటి ఒడిదుడుకులు రాకుండా, పాలన సజావుగా కొనసాగేలా వేదపండితుల సమక్షంలో పూజలు నిర్వహించారు. బాధ్యతల స్వీకారం చేపట్టిన నూతన చైర్మన్ పిండి జయరాముడు , వైస్ చైర్మన్ పి.విక్రమ్ , 3వ వార్డు కౌన్సిలర్ ఆసిఫ్ ఖాన్ , 7వ వార్డు కౌన్సిలర్ మోహన్ రెడ్డి , 9వ వార్డు కౌన్సిలర్ కే మాధురి (తండ్రి శేఖర్ రెడ్డి) తమ బాధ్యతలను స్వీకరించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ గౌరవనీయులైన ఉమ్మడి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి గారు మరియు అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు గార్ల ఆశీర్వాదంతో నేడు మాకు ఇంత ఘనమైన విజయాన్ని చేకూర్చిన ప్రజలకు మరొకసారి హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిషనర్ శంకర్ గారు, మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## 90 లక్షల సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన రింగ్ రోడ్ సెంటర్ అభివృద్ధికి శ్రీకారం

– ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి ఘనంగా జన్మదిన వేడుకలు.

అశ్వారావుపేట ఆర్ సి, ఫిబ్రవరి 19, తెలంగాణ పత్రిక.

అశ్వారావుపేట మండల కేంద్రంలోని రింగ్ రోడ్ సెంటర్ వద్ద రూ.90 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రింగ్ రోడ్ సెంటర్‌లో తరచుగా ఎదురవుతున్న రహదారి సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించడమే ఈ పనుల ప్రధాన లక్ష్యమని తెలిపారు. సీసీ రోడ్డు నిర్మాణం పూర్తయిన అనంతరం వాహనదారులు, వ్యాపారులు మరియు స్థానిక ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా సదుపాయం అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులను నాణ్యతతో చేపడుతున్నామని, మండల కేంద్రాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తుమ్మా రాంబాబు, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, మున్సిపల్ చైర్మన్ జూపల్లి శశికళ, వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, మున్సిపల్ కౌన్సిలర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా

అశ్వారావుపేట ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పార్టీ నాయకులు, కార్యకర్తలతో



కలిసి హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఖమ్మం పార్లమెంట్ పరిధిలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదల మరియు ప్రజల సమస్యల పరిష్కారంలో ఎంపీ రఘురాం రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని అన్నారు. పార్లమెంట్‌లో ప్రజల తరఫున బలమైన స్వరం వినిపిస్తూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న నాయకుడిగా ఆయన ముందువరుసలో ఉన్నారని కొనియాడారు. రాబోయే కాలంలో ఆయురారోగ్యాలతో ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షిస్తూ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

## మున్సిపల్ చైర్ పర్సన్‌కు లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

కోదాడ : ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక)

కోదాడ మున్సిపాలిటీ నూతన చైర్‌పర్సన్‌గా ఎన్నికైన ఎర్నేని కుసుమ వెంకట రత్నం బాబు దంపతులను ది కోదాడ లారీ అసోసియేషన్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. గురువారం పట్టణంలోని వారి నివాసంలో అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కుసుమ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టడం పట్టణానికి గర్వకారణమని, ఆమె నాయకత్వంలో కోదాడ మున్సిపాలిటీ ఆదర్శవంతంగా తీర్చిదిద్దబడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.పట్టణ ప్రజలకు నిరంతరం సేవలందిస్తూ మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. అదేవిధంగా తమ అసోసియేషన్ నాయకులు ఐదుగురు కౌన్సిలర్లుగా ఎన్నిక కావడం తమకు ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. కొత్తగా ఎన్నికైన పాలకవర్గం కోదాడ పట్టణ ప్రజల ఆకాంక్షాలు నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు తూనం కృష్ణ, సెక్రటరీ యలమందల నరసయ్య, వైస్ ప్రెసిడెంట్ చంద్రమౌళి, కోశాధికారి జానీ బాబా, జాయింట్ సెక్రటరీ కోటేశ్వరరావు, సామా వెంకట్ రెడ్డి,



ఉమ్మడి నల్గొండ జిల్లా గౌరవ అధ్యక్షులు పైడిమర్రి వెంకటనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల రామారావు రాష్ట్ర చైర్మన్ రామినేని శ్రీనివాస్, పెద్ది అంజయ్య, దొంగరి శ్రీను, గౌస్,తోట శ్రీను, గుండపునేని నాగేశ్వరరావు, విలాసకవీ నరసరాజు, ఆవుల బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 19. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):

మహబూబాబాద్ జిల్లా, శుక్రవారం రోజున గూడూరు మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో, చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా హిందువులంతా కలిసి, చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహంతో భారీగా హిందూ మిత్రులతో కలిసి, ఘనంగా శివాజీ జయంతి యాత్రను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన, గూడూరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ సునీత కోమ్మాలు నాయక్, వారితో పాటు గూడూరు మండలం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, గూడూరు మేజర్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ చంటి స్వామి, శివాజీ యువసేన కమిటీ సభ్యులు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో సంత్ సేవాలాల్ శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం

సంగారెడ్డి ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...

సంగారెడ్డి పట్టణంలోని సాయిబాబా దేవాలయ కమాన్ వద్ద సంతు సేవాలాల్ శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని శివాజీ సేన సభ్యులు, మాజీ కౌన్సిలర్ ఉదయ భాస్కర్ తెలిపారు. గురువారం సంగారెడ్డిలో భారీ ర్యాలీతో బయలు దేరినటువంటి శివాజీ సేన సభ్యులు యొక్క మాజీ కౌన్సిలర్ ఉదయభాస్కర్ మాట్లాడుతూ సంగారెడ్డిలో బైపాస్ రోడ్డు విస్తరణ పూర్తయిన తర్వాత విగ్రహం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. దీనికి అతిథులుగా చాలా మంది హిందూ విద్యార్థిని విద్యార్థులు బైకులపై వారు ర్యాలీగా వచ్చి విగ్రహం వద్ద బైపాస్ రోడ్డు విస్తరణ తర్వాత ఏర్పాటు చేసుకునే సంతోష్ సేవాలాల్ శివాజీ విగ్రహ స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఆయన స్ఫూర్తి ఆయన ధైర్యం ఎవరి వల్ల కాదని అలాంటప్పుడు ఆయన విగ్రహం కోసం ఏర్పాటు చేసిన స్థలం దగ్గర విగ్రహం ఏర్పాటు చేసి అందరూ పూలమాలతో సత్కరించారు. అదే స్థలంలో బైపాస్ రోడ్డు పనులు పూర్తయిన తర్వాత యుగాన్ని ఆవిష్కరిస్తామని



అందరూ తెలపడం సంగారెడ్డిలో ఎక్కడ లేదు కాబట్టి అక్కడ శివాజీ విగ్రహం స్థాపించడం మంచిదేనా అని పిలుపునిచ్చారు. సంత్ సేవాలాల్ శివాజీ మహారాజ్ అంటే హిందువులందరికీ దేవుడేనని పిలుపునివ్వడం జరిగినది.

# మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా అవగాహన సదస్సు

- గూడూరు ఎక్సైజ్ సిఐ ఎన్ బిక్షపతి ఆధ్వర్యంలో

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 19. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):

మహబూబాద్ జిల్లా, శుక్రవారం రోజున మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి బి. కిరణ్ ఆదేశాల మేరకు, గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజ్, కేసముద్రం కల్వల మోడల్ స్కూల్ లలో గూడూరు ఎక్సైజ్ సీఐ ఎన్. బిక్షపతి ఆధ్వర్యంలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన సదస్సు లను నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులలో మత్తుకు దూరం - భవిష్యత్తుకు దగ్గర. యువత డ్రగ్స్ బారిన పడొద్దని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలనీ విద్యార్థులకు ఈ సందర్భంగా సిఐ ఎన్. బిక్షపతి విద్యార్థుల ను ఉద్దేశించి ప్రసంగిస్తూ కీలక అంశాలను వెల్లడించారు. ఆరోగ్య వినాశనం:- డ్రగ్స్ అలవాటు వల్ల శారీరక ఆరోగ్యమే కాకుండా, మానసిక స్థితి కూడా పూర్తిగా దెబ్బతింటుందని, ఇది ప్రాణాంతకమని హెచ్చరించారు. చట్టపరమైన చర్యలు :- మత్తు పదార్థాల విక్రయం లేదా వినియోగం నేరమని, దీనివల్ల విలువైన కెరీర్ నాశనమవుతుందని గుర్తుచేశారు. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. విద్యార్థుల పాత్ర :- విద్యార్థులు కేవలం చదువు పైనే కాకుండా, సామాజిక బాధ్యతగా తమ చుట్టు పక్కల వారిని కూడా మత్తుకు దూరంగా ఉండేలా ప్రోత్సహించాలని పిలుపునిస్తూ ఇట్టి విషయం లో తల్లిదండ్రుల బాధ్యత గురించి చెప్పుతూ, పిల్లల ప్రవర్తనలో మార్పులను గమనిస్తూ ఉండాలని, వారిని



సరైన మార్గంలో నడిపించాలని సూచించారు. తదానంతరం ఎక్సైజ్ సీఐ. ఎన్. బిక్షపతి విద్యార్థులతో మత్తు పదార్థాలకు వ్యతిరేకం గా పోరాడుదామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లో కల్వల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పరిమి నవీన్, ఉపాధ్యాయులు వీరబాబు, ఫిలిప్స్, సురేందర్, ప్రవళిక, పీడీ లలిత, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఈ. మల్లికార్జున్, అధ్యాపకులు డాక్టర్ సిహెచ్. నర్సయ్య, సిహెచ్. స్వాతి, ఆర్. వెంకటేశ్వర్లు,ఎక్సైజ్ శాఖ ఎస్సై. యాకుబ్, సిబ్బంది సుధాకర్, నరేష్, గద్దర్, సాయి రామ్ పాల్గొన్నారు.

# మామ్ ఎక్స్‌ప్రెస్ టోల్ ప్లాజా నిర్లక్ష్యంతో కూలీల ప్రాణాలతో చెలగాటం

- భద్రతా కార్డులు, ఇన్సూరెన్స్ లేని బతుకులు
- యాజమాన్యం పై మండిపడుతున్న బాధితులు

మాడుగులపల్లి/నల్గొండ/ఫిబ్రవరి 19:(తెలంగాణ పత్రిక):-

నార్కట్‌పల్లి-అద్దంకి హైవేపై మాడుగులపల్లి మండల కేంద్రంలో జరిగిన ఘోర ప్రమాదం టోల్ ప్లాజా యాజమాన్యం యొక్క అట్టడుగు భద్రతా ప్రమాణాలకు అద్దం పడుతోంది మామ్ ఎక్స్‌ప్రెస్ టోల్ ప్లాజా పరిధిలో పనిచేస్తున్న కూలీలపైకి లారీ దూసుకెళ్లిన ఘటనలో పలువురు ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడు తుండటం స్థానికంగా తీవ్ర ఆగ్రహాన్ని కలిగిస్తోంది డబ్బు వసూళ్లపై ఉన్న శ్రద్ధ ప్రాణాలపై లేదా? హైవేపై పనులు జరుగుతున్నప్పుడు కనీస భద్రతా నియమాలు పాటించడంలో టోల్ ప్లాజా యాజమాన్యం పూర్తిగా విఫలమైందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి వాహనదారులను అప్రమత్తం చేసేందుకు కనీసం హెచ్చరిక బోర్డులు గానీ, బారికేడ్లు గానీ ఏర్పాటు చేయకపోవడం వల్లే ఈ ఘోరం జరిగిందని ప్రత్యక్ష సాక్షులు వాపోతున్నారు. ఈ ప్రమాదం నేపథ్యంలో టోల్ ప్లాజా వద్ద పనిచేసే కార్మికులు స్థానికులు యాజమాన్యం ముందు కీలక డిమాండ్లను ఉంచారు భద్రతా కార్డులు సేఫ్టీ కార్డ్స్ విధి నిర్వహణలో ఉన్న ప్రతి కూలీకి అధికారికంగా భద్రతా గుర్తింపు కార్డులు జారీ చేయాలి. పక్కా ఇన్సూరెన్స్ హైవేపై ప్రాణాలకు తెగించి పనిచేస్తున్న కూలీలందరికీ మామ్ ఎక్స్‌ప్రెస్ యాజమాన్యమే ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించి, బీమా సౌకర్యం కల్పించాలి



ప్రస్తుతం ఆసుపత్రిలో ఉన్న బాధితుల వైద్య ఖర్చులన్నీ యాజమాన్యమే భరించాలి వారి కుటుంబాలకు భారీ నష్టపరిహారం చెల్లించాలి యాజమాన్యం బాధ్యత వహించాలి టోల్ గేట్ల వద్ద ముక్కుపిండి వసూళ్లు చేసే టోల్ ప్లాజా నిర్వాహకులు, తమ దగ్గర పనిచేసే కూలీల ప్రాణాలకు మాత్రం భద్రత కల్పించడం లేదని కార్మిక సంఘాలు మండిపడుతున్నాయి. సరైన రక్షణ కవచాలు రిఫ్లెక్టివ్ జాకెట్లు, ఇన్సూరెన్స్ గ్యారెంటీ లేకపోతే పనులు నిలిపివేస్తామని హెచ్చరిస్తున్నారు ప్రస్తుతం మిర్యాలగూడ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కూలీల పరిస్థితి విషమంగా ఉండటంతో, పోలీసులు ఈ ఘటన పై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన టోల్ ప్లాజా యాజమాన్యం పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# కొరపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ

- విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలీ.
- విద్యతోనే బంగారు భవిష్యత్తు. వార్డు సభ్యులు హరీష్ యాదవ్.

హుజూరాబాద్ ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక)

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం కొరపల్లి గ్రామంలో విద్యార్థులకు అండగా నిలిచారు 4వ వార్డు సభ్యులు నల్లగాష హరీష్ యాదవ్. పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థుల కోసం ఆయన ప్రత్యేక చొరవ తీసుకున్నారు. కొరపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు, వార్డు సభ్యులు నల్లగాష హరీష్ యాదవ్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, స్కేళ్లు మరియు పలు రకాల విద్యా వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి హరీష్ యాదవ్ మాట్లాడుతూ.. చదువుతోనే బంగారు భవిష్యత్తు సాధ్యమవుతుందని అన్నారు. పదవ తరగతి అనేది విద్యార్థుల భవిష్యత్తుకు తొలిమెట్టు అని, విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్షల్లో



100 శాతం ఉత్తీర్ణత సాధించాలని, కరీంనగర్ జిల్లాలోనే కొరపల్లి గ్రామం ఆదర్శంగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ కందికట్ల మధుసూదన్, ఉప సర్పంచ్ బక్కతట్ల రాజు, నల్లగాష నరేష్ యాదవ్, పాఠశాల ఉపాధ్యాయ బృందం వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# టాక్లిలో బాల్య వివాహాల పై అవగాహన

పోతంగల్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 19.



పోతంగల్ మండలంలోని టాక్లీ అంగన్వాడి కేంద్రంలో బాల్య వివాహాలపై చైల్డ్ హెల్ప్ లైన్ టీం జోష్న దేవి అనిత గ్రామంలోని బాలికల తల్లులకు మహిళలకు అవగాహన కల్పించారు. చదువుకునే బాలికలకు మైనర్ బాలికలకు తల్లిదండ్రులు తొందరపడి పెళ్లిళ్లు చేయొద్దన్నారు. వారు మాట్లాడుతూ బాల్యవివాహాలు బిక్షాటన చేస్తున్న పిల్లలు లైగింక వేధింపులకు గురవుతున్న బాలలు ఇంటి నుండి పారిపోయిన బాలలు బాల కార్మికులు వేధింపులు మరియు హింసకు గురి అవుతున్న పిల్లలు అక్రమ రవాణాకు గురి అవుతున్న బాలలు తప్పిపోయిన బాలలు వారందరినీ అనేక రకాలుగా ఆపదలన్న పిల్లలకు తక్షణ సహాయం కొరకు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా తక్షణమే ఆపదలున్నవారికి సహాయం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పద్మావతి సాయికిరణ్ రామ్ గంగానగర్ సర్పంచ్ అంగన్వాడి సూపర్వైజర్ వెంకటరమణమ్మ అంగనవాడి టీచర్లు ప్రేమలత అనిత శాంతమ్మ రామ గంగనగర్ సర్పంచ్ వార్డు మెంబర్లు పిల్లల తల్లులు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నీలోజిపల్లి గ్రామంలో శివ-పార్వతి కళ్యాణ మహోత్సవం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 19, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం నీలోజిపల్లి గ్రామంలో గురువారం ఉదయం 7 గంటలకు గ్రామ దేవాలయాలకు మహాలక్ష్మి అమ్మవారు, పోచమ్మ తల్లి, నల్ల పోచమ్మ తల్లి, దుర్గమ్మ ఆలయాలకు గడప పెట్టడం జరిగింది. ఉదయం 10 గంటల నుండి నీలకంఠేశ్వర స్వామి సహిత ఆంజనేయ స్వామి దేవాలయంలో అంగరంగ వైభవంగా శివ కళ్యాణం ఘనంగా నిర్వహించారు. శివ పార్వతి కళ్యాణ మహోత్సవంలో గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్-దివ్య దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ ప్రజలందరూ వచ్చి ఇట్టి కళ్యాణ మహోత్సవాన్ని విజయవంతం చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం శివపార్వతులను డప్పు సప్పుల్లతో ఘనంగా ఊరేగింపు చేశారు.

## సంగారెడ్డి జిల్లా కంది సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైది గుండెపోటుతో మృతి




సంగారెడ్డి ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి..

సంగారెడ్డి జిల్లా కంది సెంట్రల్ జైల్లో గురువారం విట్టల్ (58) అనే ఖైదీ గుండెపోటుతో మృతి చెందారు. అత్యాయత్నం కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న ఆయనకు జైల్లోనే అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఆయన గ్రామం వట్టిపల్లి మండలం మరవెల్లి గ్రామానికి చెందిన విట్టల్‌గా గుర్తించారు. ఆయన మృతితో కుటుంబ సభ్యులు విషాదంలో మునిగిపోయారు.

## యూరియా సమస్యల పై అగ్రికల్చర్ జెడి, అధికారులతో సమీక్ష సమావేశం ఎమ్మెల్యే బిఎల్ఆర్





మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 19:(తెలంగాణ పత్రిక):-

ఈరోజు మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు నియోజక వర్గంలో యూరియా సమస్యలపై శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అగ్రికల్చర్ జేడీ నియోజకవర్గ అగ్రికల్చర్ అధికారులు, రైతులతో కలిసి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో రానున్న వారం రోజులు చాలా కీలకం కావున ఈ వారం రోజులు రైతులకు ఇప్పటివరకు ఇచ్చిన యూరియా కంటే అధికంగా స్టాక్ సొసైటీలలో ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ కి ఫోన్ చేసి తెలియజేయడం జరిగింది. వెంటనే సానుకూలంగా స్పందించిన కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ రానున్న వారం రోజులు రైతులకు సరిపడే యూరియాను అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ఈ వారం రోజులు అప్రమతంగా ఉంటూ ఈ అవకాశాన్ని సాధ్వినియోగం చేసుకొని యూరియాను బుక్ చేసుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ జ్యోతి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)19/02/26

ఈరోజు జోగులాంబ గద్వాల జిల్లా, ఐజ ఎమ్మార్వో కార్యాలయంలో మండల తాసిల్దార్ జ్యోతి గారిని మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఐజ పట్టణ సమగ్ర అభివృద్ధికి మరియు వివిధ అభివృద్ధి పనులకు రెవెన్యూ శాఖ తరపున పూర్తి సహకారం అందించాలని చైర్మన్ కోరారు. దీనిపై ఎమ్మార్వో సానుకూలంగా స్పందిస్తూ, పట్టణ ప్రగతికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. పాల్గొన్న ముఖ్యులు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మాల నరసింహులు , మాజీ ఎంపీ సుందర్ రాజు , బీఆర్ఎస్ నాయకులు అశ్వమారప్ప , ఎల్.ఐ.సి తిమ్మప్ప , నర్సప్ప , అశ్వ పెద్దయ్య , బాబి , నాగరాజు, సతీష్ నాయకులు తుప్పత్రాల వీరేష్ మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీలకు ఫర్నిచర్ పంపిణీ

- ప్రాంత అభివృద్ధి కోసం ఎక్కడికైనా వెళ్తా.
- సంవత్సరంలో ఒక నెల గ్రామాభివృద్ధికి కేటాయించండి.
- ప్రముఖ వ్యాపార వేత్త తిమ్మయ్యగారి సుభాష్ రెడ్డి




కామారెడ్డి , ఫిబ్రవరి 19, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గంలో సామాజిక దృక్పథంతో గ్రామ పంచాయతీ కార్యాలయాలకు ఫర్నిచర్ అందజేయాలన్న దృక్పథంతో ప్రముఖ వ్యాపార వేత్త తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి విశిష్ట కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. గ్రామీణ పరిపాలన వ్యవస్థను బలోపేతం చేయాలనే లక్ష్యంతో, తన సొంత ఖర్చుతో ప్రతి గ్రామ పంచాయతీకి సుమారు రూ. 2. లక్షల విలువైన ఆధునిక ఆఫీస్ ఫర్నిచర్‌ను అందించేందుకు ముందుకు వచ్చారు. కాగా గ్రామ పంచాయతీలు ప్రజలకు అందించే సేవలు మరింత సమర్థవంతంగా,పారదర్శకంగా కొనసాగేందుకు తగిన వసతులు అవసరమని భావించిన సుభాష్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు.

## శ్రీ కొడవటంచ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం నూతన చైర్మన్ పాలకవర్గంను టేకుమట్ల కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సతీష్ గౌడ్ సన్మానం!



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19 తెలంగాణ పత్రిక :

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని రేగొండ మండలం కొడవటంచ శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం నూతన చైర్మన్ పాలకవర్గమును గురువారం టేకుమట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. నూతన చైర్మన్ గా నామినేని సంపత్ రావు తో పాటు 13 మంది పాలకవర్గాన్ని గురువారం నియమించగా వారికి కోటగిరి సతీష్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో పూలమాలతో ఘనంగా సత్కరించారు.

## ఆత్మకూరులో ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 19

ఆత్మకూరు మున్సిపాలిటీ కేంద్రంలో ఆరెకటికే ఆధ్వర్యం లో చత్రపతి శివాజీ జయంతి వేడుకలను మున్సిపల్ చైర్ పర్సన్ నాగమణి రాజేష్ వైస్ చైర్మన్ నల్లగొండ శ్రీనివాసులు మహేష్ సార్ ఆరెకటిక మండల అధ్యక్షులు దశరథ మండల వైస్ ప్రెసిడెంట్ వారకటిక తులసి రామ్ మాజీ ఉప సర్పంచ్ గంగ పట్టణ ప్రెసిడెంట్ తిప్పాజి మల్ల పట్టణ ఉపాధ్యక్షులు చిన్న నరసింహారావు ఎం శంకరు పెద్ద నరసింహ రావు ఆనందు అశోక్ ప్రభాకర్ జ్ఞానేశ్వరి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి కొరకు త్వరలో నిధులు మంజూరు

- వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి

తెలంగాణ పత్రిక శ్రీరంగపూర్ మండల్ తేదీ 19 ఫిబ్రవరి 2026

గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా వనపర్తి నియోజకవర్గం శాసన సభ్యులు గౌరవనీయులు శ్రీ తూడి మెగారెడ్డి శ్రీ రంగాపురం మండల కేంద్రానికి వచ్చినప్పుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ హరి రాజు, శటమోని రామచందర్ యాదవ్, వీరి ఆధ్వర్యంలో శ్రీరంగాపురం గ్రామాభివృద్ధి కొరకు కోరిన నిధులలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం రెండు కోట్ల రూపాయల కు ప్రపోజల్స్ ముఖ్యమంత్రికి ఇవ్వడం జరిగినది, తొందరలోనే అనుమతులు తెచ్చి ఇస్తాను పనులు ప్రారంభిందురు అని ఈరోజు వనపర్తి లో ఎమ్మెల్యే నివాసంలో శ్రీరంగాపూర్ నాయకులతో తెలిపారు అని శ్రీహరి రాజు అన్నారు ఎమ్మెల్యేతో శ్రీ రంగాపురం గ్రామాభివృద్ధి పై పలు సమస్యలపై వివరించడం జరిగింది అన్నారు. అందులో సిసి రోడ్లు ,డ్రైనేజీలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, చేసుకోవాలని సార్ చెప్పడం జరిగింది అని తెలిపారు.

వైకుంఠ దామం దగ్గర స్మశాన వాటిక కాంపౌండ్ వాల్,

గ్రామంలో హైమాస్ లైట్స్ ఈ వారంలోనే పంపిస్తానని హామీ ఇవ్వడం జరిగింది అని తెలిపారు. గతంలో ఆంధ్ర బ్యాంకు పోయినది మళ్లీ మన గ్రామానికి తేవడానికి కన్సల్ట్ మినిస్టర్ తో మాట్లాడి కచ్చితంగా బ్యాంకు ను తెస్తానని హామీ ఇవ్వడం జరిగింది అని అన్నారు. శ్రీరంగాపూర్ పట్టణంపై ప్రత్యేక శ్రద్ధ



చూపిస్తానని చెప్పడం జరిగింది అని తెలిపారు. అందుకు సార్ కు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీహరి రాజు, శటమోని రామచందర్ యాదవ్ ,కుమ్మరి గోవిందు ,విష్ణు ముదిరాజ్, వార్డ్ మెంబర్స్ నవీద్, పి శేఖర్ ,భాస్కర్ బోయ బోకలయ్య , నెంబర్ అంజి ,మహేష్ గౌడ్, బహుజన రమేష్, సమీర్, టైలర్ అంజి ,చంద్రశేఖర్ ,సంపత్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లంతకుంటలో ఎమ్మెల్యే పర్యటన

- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభాలు

ఇల్లంతకుంట, ఫిబ్రవరి 19 తెలంగాణ పత్రిక

మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గురువారం ఇల్లంతకుంట మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. మండల కేంద్రంలో రూ.10 లక్షల వ్యయంతో చేపట్టిన జూనియర్ కళాశాల ప్రహరీ గోడ నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. రైతు వేదిక ప్రహరీ గోడ నిర్మాణాన్ని ప్రారంభించారు. రూ.31 లక్షలతో అంబేద్కర్ చౌరస్తా సుందరీకరణ, విగ్రహ పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.అనంతగిరి గ్రామంలో రూ.1.5 కోట్లతో నిర్మించనున్న వంతెన పనులకు శంకుస్థాపన చేశారు. రేపాక గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించిన ఆరోగ్య కేంద్ర భవనాన్ని, రూ.9 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభించారు. సోమారంపేటలో రూ.4 లక్షలతో నిర్మించనున్న బస్ షెల్టర్ పనులకు, హనుమాన్ దేవాలయ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన హైమాస్ లైట్లను ప్రారంభించారు. వెంకట్రావుపల్లి గ్రామంలో



రూ.12 లక్షలతో నిర్మించనున్న అంగన్‌వాడీ భవనానికి శంకుస్థాపన చేశారు. గూడెపుపల్లిలో రూ.20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, నాయకులు, సర్పంచులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యా ప్రమాణాల పెంపు సౌకర్యాల అభివృద్ధి పై దృష్టి సారించాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19 తెలంగాణ పత్రిక :

విద్యా ప్రమాణాల పెంపు, సౌకర్యాల అభివృద్ధి పై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో పీఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 8 పాఠశాలలు పీఎం శ్రీకి ఎంపికైనట్లు తెలిపారు. ప్రధానో పాధ్యాయులు ఈ సమావేశానికి హాజరయ్యారు. పీఎం శ్రీ పాఠశాలల ద్వారా విద్యా ప్రమాణాలను మరింతగా అభివృద్ధి చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా పీఎం శ్రీ పథకంలో ఎంపిక చేసి ఆధునిక సౌకర్యాలు కల్పిస్తోందని తెలిపారు.పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధితో పాటు విద్యార్థులకు సైన్స్ మరియు రీసెర్చ్ రంగాల్లో శిక్షణ, క్షేత్ర పర్యటనలు, ఇండస్ట్రియల్ విజిట్లు, స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యక్రమాలు, క్రీడా సామగ్రి, బోధనా సామగ్రి, విద్యార్థులకు ఐడీ కార్డులు, బాలికలకు శానిటరీ న్యాప్కిన్స్, వృత్తి విద్యా పరికరాలు, చైల్డ్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ చర్యలు, విద్యార్థినులకు సెల్ఫ్ డిఫెన్స్ (కరాటే) శిక్షణ వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. అలాగే ఈ నెలాఖరులోగా అవసరమైన సామగ్రి కొనుగోలు ప్రక్రియ పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.




10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ఉపాధ్యాయుల ముఖ గుర్తింపు ఆధారిత హాజరు 100 శాతం నమోదు అయ్యేలా జిల్లా విద్యాశాఖ అధికారి నుండి మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఈఓ రాజేందర్, పిఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో సౌర విద్యుత్ ప్రారంభం

- హరిత శక్తితో ఆత్మకూరు ముందడుగు
- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

ఆత్మకూరు, ఫిబ్రవరి 19, (తెలంగాణ పత్రిక):

ఆత్మకూరు మండల కేంద్రంలో సౌర విద్యుత్ ప్లాంట్‌ను గౌరవ పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఈరోజు ఘనంగా ప్రారంభించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు విద్యుత్ పొదుపు లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ సోలార్ విద్యుత్ వ్యవస్థ మండల కేంద్రానికి మరింత శక్తి సామర్థ్యాన్ని అందించనుంది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆయా శాఖల అధికారులు స్థానిక ప్రజాప్రతి నిధులు, హాజరయ్యారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ పునరుత్పాదక శక్తి వినియోగం ద్వారా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హరిత శక్తి వినియోగాన్ని ప్రోత్సహిస్తోందని, గ్రామీణ ప్రాంతాల్లో కూడా



సోలార్ విద్యుత్ ప్రాజెక్టులను విస్తృతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేపట్టిన సోలార్ ప్లాంట్ ద్వారా ప్రభుత్వ కార్యాలయాలు, వీధి దీపాలు తదితర అవసరాలకు అవసరమైన విద్యుత్‌ను ఉత్పత్తి చేయవచ్చని అధికారులు వెల్లడించారు. దీని వల్ల విద్యుత్ ఖర్చులు గణనీయంగా తగ్గడమే కాకుండా విద్యుత్ అంతరాయం సమస్య కూడా తగ్గే అవకాశం ఉందని పేర్కొన్నారు.గ్రామ ప్రజలు ఈ కార్యక్రమాన్ని హర్షాతిరేకంతో స్వాగతించారు. అభివృద్ధి దిశగా ఆత్మకూరు మరో అడుగు ముందుకేసిందని, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కృషితో మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు అమలు అవుతున్నాయని ప్రజలు అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా పలువురు స్థానిక నాయకులు మాట్లాడుతూ, పర్యావరణ హిత ప్రాజెక్టులకు ప్రజల సహకారం ఎంతో అవసరమని, సోలార్ విద్యుత్ వినియోగం ద్వారా గ్రామీణ అభివృద్ధి వేగవంతం అవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే ఇంటిపై అమర్చిన ప్లాంట్‌ను పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు.